# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

02.11.2025 ఆదివారం Sunday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 131 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana











# కాశీబుగ్గలో ఘోరం

**స్థానిక వేంకటేశ్వరాలయంలో తొక్కిసలాట**

ఏకాదశితో భారీగా తరలివచ్చిన భక్తులు

9మంది మృతి..పలువురికి గాయాలు

క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స

**ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు**





## కాశీబుగ్గ ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి

**మృతులకు పరిహారం ప్రకటించిన పీఎం** 4

**శ్రీకాకుళం :** శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో ఘోరం జరిగింది. కాశీబుగ్గలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 9 మంది భక్తులు మృతి చెందారు. కార్తీక మాసం ఏకాదశి శనివారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలి వచ్చారు. ఈ సమయంలో అకస్మాత్తుగా జనసందోహం పెరగడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ తొక్కిసలాటలో పలువురు భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స

మిగతా 4 లో





## పాక్‌కు అనుకూలంగా సీఎం వ్యాఖ్యలు

కాంగ్రెస్‌ది ముందు నుంచీ ఇదే ధోరణి

ఎక్స్ వేదికగా మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

.. వివరాలు 2లో



## 3 నుంచి నిరవధికంగా కాలేజీల బంద్

ఫీజు రియంబర్స్‌మెంట్‌పై యాజమాన్యాల అల్టిమేటం

.. వివరాలు 2లో

## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

ముంబైకి దారి మళ్లించిన పైలట్

.. వివరాలు 2లో



# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

## అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో మౌలిక సదుపాయాలు

పారిశ్రామిక రంగాభివృద్ధికి హైదరాబాద్ చుట్టూ ప్రత్యేక జోన్లు

కొరత లేని నీటి సరఫరా... 24 గంటల విద్యుత్ మా ప్రత్యేకతలు

మెరుగైన రవాణాకు ఓఆర్ఆర్తో పాటు ట్రిపుల్ ఆర్

దేశంలోనే మెరుగైన తెలంగాణ పారిశ్రామిక పెట్టుబడుల విధానం

కెనడా, ఫ్రాన్స్ దేశాల ప్రతినిధి బృందాలతో సీఎం రేవంత్ రెడ్డి

**రోమింగ్ న్యూస్: హైదరాబాద్ :** ఆర్థిక సుస్థిరత సాధించే దిశగా నిర్దేశిత కార్యాచరణ ప్రణాళికతో అడుగులు వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం.. పారిశ్రామిక, వాణిజ్య, వ్యాపార రంగాల్లో భారీ పెట్టుబడులను ఆహ్వానిస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఆసక్తి చూపుతున్న బహుళజాతి సంస్థలకు, కంపెనీలకు ప్రత్యేక రాయితీలు, అన్ని రకాల సౌకర్యాలతో ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. పెట్టుబడులతో రండి.. భద్రత, భరోసా మాదే'.. అని శనివారం తనను కలిసిన కెనడా, ఫ్రాన్స్ దేశాల

మిగతా 2 లో



## కారు షెడ్డుకు పోయింది

బిల్లా రంగాలు ఆటో ఎక్కారు

బోరబండలో రేవంత్ రెడ్డి కార్నర్ మీటింగ్ 2

# ప్రధాని మోదీ చాలా మంచివారు

## గుండె ఆపరేషన్లతో కోలుకున్న చిన్నారుల మాట

## ఛత్తీస్‌గఢ్‌లో ప్రధాని మోదీ పర్యటన

నవ రాయ్‌పూర్‌లో సత్యసాయి గుండె ఆసుపత్రి సందర్శన

గుండె ఆపరేషన్లతో కోలుకున్న 2,500 మంది చిన్నారులతో ముఖాముఖి


ప్రధానిని కలవడంపై చిన్నారులు ఆనందం, ఉత్సాహం



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఛత్తీస్‌గఢ్ పర్యటనలో భాగంగా నవ రాయ్‌పూర్‌లో భావోద్వేగపూరిత వాతావరణం నెలకొంది. 'దిల్ కీ బాత్' కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్యసాయి సంజీవని చైల్డ్ హార్ట్ హాస్పిటల్‌ను ఆయన సందర్శించారు. 'గిఫ్ట్ ఆఫ్ లైఫ్' కార్యక్రమం కింద ఉచితంగా గుండె ఆపరేషన్లు చేయించుకుని కొత్త జీవితం పొందిన సుమారు 2,500 మంది చిన్నారులతో ప్రధాని ముచ్చటించారు. 2


# ఆపరేషన్ సిందూర్ 2.0కు సిద్ధంగా ఉన్నాం

## పాక్ ప్రేలాపనలపై ఆర్మీ చీఫ్ జనరల్ ద్వివేది



**భోపాల్ :** అఫ్ఘానిస్థాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్‌పై నోరు పారేసుకుంటున్న పాక్‌కు భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ మరోమారు గట్టి వార్నింగ్ ఇచ్చారు. పాక్ మళ్లీ ఏదైనా మూర్ఖపు చర్యకు దిగితే ఆపరేషన్ సిందూర్ రెండో రౌండ్‌కు తాము రెడీగా ఉన్నామని అన్నారు. ఆపరేషన్ సింధూర్ 2.0కు భారత సాయుధ దళాలు సిద్ధంగా

మిగతా 4 లో



# కాంగ్రెస్ తోక కట్ చేయడం ఖాయం

అహనా పెళ్లంట తరహాలో రేవంత్ పాలన

ఇచ్చిన హామీలు తుంగలో తొక్కిన నేతలు

మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

రేవంత్ రెడ్డికి పదవి ఇచ్చిందే ప్రజలు అని.. అది మర్చిపోయి రాజులా ఫీలవుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ తోక కత్తరించేందుకు రెడీగా ఉన్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారని అన్నారు. 3



03

# నేను తెలంగాణ ప్రజల బాణాన్ని

సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం సాగుతున్నా

జాగృతి జనం బాటలో అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యలు

# పెట్రేగిపోతున్న కామాంధులు

పారిశుద్ధ్య కార్మికురాలిపై అఘాయిత్యం

బాలికపై సామూహిక అత్యాచారం



2

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# పాక్‌కు అనుకూలంగా సీఎం వ్యాఖ్యలు



**హైదరాబాద్ :** పాకిస్థాన్ మీద కాంగ్రెస్ పార్టీ ప్రేమ, అభిమానం అజరామరమని.. గురువు నుంచి శిష్యుడి దాకా అదే వ్యామోహం అంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఈమే–రకు కాంగ్రెస్ పార్టీపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి స్పందిస్తూ.. సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్‌ను చులకన చేస్తూ భారతీయ సైనికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిపోయిందని మండిపడ్డారు. పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడుతూ భారత ఆర్మీని అగౌరవ పరుస్తున్నామనే సోయి లేకుండా కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్ వైపుకు స్టాండ్ తీసుకొని శత్రుదేశం భాషలో మాట్లాడుతూ శత్రువుల మాటలను సిగ్గు లేకుండా వల్లెవేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రాజ్యాంగబద్ధ హోదాలో ఉండి కూడా నిజానిజాలు తెలియకుండా, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రికి తెలియని విషయం ఏంటంటే.. పాకిస్థాన్ భూభాగంలో దాక్కున్న ఉగ్రవాదులను, వారి స్థావరాలను భారత గైడెడ్ క్షిపణులు విజయవంతంగా మట్టుబెట్టాయని.. 11 ఎయిర్ బేస్‌లను పూర్తిగా ధ్వంసం చేశాయన్నారు. ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకులు ముందు ఈ విషయాలను తెలుసుకుని మాట్లాడాలని కిషన్ రెడ్డి హితవుపలికారు.

# కిషన్‌రెడ్డికి క్రికెట్ అంటే తెలుసా

## దేశానికి గౌరవం తెచ్చిన ఘనత నాది

## నిజాలు తెలుసుకోకుండా విమర్శలా: అజారుద్దీన్



**హైదరాబాద్ :** కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి క్రికెట్ గురించి ఏం తెలుసని మంత్రి అజారుద్దీన్ ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బ్యాట్ పట్టుకోవడం కూడా రాదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తనను విమర్శించే వాళ్లకి సమాధానం చెప్పి తన స్థాయి తగ్గించుకోలేనని చెప్పుకొచ్చారు.

తనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ క్రికెటర్, మంత్రి అజారుద్దీన్ స్పందించారు. శనివారం ఆయన తనను కలిసిన విలేకర్లతో మంత్రి మాట్లాడుతూ.. తనపై వచ్చిన ఆరోపణలపై కోర్టు క్లీన్ చిట్ ఇచ్చిందని గుర్తుచేశారు. ఇది ఎవరైనా తెలుసుకోవా లన్నరు. విమర్శలు చేయడం కాదు..నిజాలు కూడా తెలుసుకోవాలన్నారు. దేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన తాను దేశ ద్రోహినా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల కోసమే బీజేపీ తనను గ్గెట్ చేసిందని ఆరోపించారు. మంత్రిగా జూబ్లీహిల్స్‌లో అడుగుపెట్టిన తనను ప్రజలు ఆదరించారని.. ఇందుకు ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. విమర్శించిన వాళ్ళకి సమాధానం చెప్పదల్చుకోలేదని మంత్రి అజారుద్దీన్ స్పష్టం చేశారు. కాగా.. అజారు–ద్దీన్‌పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అజారుద్దీన్ దేశ ద్రోహానికి పాల్పడ్డారని, భారత్‌కు చెడ్డపేరు తెచ్చారని విమర్శించారు. ఆయనపై అనేక కేసులు ఉన్నాయని.. అలాంటి వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ మం త్రి పదవి ఇవ్వడం ప్రజాస్వామ్యానికి అవమాన కరమన్నారు. అజారుద్దీన్ దేశ గౌరవానికి భంగం కలిగించారంటూ కిషన్ రెడ్డి చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి.

# ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

## ముంబైకి దారిమళ్లించిన పైలట్

**హైదరాబాద్ :** ఇండిగో విమానాలకు తరచుగా బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపుతోంది. ఇటీవల కాలంలో ఇండిగో విమానంలో బాంబులు ఉన్నట్లు బెదిరింపు మెయిల్స్ రావడం.. ఆ తరువాత అదంతా ఫేక్ అని తేలడం జరుగుతూనే ఉంది. తాజాగా మరోసారి ఇండిగో విమానంలో బాంబు ఉన్నట్లుగా వచ్చిన మెయిల్ ఆందోళన కలిగిస్తోంది. శనివారం జెడ్డా నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వస్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో సెక్యూరిటీ అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. శంషాబాద్ విమానాశ్రయానికి రావాల్సిన విమానాన్ని ముంబాయి ఎయిర్ పోర్ట్‌కు దారి మళ్లించారు. బాంబు బెదిరింపు మెయిల్‌పై పోలీసులకు సెక్యూరిటీ అధికారులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గత నెలలో కూడా ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు వచ్చిన విషయం తెలిసిందే. దుబాయ్ నుంచి మంగళూరు బయలుదేరిన ఇండిగో విమానం బాత్రూంలో బాంబు బెదిరింపు ఉన్న సందేశాలను ప్రయాణికులు గుర్తించి.. సిబ్బందికి తెలియజేశారు. వెంటనే అలర్ట్ అయిన విమానాశ్రయ సిబ్బంది.. విమానం మొత్తాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే ఎలాంటి పేలుడు పదా ర్థాలు లేవని.. అందంతా ఫేక్ అని నిర్ధారణ కావడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. కా గా.. ఇండిగో విమానాలకు పదే పదే ఇలాంటి బెదిరింపులు రావడంపై అధికారులు సీరి యస్‌గా తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రయాణికులు భావిస్తున్నారు. ఫేక్ ప్రచారం చేస్తున్న ఆకతాయిలను వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. తరచూ ఇలాంటి సందేశాలతో భయాందోళనకు గురవుతున్నట్లు ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# 3 నుంచి నిరవధికంగా కాలేజీల బంద్

**హైదరాబాద్,నవంబర్ 1 :** ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులపై ప్రభుత్వం ఆదివారం అంటే 2వతేదీలోగా నిర్ణయం తీసుకోకపోతే.. ఈ నెల 3 నుంచి ప్రైవేటు కాలేజీల నిరవధిక బంద్ పాటిస్తామని ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ఛైర్మన్ రమేష్ బాబు తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై గత 6 నెలలుగా ప్రభుత్వంతో చర్చలు జరిపి ప్రస్తుతం రూ.1200 కోట్ల ఇవ్వాలని అడిగాం. మిగిలిన బకాయిల చెల్లింపులపై రోడ్ మ్యాప్ రూపొందించాలని కోరాం. కేవలం రూ.300 కోట్లు ఇచ్చారు.. ఇంకా రూ.900 కోట్లు దీపావళికి ఇవ్వాలని అడిగాం. నవంబరు ఒకటి నాటికి పెండింగ్ బకాయిలు మొత్తం ఇవ్వాలని కోరాం. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి.. రేపటిలోగా మంచి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాం. బంద్ సమయంలో పరీక్షలు వాయిదా వేయాలి. నవంబర్ 6న అన్ని కాలేజీల స్టాఫ్, సిబ్బందితో కలిసి దాదాపు లక్ష మందితో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తాం. నవంబర్ 10 లేదా 11న 10 లక్షల మంది విద్యార్థులతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తాం. ఒకటి.. రెండు కాలేజీలకు ఎందుకు బకాయిలు చెల్లించారు. 10శాతం లంచం తీసుకొని ఇచ్చారా. ఆ కాలేజీలపై విచారణ జరపాలి. ఎమ్మెల్యేలు, అధికారుల ఇళ్ల ముట్టడి చేస్తాం. విద్యార్థులు, తల్లిదండ్రులకు కలిగే అసౌకర్యానికి క్షమాపణ చెబుతున్నాం' అని రమేష్‌బాబు తెలిపారు.



# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

మొదటి పేజీ తరువాయి

ప్రతి నిధి బృందాలతో అన్నారు. ఈ రెండు దేశాల ప్రతి నిధులతో సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీ హిల్స్‌ని నివాసంలో వేర్వేరుగా సమావేశమయ్యారు. మొదట ముఖ్యమంత్రితో హైకమిషనర్ ఆఫ్ కెనడా క్రిస్టోఫర్ కూటర్ బృందం భేటీ అయ్యింది. ఐటీ, ఫార్మా, ఎయిరోస్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్లో కెనడాతో భాగస్వామ్యాన్ని మరింత ముందు కు తీసుకెళ్లడంపై చర్చ జరిగింది. ప్రభుత్వం చేపట్టిన ప్రతి ష్టాత్మక ప్రాజెక్టులను కెనడా హైకమిషనరు వివరిం చారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలనికెనడా హైకమిషనర్నసీఎం కోరారు. స్టార్టప్స్, ఎడ్యుకేషన్, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లోనూ పెట్టు బడులకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కారెన్, కెనడా మినిస్టర్ ఎడ్ జాగర్, ట్రేడ్ కమిషనర్ విక్రమ్ జైన్, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, వి ష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ లామీ బృందం సమావేశమైంది. హైదరాబాద్లో ఫ్రాన్స్ ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిపై వీరు ప్రత్యేకంగా చర్చించారు. నగరంలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఫ్రాన్స్ బృందాన్ని సీఎం కోరారు. హైదరాబాద్లో ఉన్న ఫ్రెంచ్ బ్యూరో కార్యాలయాన్ని మరింత బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఫ్రాన్స్ ప్రతినిధి మౌద్ మిక్వా, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ రెండు దేశాల ప్రతినిధి బందాలతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. పారి శ్రామిక రంగాభివృద్ధికి హైదరాబాద్ చుట్టూ ప్రత్యేక జో న్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా నైపుణ్యత కలిగిన మానవ వనరులను అందుబాటులోకి తీసుకువస్తున్నామని, ఆ ప్రయత్నం ఫలిస్తోందని పేర్కొన్నారు. పరిశ్రమల అవసరాలకు తగ్గట్లుగానే తక్కువ వ్యయంతో ఎక్కువ ప్రయోజనం పొందేలా తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, మెరుగైన పనితీరు, నైపుణ్యత కలిగిన ఉద్యోగులకు అందిస్తున్నామని వెల్లడించారు. కొరత లేని నీటి సదుపాయం, 24 గంటల విద్యుత్ మా ప్రత్యేకతలని చెప్పుకొచ్చారు. మెరుగైన రవాణా సౌలభ్యానికి ఇప్పటికే ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) తో పాటు విస్తృత ప్రయోజనాలతో 12 జిల్లాలు, 780 గ్రామాలను కలుపుతూ రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ఆర్)కు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. దేశంలోనే మెరుగైన తెలంగాణ పారిశ్రామిక, పెట్టుబ డుల విధానంతో అన్ని రకాల పరిశ్రమలను ప్రోత్సహి స్తున్నామన్నారు. ప్రపంచంలోనే మేటి నగరంగా హైదరాబాద్ను తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతోందని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దావోస్, జపాన్, కొరియా దేశాల పర్యటనలతో సరాసరిగా రూ.2 లక్షల కోట్ల పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చుకున్నామని కెనడా, ఫ్రాన్స్ ప్రతినిధి బృందాల్లోని సభ్యులకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సుదర్శన్ రెడ్డి



**హైదరాబాద్,నవంబరు 1 :** ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శనివారం రాష్ట్ర సచివాలయంలో సుదర్శన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు సుదర్శన్ రెడ్డి. అలాగే, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర నేతలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

# కారు షెడ్డుకు పోయింది...

## బిల్లా రంగాలు ఆటో ఎక్కారు

## బోరబండలో రేవంత్ రెడ్డి కార్నర్ మీటింగ్

**హైదరాబాద్,నవంబర్ 1 :** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో రెండోరోజు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా అభివృద్ధి తదితర అంశాలతో పాటు బిఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. బోరబండలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అజారుద్దీన్ ను మంత్రి చేసి మాట నిలబెట్టుకున్నానని అన్నారు. కారు షెడ్డుకు పోయింది, బిల్లా రంగాలు ఆటోల్లో తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. పీజేఆర్ చనిపోతే ఏకగ్రీవానికి బీజేపీ, బీఆర్ఎస్ ఎందుకు సహకరించలేదని ప్రశ్నించారు. ఈ దుష్ట సంస్కృతికి తెర లేపిందే బీఆర్ఎస్ కాదా అని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే చనిపోతే ఎన్నికలు తీసుకొచ్చిన కసాయే కెసిఆర్ అని అన్నారు. బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో సెంటిమెంట్ రాజేయాలని చూస్తోందని అన్నారు. పదేళ్లు బీఆర్ఎస్ వ్యక్తి ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్నా సమస్యలు ఎందుకు పరిష్కారం కాలేదో ఆలోచించండని సీఎం రేవంత్ అన్నారు. తాడు బొంగరం లేని బీజేపీ ఇక్కడ అభివృద్ధి చేస్తామని అంటోందని ఎద్దేవా చేశారు. బోరబండలో అడిగినోళ్లందరికి రేషన్ కార్డులు ఇచ్చామని.. ఆడబిడ్డలకు ఫ్రీ బస్సు ఇస్తే బీఆర్ఎస్ కు కడుపు మండుతోందని.. ఆడబిడ్డలు పైసా లేకున్నా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని అన్నారు సీఎం రేవంత్. 2014లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే.. ఐదేళ్లు మహిళా మంత్రి లేదని.. తాము అధికారంలోకి రాగానే ఇద్దరు మహిళలను మంత్రులను చేశామని అన్నారు సీఎం రేవంత్. మాగంటి గోపినాథ్ ఎప్పుడైనా అసెంబ్లీలో ప్రజాసమస్యలు ప్రస్తావించారా అని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సమస్యలు పరిష్కారం కావాలంటే నవీన్ యాదవ్ ను గెలిపించాలని అన్నారు.

# పెట్రేగిపోతున్న కామాంధులు

## పారిశుద్యకార్మికురాలిపై అత్యాచారం

## బాలికపై సామూహిక అత్యాచారం



**హైదరాబాద్,నవంబర్ 1 :** అత్యాచార ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. హైదరాబాద్ నగరంలోని బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. ఫుట్ ఓవర్ బ్రిడ్జిపై జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికురాలిపై అత్యాచారానికి పాల్పడ్డాడో కామాంధుడు. శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఈ ఘటన ఒకరోజు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రతీరోజు లాగే బాధితురాలు తన విధులను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో ఉన్నట్టుండి ఓ వ్యక్తి ఆమెను బలవంతం చేశాడు. ఎర్రగడ్డ ఈఎస్ఐ ఆసుపత్రి సమీపంలోని ఫుట్ ఓవర్ బ్రిడ్జిపై కార్మికురాలిపై రాజు అనే వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ దారుణ ఘటనపై బాధిత మహిళ బోరబండ పోలీసులను ఆశ్రయించింది. వెంటనే కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు రాజును అదుపులోకి తీసుకున్నారు. మద్యం మత్తులో రాజు.. పారిశుద్ధ్య కార్మికురాలిపై అత్యాచారానికి పాల్పడినట్లు తెలుస్తోంది. నిందితుడు మోడల్ కాలనీలో ఓ అపార్ట్‌మెంట్‌లో వాచ్మెన్‌గా పని చేస్తున్నట్టు సమాచారం. ఇదిలావుంటే ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలంలో దారుణం జరిగింది. బాలిక (13)పై సామూహిక అత్యాచార ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికపై అదే గ్రామానికి చెందిన ముగ్గురు అత్యాచారానికి పాల్పడ్డారు. శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఓ బాలుడు వచ్చి 'నీ తమ్ముడు కింద పడిపోయాడు' అని బాలికకు మాయమాటలు చెప్పి ఓ ఇంటి వద్దకు తీసుకెళ్లాడు. ఆ తర్వాత ఇద్దరు బాలురతో కలిసి ఓ యువకుడు.. బాలికపై అత్యాచారానికి పాల్పడ్డారు. బాలిక తల్లిదండ్రులు పని మీద హైదరాబాద్ వెళ్లగా, ఇంట్లో ఉన్న నానమ్మ, తాతయ్య బయటకు వెళ్లారు. బాలిక తల్లి.. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయగా నిందితులపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. వారికోసం గాలిస్తున్నామని అన్నారు.

# వరదల నష్టాన్ని అంచనా వేసి పంపండి

## కలెక్టర్లను ఆదేశించిన సిఎస్



**హైదరాబాద్,నవంబర్ 1 :** ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణంగా మొంథా తుఫాన్ ప్రభావంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మొంథా తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో నేడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 24 జిల్లాలు ఈ మొంథా తుఫాన్ కు ప్రభావితమయ్యాయని తెలిపారు. జిల్లాలలో జరిగిన పంట నష్టం తో పాటు, రహదారులు, నీటి వనరులు, పశువులు, ప్రాణ నష్టంతో పాటు ఇతర ప్రాథమిక వివరాలను వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా ఇటీవల కాలంలో ఏవిధమైన సూచనలు లేకుండా 25 నుండి 30 సెంటీమీటర్ల వర్షపాతం ఆకస్మికంగా కురుస్తోందని, ఈ నేపథ్యంలో అత్యవసర సమయంలో చేపట్టాల్సిన చర్యలపై జిల్లాల వారీగా ముందస్తు ప్రణాళికలను రూపొందించుకోవాలని సి.ఎస్ సూచించారు. తుఫాన్ ప్రభావంతో ఆయా జిల్లాలలో దెబ్బతిన్న రహదారులు, విద్యుత్ లైన్లు, నీటి వనరులకు తాత్కాలిక పునరుద్ధరణ పనులు ముమ్మరంగా చేపట్టినట్టు అధికారులు పేర్కొన్నారు. ఎక్కడైనా అంగన్వాడీ భవనాలు, పాఠశాల భవనాలు ధ్వంసం అయితే వాటి పునరుద్ధరణకు వెంటనే నిధులు మంజూరు చేస్తున్నట్టు సీఎస్ తెలిపారు. అదే విధంగా తరచుగా ముంపునకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి, శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని, అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. నష్టపరిహారం అందించేందుకు వీలుగా నష్టం వివరాలను సోమవారం వరకు పంపించాల్సిందిగా కోరారు. ఎలాంటి అలసత్వం లేకుండా పునరావాస చర్యలు తీసుకోవాలని కోరారు.




# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ తోక కట్ చేయడం ఖాయం

**అహనాపెళ్లంట తరహాలో రేవంత్ పాలన**

**ఇచ్చిన హామీలు తుంగలో తొక్కిన నేతలు**

**మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్,నవంబర్ 1 :** అహానా పెళ్లంట సినిమా తరహాలో రాష్ట్రంలో పరిస్థితులు ఉన్నాయని.. కోడిని వేలాడదీసి పచ్చడి మెతుకులు పెడతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.రేవంత్ రెడ్డికి పదవి ఇచ్చిందే ప్రజలు అని.. అది మర్చిపోయి రాజులా ఫీలవుతున్నారని విమర్శించారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ తోక కత్తరించేందుకు రెడీగా ఉన్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్‌కు ప్రజలు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. తెలంగాణ టీడీపీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ నాయుడు.. ఆయన సతీమణి, టీడీపీ నాయకురాలు సుజాతతో పాటు పలువురు నేతలు శనివారం నాడు గులాబీ పార్టీలో చేరారు. పెద్దఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆ నేతలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు కేటీఆర్. వేసిన నామినేషన్ విత్‌డ్రా చేసుకొని మరీ బీఆర్ఎస్‌కు సపోర్ట్ చేస్తున్న ప్రవీణ్‌కు ఆయన అభినందనలు తెలియజేశారు. శ్రీనివాస్ నాయుడు చాలాకాలం నుంచి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని.. ఐదేళ్ల కిందటే రావాల్సిన నాయకుడు ఇప్పుడు వచ్చారని అన్నారు. మన పార్టీ నుంచి గెలిచి మేయర్ అయిన వ్యక్తి ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డే ఏ పనులు చేయట్లేదని.. ఇక మేయర్ మనకు ఏం పనులు చేస్తుందని దుయ్యబట్టారు. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని గ్యారెంటీ కార్డులు ఇచ్చి అరచేతిలో స్వర్గం చూపించారని ÷ర్ అయ్యారు. ఆడబిడ్డ పెళ్లికి కేసీఆర్ లక్ష రూపాయలు ఇస్తే.. తులం బంగారం కూడా ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మాట తప్పారని అన్నారు. ఇప్పుడు తులం బంగారం ఇవ్వకపోగా.. మెడలో గొలుసు కూడా లాక్కెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్రీ బస్ ఇస్తున్నామని చెప్పి భార్యకి ఫ్రీ ఇచ్చి.. భర్త నుంచి డబుల్ ఛార్జీలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కేసీఆర్ అమలు చేశారని.. అలాగే కేసీఆర్ కిట్ ఇచ్చారని కొనియాడారు. తమ హయాంలో ఆడపిల్ల పుడితే రూ.13వేలు, అబ్బాయి పుడితే రూ.12వేలు ఇచ్చామని గుర్తు చేశారు. ఇలా ఎన్నో కార్యక్రమాలు కేసీఆర్ హయాంలో జరిగాయని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరలు.. ఇలా అన్ని పథకాలు బంద్ అయ్యాయని ఆగ్రహించారు. ఎన్నికలు వస్తే ఎవరైనా ఏం చేస్తారో చెప్తారు.. కానీ బెదిరిస్తారా? అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ నాశనం చేశారని.. రెండేళ్లలో ఏం మంచిపని చేశారో చెప్పాలన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ పేదల ఇళ్లు కూలగొడుతున్నారని అయ్యారు. హైడ్రా, బుల్డోజర్ పేరుతో పేదలపై జులుం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన ఏ ఒక్క హామీనీ ఈ ప్రభుత్వం అమలు చేయలేదని కేటీఆర్ దుయ్యబట్టారు. బీసీ, ఎస్సీ డిక్లరేషన్ అంటూ నోటికొచ్చిన 420 హామీలు ఇచ్చారని మండిపడ్డారు. మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో చనిపోతే ఈ నెల 11న బైపోల్ ఎన్నిక వచ్చిందన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గోపీనాథ్ భార్య మాగంటి సునీతకు కేసీఆర్ టికెట్ ఇచ్చారని చెప్పారు. భర్త చనిపోయి మాగంటి సునీత ఏడిస్తే.. దాన్ని కూడా కాంగ్రెస్ నాయకులు డ్రామా అంటున్నారని చెప్పారు. ఒక ఆడబిడ్డ ఏడిస్తే కూడా ఇంత అన్యాయంగా మాట్లాడతారా? అని ప్రశ్నించారు. ఆడబిడ్డను అవమానిస్తున్న వారికి బుద్ధి చెప్పాల్సిందేనన్నారు. అధికారంలోకి రాగానే మేయర్, ఇతర నేతలు కాంగ్రెస్‌లో చేరినా ప్రజలు తమతోనే ఉన్నారని చెప్పారు. జూబ్లీహిల్స్ విజయంతోనే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం కావాలని.. కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఆడబిడ్డల ఆశీర్వాదంతో మాగంటి సునీత ఘన విజయం సాధించబోతున్నారని చెప్పారు.

# అహనా పెళ్ళంట సీన్ బీఆర్ఎస్‌దే

**నిరుద్యోగులకు ఆశ చూపి పదేళ్ళు భోగం**

**ఐదేళ్లు మహిళా మంత్రి లేకుండా నడిపిన చరిత్ర**

**బిఆర్ఎస్,బిజెపిలది లోపాయకారి ఒప్పందం**

**కెటిఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన టీపీసీసీ చీఫ్**



**హైదరాబాద్,నవంబర్ 1 :** అహనా పెళ్ళంట మాట బీఆర్ఎస్ పార్టీకి సరిగ్గా సరిపోతుందని కౌంటర్ టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చారు.సినిమాలో మాదిరి కోడిని వేలాడదీసి ఆశ చూపినట్లు నిరుద్యోగులకు ఉద్యోగాల ఆశ చూపి.. కేబినెట్‌లో ఐదేళ్లు మహిళా మంత్రి లేకుండా ప్రభుత్వం నడిపిన నీచ చరిత్ర బీఆర్ఎస్ పార్టీది అని దుయ్యబట్టారు. ఈమేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్లేనని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌తో లోపాయికారి ఒప్పందంలో భాగంగానే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 8 సీట్లు గెలవడానికి బీఆర్ఎస్ సహకరించిందని ఆరోపించించారు. ఈ మేరకు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ రుణం తీర్చుకోవడానికి బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని దుయ్యబట్టారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి నిర్ణయంలో గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ పాత్ర ఉందని ఆరోపించారు. రాష్ట్రపతి అధ్యక్ష పదవిని నుంచి మొదలుకొని ట్రిపుల్ తలాక్ వరకు బీజేపీకి కేసీఆర్ మద్దతు ఇచ్చారని అన్నారు. డబ్బుతో ఓట్లను కొలవడమనేది అనైతిక చర్య అని పేర్కొన్నారు. కాంగ్రెస్ వాళ్ళు ఇచ్చే రూ.5 వేలు తీసుకోండి.. బీఆర్ఎస్ పార్టీకి ఓటేయండి? అంటూ కేటీఆర్ మాట్లాడటం ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషన్ తక్షణమే కేటీఆర్ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మెజార్టీ అమలు చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేసి ఓట్లు అడుగుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని అమాయకులైన నిరుద్యోగులను బలిగొన్న చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని ఫైర్ అయ్యారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబంలో వారికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని మండిపడ్డారు.బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గత ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ సాయం చేసిందని.. ఆ రుణాన్ని బీజేపీ ఇప్పుడు తీర్చుకుంటుందని ఆరోపించారు. అందుకే జూబ్లీహిల్స్ ఎన్నికలో బీజేపీ డమ్మీ క్యాండిడేట్ ను పెట్టిందని విమర్శించారు. యూసుఫ్ గూడలో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో ఆయన బీజేపీ, బీఆర్ఎస్ పై తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఫేక్ హామీలతో మోసం చేసిందని అన్నారు. ఎంతమందికి రేషన్ కార్డులు ఇచ్చారో చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 4 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పారు. ఐదేండ్లు మీ మంత్రి వర్గంలో మహిళా మంత్రి ఎందుకు లేరో చెప్పాలని ప్రశ్నించారు. రెండు పార్టీల మధ్య ఉన్న లోపాయి కారి ఒప్పందంతోనే బీజేపీ డమ్మీ అభ్యర్థిని పెట్టిందని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తే విమర్శిచడేంటని మండిపడ్డారు.

# నేను తెలంగాణ ప్రజల బాణాన్ని

**సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం సాగుతున్నా**

**జాగృతి జనం బాటలో అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యలు**



**కరీంనగర్,నవంబర్ 1 :** జాగృతి అధ్యక్షురాలు కవిత చేపట్టిన జాగృతి జనం బాట పాదయాత్ర జిల్లా పరిధిలోఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల నుంచి విశేషమైన స్పందన వస్తోందని పేర్కొన్నారు. నేను తెలంగాణ ప్రజల బాణాన్ని. ప్రజల కోసం, సమాజం కోసం నా గొంతు వినిపిస్తూనే ఉంటానని కవిత స్పష్టం చేశారు. సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం అన్ని వర్గాల వారినీ కలుపుకొని ముందుకు సాగుతున్నాం. విద్య, వైద్యం వంటి కీలక అంశాలు ఇంకా జనాల మధ్య లోతుగా చేరాల్సి ఉందని కవిత తెలిపారు. సింగరేణి సంస్థను కాపాడడంలో మాజీ సీఎం కేసీఆర్ కీలక పాత్ర పోషించారని గుర్తుచేసిన ఆమె, ఆర్టీసీ విభాగంలో ఉన్న సమస్యలపై విప్లవాత్మక ఆలోచన అవసరమని సూచించారు. సామాజిక తెలంగాణను సాకారం చేయడం మనందరి బాధ్యతని అన్నారు. తెలుగు భాషకు ప్రాచీన హోదా రావడానికి మనం అందరం కృషి చేశాం. కానీ కరీంనగర్ జిల్లాలో రోడ్ల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ గారు ఈ సమస్యలపై దృష్టి పెట్టాలని వ్యాఖ్యానించారు. పంటనష్టంతో ఇబ్బంది పడుతున్న రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలు చనిపోతే ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, గురుకుల పాఠశాలల సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు. రాష్ట్రంలో మైనారిటీ సమస్యలను పట్టించుకోవాలి. మైనారిటీ అభివృద్ధికి కనీసం రూ.2,000 కోట్లు కేటాయించాలి. ఎన్నికలు సమీపించాకే మైనారిటీల గుర్తొచ్చాయా? అని ప్రశ్నించారు. తన రాజకీయ పరిస్థితిపై స్పందిస్తూ కవిత ఇప్పుడు నాకు ఎలాంటి బంధనాలు లేవు.. నేను ఫ్రీ బర్డ్‌ని. పర్యావరణ పరిరక్షణను మా జాగృతి ప్రాధాన్యంగా తీసుకుంటుంది. తెలంగాణలో రాజకీయ శూన్యత నెలకొంది, ప్రజల గొంతుకగా మారబోతున్నాం అని తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గంలో పంటనష్టం జరిగినా, అక్కడి ఎమ్మెల్యేలు స్పందించలేదని విమర్శించారు. రాహుల్ గాంధీ ఇప్పటివరకు కార్మిక చట్టాలపై స్పందించలేదని వ్యాఖ్యానించారు. ఫిరాయింపుల ఎమ్మెల్యేలపై ప్రభుత్వం నిశ్శబ్దంగా వ్యవహరిస్తోందని కవిత పేర్కొన్నారు. తన ఎమ్మెల్సీ పదవీ రాజీనామా అంశంపై మళ్లీ చైర్మన్, స్పీకర్‌లను కలుస్తానని తెలిపారు.

# కేటీఆర్‌వి అహంకాపూరిత వ్యాఖ్యలు

**ఆయనపై ఇసి సుమోటో కేసు పెట్టాలి**

**అక్రమ సంపాదనతో కెటిఆర్‌లో అహం**

**జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం**

**మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా**



**హైదరాబాద్,నవంబర్ 1 :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వేడి రోజురోజుకీ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. పది సంవత్సరాల పాలనలో అక్రమంగా సంపాదించిన అహంతో, ఓటర్లను కొనుగోలు చేసే ప్రయత్నం చేయడం తగదని ఆయన విమర్శించారు. ఓటు కి 5 వేల రూపాయలు అడుక్కోండి అని చెప్పడం అక్షేపణీయం అని వ్యాఖ్యానించిన ఆయన, ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ సుమోటోగా తీసుకుని కేటీఆర్‌పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో ఓటుకు ఆరు వేలు ఇచ్చిన సంస్కృతి కేటీఆర్‌దేనని పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అన్నారు. ఇప్పుడు అదే పద్ధతిలో జూబ్లీహిల్స్‌లో ప్రయత్నిస్తున్నారు. కానీ జూబ్లీహిల్స్ ప్రజలు ఆలోచన కలిగినవారు. వారు డబ్బు రాజకీయాలకు లోనుకావు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో మాదిరిగానే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. మా ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వంగా పనిచేస్తోంది. ప్రజలకు న్యాయం చేయాలనే ఆలోచనతోనే పథకాలు అమలు చేస్తున్నాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కి గ్యాస్, నూతన రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు, కొత్త ఉద్యోగాల కల్పన.. ఇవన్నీ మా నిబద్ధతను ప్రతిబింబిస్తాయని తెలిపారు.అంతేకాకుండా, హైదరాబాద్ అభివృద్ధి కోసం ప్రభుత్వం డ్రింకింగ్ వాటర్, డ్రైనేజీ, రోడ్లు, మౌలిక వసతులపై భారీగా ఖర్చు చేస్తోందని వివరించారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కయి కాంగ్రెస్‌ను ఎదుర్కోవడానికి ప్రయత్నిస్తున్నాయని మంత్రి ఆరోపించారు. బీజేపీ మూడు అంకెలు దాటని వ్యక్తిని అభ్యర్థిగా పెట్టింది. మీరు బీజేపీకి వేసిన ఓటు బీఆర్ఎస్‌కే వెళ్తుంది, బీఆర్ఎస్‌కి వేసిన ఓటు బీజేపీకే వెళ్తుంది. అందుకే జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించండని ఆయన పిలుపునిచ్చారు.

# ఓట్లు వేయకుంటే పథకాలు ఆపుతారా



**బెదిరింపు రాజకీయాలు సహించేది లేదు**

**సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ తలసాని**

**హైదరాబాద్,నవంబర్ 1 :** రేవంత్ రెడ్డి అలవాట్లు అందరికి ఉండవని, ప్రజలను భయపెడితే చూస్తూ ఊరుకోమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో పలువురు బీఆర్ఎస్ నాయకులతో కలసి ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయకపోతే పథకాలు ఆగుతాయని అన్నారని.. ప్రజలను రేవంత్ రెడ్డి భయపెడుతున్నారా? అని ప్రశ్నించారు. సంక్షేమ పథకాలు ఆగితే పోరాటం ఎలా చేయాలో తమకు తెలుసు అని చెప్పారు. అసెంబ్లీని ఏ విధంగా స్తంభింపచేయాలో కూడా తెలుసు అని అన్నారు. అసెంబ్లీలో మాట్లాడకుండా పనిచేసే ఎమ్మెల్యేలు చాలామంది ఉన్నారని అన్నారు. మాగంటి గోపీనాథ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని చెప్పారు. ఆయన చివరి వరకు ప్రజల్లో ఉన్నారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా కాశీబుగ్గ తొక్కిసలాటలో చనిపోయిన భక్తులకు మాజీ మంత్రి సంతాపం తెలిపారు. రేవంత్ రెడ్డి ఇప్పటికైనా భాష మార్చుకోవాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ధైర్యం ఉంటే ఒపీనియన్ పోల్‌కు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. హైదరాబాద్ నగరంలో ఒక్క ఇందిరమ్మ ఇళ్ళు అయినా కట్టారా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో ఉన్నారా? లేక వేరే దేశంలో ఉన్నారా? అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆడబిడ్డలకు తులం బంగారం, వృద్ధులకు, మహిళలకు పింఛన్లు ఇస్తామన్న రేవంత్ రెడ్డిని ఎక్కడ కట్టేయాలని ÷ర్ అయ్యారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలిచిన తర్వాత 4 వేల కోట్ల రూపాయల అభివృద్ధి జరిగిందని నిరూపిస్తే రాజీనామాకు తాను సిద్ధంగా ఉన్నట్లు సవాల్ విసిరారు. బీఆర్ఎస్ డిమాండ్‌తోనే అజారుద్దీన్‌కు మంత్రి పదవి వచ్చిందని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటమి భయంతోనే అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ముస్లింలకు మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. 23 నెలల్లో రేవంత్ రెడ్డి పాలనపై చర్చకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఎన్టీఆర్‌కు మాగంటి గోపీనాథ్ వీరాభిమాని అని.. ఎన్టీఆర్‌తో కలిసి మాగంటి గోపీనాథ్ తిరిగారని గుర్తు చేశారు. కమ్మ సామాజికవర్గం ఓట్ల కోసం ఎన్టీఆర్ విగ్రహం గురించి మాట్లాడారని చెప్పారు. సన్నబియ్యం, రేషన్ కార్డులు తప్ప సీఎం రేవంత్ రెడ్డి ఏం మాట్లాడటం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రేషన్ కార్డులు ఇవ్వలేదని నిరూపిస్తే తాను రాజీనామాకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. అన్నపూర్ణ అంటే కేసీఆర్ కుటుంబం పేరు కాదు కదా.. అన్నపూర్ణ క్యాంటీన్ల పేరును ఇందిరమ్మ క్యాంటీన్లుగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశానికి రెండవ రాజధాని నగరం స్థాయిలో హైదరాబాద్ అభివృద్ధి చెందిందని చెప్పారు. ప్రభుత్వాన్ని సర్కస్ కంపెనీలా నడిపిస్తున్నారని ÷ర్ అయ్యారు. భయంతోనే అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకున్నారని దుయ్యబట్టారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో రూ. 4 వేల కోట్ల అభివృద్ధి ఎక్కడ జరిగిందో సీఎం చూపించాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ అభయహస్తం కాదు...భస్మాసుర హస్తం

**జూబ్లీహిల్స్ ప్రచారంలో ఎంపి రఘునందన్**

**హైదరాబాద్,నవంబర్ 1 :** అభయ హస్తం మేనిఫెస్టోలో ప్రజా దర్బార్ ను నిర్వహిస్తాం అన్నారు.. ప్రజా దర్బార్ నిర్వహించడానికే కాంగ్రెస్ కు చేతకాలేదని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కేసీఆర్ అవినీతి రూ. లక్ష కోట్లు కక్కిస్తాం అన్నారు..? ప్రజలకు పంచుతాం అన్నారు..? ఏమైందని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబం నుంచి కక్కించిన మొత్తం డబ్బు ఎంతో..? ముఖ్యమంత్రి శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జీవో 111 వెనక లక్షల కోట్ల కుంభకోణం అన్నారు.. అది ఏమైందో ముఖ్యమంత్రి చెప్పాలన్నారు. బీఆర్ఎస్ 30 శాతం కమిషన్ సర్కార్ అన్నారు. ప్రస్తుతం ఎంత కమిషన్ నడుస్తుంది ముఖ్యమంత్రి చెప్పాలి? అని నిలదీశారు. కాంగ్రెస్ అభయ హస్తం కాదు.. ఆది భస్మాసుర హస్తమని జూబ్లీహిల్స్ ప్రజలు గమనించాలని ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. మానిఫెస్టోలో మొదటి పేజీనే అమలుకు నోచుకోలేదన్నారు. రాష్ట్రం ఒక్క నియోజక వర్గంలో గంటేడు జాగా స్మశాన వాటిక కు ఇవ్వలేదన్నారు. కానీ షేక్ పేట్‌లో కబ్రస్థాన్‌కు ఆగమేఘాల మీద లాండ్ ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీని కబ్రస్థాన్ లో పెట్టేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు.. కంటోన్మెంట్ అభివృద్ధికి రూ.4 వేల కోట్లు ఇచ్చారని ముఖ్యమంత్రి చెబుతున్నారని చెప్పారు.. అవి ఏమయ్యాయని ప్రశ్నించారు. ఎంఐఎం ఎవరి కోసం ప్రచారం చేస్తుంది.. గమనించాలని విజ్ఞప్తి చేశారు.

నేటి సాక్షి

# ప్రధాని మోదీ చాలా మంచివారు

## ఆపరేషన్ సిందూర్2.0కు సిద్ధంగా ఉన్నాం



**పాక్ ప్రేలాపనలపై ఆర్మీ చీఫ్ జనరల్ ద్వివేది:**

**భోపాల్ :** అఫ్ఘానిస్థాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్‌పై నోరు పారేసుకుంటున్న పాక్‌కు భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ మరోమారు గట్టి వార్నింగ్ ఇచ్చారు. పాక్ మళ్లీ ఏదైనా మూర్ఖపు చర్యకు దిగితే ఆపరేషన్ సిందూర్ రెండో రౌండ్‌కు తాము రెడీగా ఉన్నామని అన్నారు. ఆపరేషన్ సింధూర్ 2.0కు భారత సాయుధ దళాలు సిద్ధంగా ఉన్నాయి. త్రివిధ దళాధిపతులు సాయుధ దళాలను ముందుండి నడిపిస్తే మమల్ని ఎవరూ ఎదుర్కోలేరని ఆయన అన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం రేవా జిల్లాలోని సైనిక్ స్కూల్‌ను సందర్శించిన సందర్భంగా ఆయన ఈ హెచ్చరిక చేశారు. ఆపరేషన్ సిందూర్ ముగింపు ఎప్పుడో భారత్ తప్ప ఇతరులెవరూ నిర్ణయించలేరని కూడా తేల్చి చెప్పారు. పాక్ తగిన గుణపాఠం నేర్చుకుందని తాము భావించినప్పుడే ఆపరేషన్ సిందూర్ ముగుస్తుందని అన్నారు. సైన్యానికి నేతృత్వం వహిస్తున్న లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ, నావికాదళాధిపతి అడ్మిరల్ దినేశ్ త్రిపాఠీ ఇద్దరూ 1970ల్లో కలిసి చదువుకున్నారు. అప్పట్లో రేవా సైనిక్ స్కూల్లో క్లాస్ 5ఏ తరగతిలో క్లాస్ మేట్స్‌గా ఉన్నారు. ఆ తరువాత ఇద్దరు అంచెలంచెలుగా ఎదుగుతూ సాయుధ దళాల అధిపతులయ్యారు. భారత్‌తో యుద్ధం జరిగే అవకాశం ఉందని ఇటీవల పాక్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఈసారి యుద్ధంలో తాము గతంలో కంటే మెరుగైన ఫలితాలు సాధిస్తామని కూడా అన్నారు. ఈ నేపథ్యంలో భారత ఆర్మీ ఛీఫ్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దాడికి ప్రతీకారంలో భారత్ మే 6,7 తేదీల్లో ఆపరేషన్ సిందూర్ పేరిట దాడులు చేసి పాక్ పాలక వర్గానికి, అక్కడి ఉగ్రమూకలకు వెన్నులో వణుకు పుట్టించింది.

## పివోకెలో మానవ హక్కుల ఉల్లంఘన

### అంతర్జాతీయ వేదికై పాక్‌ను దునుమాడిన భారత్

**న్యూఢిల్లీ :** అంతర్జాతీయ వేదికగా పాకిస్థాన్ కు మరోసారి భంగపాటు ఎదురైంది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ప్రజల బహిరంగ తిరుగుబాటును అక్కడి దళాలు అణచివేస్తున్నాయని, అక్కడ జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనను వెంటనే ఆపాలని భారత్ డిమాండ్ చేసింది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో చర్చ సందర్భంగా మన దౌత్యవేత్త భవిక మంగళానందన్ మాట్లాడుతూ.. పాక్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పీవోకేలో తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనలు కొనసాగుతున్నాయన్నారు. వీటిని వెంటనే ఆపాలని ఆమె డిమాండ్ చేశారు. 'ఆ ప్రాంతంలోని ప్రజలు ప్రాథమిక హక్కు, స్వేచ్ఛ కోసం చేస్తున్న తిరుగుబాటును ఆ దేశ దళాలు అణచివేస్తున్నాయి. ఈ క్రమంలో అనేకమంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారు' అని ఆమె పేర్కొన్నారు. ఐరాసలో జరిగే చర్చల్లో భారత్‌పై నిందలు మోపేందుకు ఆ దేశ దౌత్యవేత్తలు చేస్తున్న ప్రయత్నాలను ఆమె తప్పుబట్టారు. పాక్ ద్వంద్వవైఖరి, కపటత్వంపై సమయం వెచ్చించడం, దృష్టిపెట్టాల్సిన అవసరం లేదన్నారు. భారతదేశ ప్రజాస్వామ్యంపై పాక్ చేస్తున్న ఆరోపణలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతున్న విషయాన్ని గుర్తుచేశారు. వారి ఆరోపణలు, అబద్ధాలు వాస్తవాలను మార్చలేవని భవిక అన్నారు. ఇటీవల కశ్మీరీ ప్రజలు ఎన్నికల్లో పాల్గొన్న విషయాన్ని ఆమె ఇక్కడ ప్రస్తావించారు. ఈసందర్భంగా ఆ దేశ సామాజిక, ఆర్థిక పురోగతి గురించి అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్మూకశ్మీర్, లద్దాఖ్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని మంగళానందన్ పునరుద్ఘాటించారు. ఈ క్రమంలో మానవ హక్కుల పరిరక్షణకు భారత్ తీసుకుంటున్న చర్యలను ఆమె ఎత్తి చూపారు.

## 3నుంచి మెట్రో వేళల్లో మార్పులు

**హైదరాబాద్, నవంబర్ 1 :** ఈ నెల 3 నుంచి హైదరాబాద్ మెట్రో రైలు ప్రయాణ వేళల్లో మార్పులు చేసినట్టు ఆ సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11గంటల వరకు అన్ని టెర్మినల్స్‌లో అన్ని రోజుల్లో ప్రయాణ సదుపాయం ఉంటుందని మెట్రో రైలు యాజమాన్యం తెలిపింది. ప్రస్తుతం అమల్లో ఉన్న మెట్రో రైలు వేళలు గమనిస్తే.. సోమవారం నుంచి శుక్రవారం: ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11.45 వరకు., శనివారం: ఉదయం 6గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు., ఆదివారం: ఉదయం 7 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు. సర్వీసులు అందుబాటులో ఉంటాయి.

**గుండె ఆపరేషన్లతో కోలుకున్న చిన్నారుల మాట**

**ఛత్తీస్‌గఢ్‌లో ప్రధాని మోదీ పర్యటన**

**నవ రాయ్‌పూర్‌లో సత్యసాయి గుండె ఆసుపత్రి సందర్శన**

**గుండె ఆపరేషన్లతో కోలుకున్న 2,500 మంది చిన్నారులతో ముఖాముఖి**

**ప్రధానిని కలవడంపై చిన్నారులు ఆనందం, ఉత్సాహం**



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఛత్తీస్‌గఢ్ పర్యటనలో భాగంగా నవ రాయ్‌పూర్‌లో భావోద్వేగపూరిత వాతావరణం నెలకొంది. 'దిల్ కీ బాత్' కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్యసాయి సంజీవని చైల్డ్ హార్ట్ హాస్పిటల్‌ను ఆయన సందర్శించారు. 'గిఫ్ట్ ఆఫ్ లైఫ్' కార్యక్రమం కింద ఉచితంగా గుండె ఆపరేషన్లు చేయించుకుని కొత్త జీవితం పొందిన సుమారు 2,500 మంది చిన్నారులతో ప్రధాని ముచ్చటించారు. ఈ సందర్భంగా చిన్నారుల కేరింతలు, నవ్వులతో ఆ ప్రాంతమంతా సందడిగా మారింది. ప్రధాని మోదీ వారి వద్దకు వెళ్లి చదువు, ఆరోగ్యం, భవిష్యత్ లక్ష్యాల గురించి ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ఆయనతో మాట్లాడిన చిన్నారులు తమ ఆనందాన్ని పంచుకున్నారు. "ప్రధాని మోదీని కలవడం నాకు చాలా సంతోషంగా అనిపించింది" అని వారణాసికి చెందిన కృష్ణ విశ్వకర్మ ఆనందంగా చెప్పాడు. "మోదీ గారు నా పేరు అడిగి, దాన్ని మళ్లీ పలికారు. ఏ క్లాస్ చదువుతున్నావని కూడా అడిగారు. ఆ క్షణాన్ని ఎప్పటికీ మర్చిపోలేను" అని ఆయుషి సూర్యవంశీ అనే బాలిక గుర్తుచేసుకుంది. "ఆయన చాలా మంచివారు" అని యాషిక అనే చిన్నారి ఉత్సాహంగా చెప్పింది. 2017లో ఆపరేషన్ చేయించుకున్న కావ్య మిశ్రా మాట్లాడుతూ, "ప్రధానిని కలవడం నాకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చింది" అని తెలిపింది. వేలాది మంది చిన్నారులకు ఉచితంగా గుండె సంబంధిత చికిత్స అందిస్తూ పునర్జన్మ ప్రసాదిస్తున్న ఆసుపత్రి యాజమాన్యాన్ని, వైద్యులను, నర్సులను ప్రధాని మనస్ఫూర్తిగా అభినందించారు. వారి సేవలు అమూల్యమైనవని కొనియాడారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బ్రహ్మకుమారీలు ఏర్పాటు చేసిన 'శాంతి శిఖర్' ఆధ్యాత్మిక కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం, నవ రాయ్‌పూర్‌లోని నూతన ఛత్తీస్‌గఢ్ శాసనసభ భవనంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ భవనాన్ని సౌరశక్తి, వర్షపు నీటి సంరక్షణ వంటి పర్యావరణ హితమైన పద్ధతులతో నిర్మించారు. అంతకుముందు, రాష్ట్ర రజతోత్సవ వేడుకల సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ.. భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లిలాంటిదని అన్నారు. "మన గిరిజన సమాజం తరతరాలుగా ప్రజాస్వామ్య సంప్రదాయాలను నిలబెట్టింది. బస్తర్‌లోని మురియా దర్బార్ సంస్కృతి దీనికి నిదర్శనం. ఈ సంప్రదాయానికి కొత్త విధానసభలో చోటు కల్పించడం సంతోషంగా ఉంది" అని ఆయన పేర్కొన్నారు.

## ఎన్డీయేవి విభజన రాజకీయాలు

### సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లింపు... ఎన్నికల ప్రచారంలో ప్రియాంక విమర్శలు



**పాట్నా :** ఎన్నికల్లో గెలిచేందుకు ఎన్డీయే సర్కారు విభజన రాజకీయాలకు పాల్పడుతోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ ఆరోపించారు. నకిలీ జాతీయవాదాన్ని ప్రచారం చేస్తోందని విమర్శించారు. సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించలేకపోవడంతోనే.. ఓట్ల చోరీకి పాల్పడుతోందని భాజపాపై మండిపడ్డారు. ఓట్ల తొలగింపు అనేది హక్కుల ఉల్లంఘనతో సమానమని పేర్కొన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బెగుసరాయ్‌లో తన తొలి ప్రచార సభలో ఈమేరకు ప్రసంగించారు. దేశాభివృద్ధికి బిహార్ ఎంతో దోహదపడిందని, రాష్ట్రాభివృద్ధి విషయంలో మాత్రం వెనుకబడిపోయిందన్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీలను భాజపా నేతలు విమర్శిస్తున్నారు. నిరుద్యోగం, వలసల వంటి అసలైన సమస్యలను పట్టించుకోవడం లేదు. విభజన రాజకీయాలు చేస్తున్నారు. అయినప్పటికీ.. సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించలేకపోయారు. అందుకే ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని ప్రియాంక గాంధీ విమర్శలు గుప్పించారు. ఎన్డీయే వాగ్దానాలు చూసి మోసపోవద్దని ఓటర్లకు సూచించారు. బిహార్‌లో డబుల్ ఇంజిన్ సర్కారు లేదని, ప్రతిదీ దిల్లీ నుంచి నియంత్రిస్తారని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. ఎన్డీయే పాలనలో ప్రైవేటీకరణ పెద్దఎత్తున జరుగుతోందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోదీ కొందరికి అప్పగించారని ఆరోపించారు. అంతకుముందు పట్నా విమానాశ్రయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో 'ఇండియా' కూటమి విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భాజపా కోటి ఉద్యోగాల హామీపై స్పందిస్తూ.. ఇన్నేళ్ల పాలనలో ఏం చేసిందని ప్రశ్నించారు.

## శబరిమల ఆలయంలో బంగారం దొంగతనం

### మాజీ ఇవోను అరెస్ట్ చేసిన క్రైమ్ బ్రాంచ్ పోలీసులు

**తిరువనంతపురం :** శబరిమల అయ్యప్ప స్వామి ఆలయంలో బంగారం తాపడం పేరుతో జరిగిన మోసం కేసులో అధికారులు మాజీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సుధీశ్ కుమార్‌ను శనివారం అరెస్టు చేశారు. 2019లో శబరిమల ఈవోగా సుధీశ్ బాధ్యతలు నిర్వర్తించారు. తిరువనంతపురంలో క్రైం బ్రాంచ్ పోలీసులు దర్యాప్తు చేపట్టి అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అయ్యప్ప స్వామి వద్ద ఉన్న ద్వారపాలకుల విగ్రహాల సమాచారాన్ని దాచిపెట్టినట్లు అతనిపై ఆరోపణలు ఉన్నాయి. బంగారు తాపడం ఉన్న ద్వారపాలకుల విగ్రహాలను.. కాపర్ షీట్లుగా దొంగ డాక్యుమెంట్లు సృష్టించినట్లు మాజీ ఈవోపై ఆరోపణలు ఉన్నాయి. ద్వారపాలకుల విగ్రహాల తాపడం కోసం వాటిని ఈ కేసులో ప్రధాన నిందితుడైన ఉన్నికృష్ణన్ పొట్టికి అందజేశారు. వాస్తవానికి ఆ విగ్రహాలకు 1998లో గోల్డ్ ప్లేటింగ్ జరిగింది. అయితే మళ్లీ 2019లో ఆ విగ్రహాలను ఈవోగా ఉన్న సుధీశ్ వాటిని ఉన్నికృష్ణన్‌కు అందజేశారు. ఆ విగ్రహాలను రాగితో ప్లేటింగ్ చేసి ఉన్నట్లు చూపించి, వాటిని ఉన్న బంగారాన్ని మాజీ ఈవో తీసుకెళ్లినట్లు ఈ కేసులో ఆరోపణలు వచ్చాయి. శబరిమల మాజీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బీ మురారి బాబును కూడా ఈ కేసులో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. మాజీ ఈవో కుమార్‌ను జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచనున్నారు.

# కాశీబుగ్గలో ఘోరం

మొదటి పేజీ తరువాయి

అందిస్తున్నారు. ఈ ఘటనతో ఆలయ పరిసరాల్లో తీవ్ర ఉద్రిక్తత కొనసాగుతుంది. పోలీసులు సంఘటన జరిగిన ఆలయానికి చేరుకుని పరిస్థితిని నియంత్రించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై జిల్లా అధికారులు సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ఆలయ భద్రతా ఏర్పాట్లలో నిర్లక్ష్యం ఉందా అనే దానిపై కూడా దర్యాప్తు కొనసాగుతుంది. ఈ తొక్కిసలాట ఘటనపై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆరా తీశారు. అయితే, తిరుమలలో దర్శనం కాలేదని సొంతంగా పండా కుటుంబం పదేళ్ల క్రితం 12 ఎకరాల భూమిలో ఈ కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించారు. ఈరోజు కార్తీకమాసంలో వచ్చే ఏకదశి శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో రావడంతో తొక్కిసలాట జరిగింది. దీంతో రెయిలింగ్ ఊడిపోయివడంతో కిందపడ్డారు. దీంతో పిల్లలతో సహా తొమ్మిది మంది చనిపోయారు. ఆలయం దగ్గర సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఏకాదశి సందర్భంగా వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీగా పోటెత్తారు. ఈ నేపథ్యంలోనే తొక్కిసలాట చోటుచేసుకుంది. పలువురు భక్తులు స్పృహతప్పి పడిపోయారు. ఘటనాస్థలిలో సహాయచర్యలు కొనసాగుతున్నాయి. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రులకు తరలించారు. ఈ ప్రమాదంలో ఏడుగురు ఘటనాస్థలిలోనే మృతి చెందారు. ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 8 మంది మహిళలు, 12 ఏళ్ల బాలుడు ఉన్నారు. సుమారు 25 మంది గాయపడినట్లు సమాచారం. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతులను వై.చిన్నమ్మ, ఆర్.విజయ, ఎం.నేలమ్మ, డి.రాజేశ్వరి, సీహెచ్ యశోధామిగా గుర్తించారు. మరికొందరి వివరాలు తెలియాల్సి ఉంది. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వేంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన కలచివేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. 'ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాల పాలైన వారికి సత్వర చికిత్స అందించా లని అధికారులను ఆదేశించాను. ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించా ల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరాను' అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించిన ఆయన.. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన తనను బాగా కలచివేసింది.. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.. ఈ తొక్కిసలాటలో గాయాల పాలైన వారికి సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది అని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. అలాగే, శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయ తొక్కిలాట దుర్ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన గురించి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత



విషాదకరం అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందచేయాలని అధికారులకు ఆదేశాం.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలగా అండగా ఉంటుందని హోం మంత్రి అనిత హామీ ఇచ్చింది. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన కలచివేసింది. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాల పాలైన వారికి మేలైన సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించానని అన్నారు. ఆలయ తొక్కిసలాట ఘటనపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు తక్షణం మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్, ఇతర అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. నాలుగేళ్ల క్రితం ఈ ఆలయ నిర్మాణాన్ని ధర్మకర్త హరిముకుంద్‌పండా ప్రారంభించారు. 12 ఎకరాల సొంత భూమిలో ఈ ఆలయ నిర్మాణం జరిగింది. సుమారు రూ.20 కోట్లతో దీనిని నిర్మించారు. కొత్తగా నిర్మించిన ఆలయంలో మే నుంచి దర్శనాలు ప్రారంభమయ్యాయి. ప్రతి శనివారం ఈ ఆలయానికి భారీగా భక్తులు తరలివస్తారు.

### కాశీబుగ్గ ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి

**న్యూఢిల్లీ :** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ లోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం నాడు తొక్కిసలాట జరిగి 10 మంది మృతిచెందడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన బాధాకరం. కుటుంబసభ్యులను కోల్పోయిన వారి గురించే నా ఆలోచనంతా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. మృతులకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి రూ.2లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ.50,000 చొప్పున పరిహారం అందజేస్తామని పీఎంఓ కార్యాలయం ప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సైతం ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కాగా, తొక్కిసలాటలో పలువురు గాయపడటం, వీరిలో కొందరి పరిస్థితి తీవ్రంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
2 నవంబర్ 2025
కరీంనగర్




# రోజూ ఉసిరి పొడిని ఇలా తినండి..

## ఎన్నో అద్భుతమైన లాభాలు కలుగుతాయి..!



చలికాలంలో ఉసిరికాయలు మనకు అధికంగా లభిస్తాయన్న విషయం అందరికీ తెలిసిందే. అందులో భాగంగానే చాలా మంది ఈ సీజన్‌లో లభించే ఉసిరికాయలను తినేందుకు ఆసక్తిని చూపిస్తుంటారు. ఇవి అత్యంత పుల్లగా ఉంటాయి. కనుక వీటితో ఊరగాయలు, పచ్చళ్లు, పులిహోర వంటివి తయారు చేస్తుంటారు. అయితే వాస్తవానికి ఆయుర్వేదంలో ఉసిరికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ఉసిరిని రోజూ తీసుకోవడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి. సాధారణ ఉసిరికాయలు మనకు కేవలం ఈ సీజన్‌లోనే లభిస్తాయి. కానీ ఉసిరిక పొడి మనకు మార్కెట్‌లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది. ఈ క్రమంలోనే రోజూ ఒక టీస్పూన్ ఉసిరిక పొడిని తింటుంటే అనేక ప్రయోజనాలు కలుగుతాయి. దీన్ని రాత్రి పూట ఒక టీస్పూన్ తేనెతో కలిపి తినవచ్చు. లేదా ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కలిపి తాగవచ్చు. ఇలా తీసుకుంటే అనేక లాభాలు కలుగుతాయి.

**రోగ నిరోధక వ్యవస్థకు..**

ఉసిరిక పొడిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇవి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. దీంతో ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులు తగ్గిపోతాయి. ముఖ్యంగా సీజనల్‌గా వచ్చే వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉసిరిక పొడిలో పాలిఫినాల్స్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతాయి. అందువల్ల ఉసిరిక పొడిని తింటే ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగించుకోవచ్చు. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. ఆక్సీకరణ ఒత్తిడి, వాపులు తగ్గిపోతాయి. దీని వల్ల క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**కొలెస్ట్రాల్ స్థాయిలకు..**

ఉసిరిక పొడిని రోజూ తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. ఉసిరిక పొడిని తింటుంటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి మేలు జరుగుతుంది. గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఉసిరిక పొడి శరీరానికి చలువ చేస్తుంది. కనుక దీన్ని తీసుకుంటే శరీరంలోని వేడి తగ్గిపోతుంది. గ్లూకోజ్ మెటబాలిజం మెరుగు పడుతుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఉసిరిక పొడిలో ఉండే క్రోమియం వల్ల శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ నియంత్రణలో ఉంటుంది.

**జీర్ణ వ్యవస్థకు..**

ఉసిరిక పొడిని రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే జీర్ణ శక్తి పెరుగుతుంది. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. శరీరంలో కొవ్వు చేరదు. మెటబాలిజం సైతం పెరుగుతుంది. దీని వల్ల కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది. అలాగే చర్మానికి, శిరోజాలకు కూడా ఉసిరిక పొడి మేలు చేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ సి కొల్లాజెన్ ను ఉత్పత్తి చేసేందుకు సహాయం చేస్తుంది. దీని వల్ల చర్మం సాగే గుణాన్ని పొందుతుంది. యవ్వనంగా ఉంటుంది. ముడతలు పడకుండా నిరోధించవచ్చు. చర్మం కాంతివంతంగా మారుతుంది. అలాగే జుట్టు రాలడం తగ్గుతుంది. శిరోజాలు ఒత్తుగా దృఢంగా పెరిగి ఆరోగ్యంగా ఉంటాయి. చర్మం, శిరోజాలకు అప్లై చేసే వివిధ రకాల ప్యాక్‌లలోనూ ఉసిరిక పొడిని వాడవచ్చు. ఇలా ఉసిరిక పొడి మనకు ఎంతో మేలు చేస్తుంది. దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.



# డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి జైలు, జరిమానా

## మద్యం తాగి వాహనాలు నడిపితే శిక్ష తప్పదు

## వేములవాడ పట్టణ ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్

**నేటి సాక్షి, వేములవాడ:** వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్పీ మహేశ్ బీగితే ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 71మంది మందుబాబులు పట్టుబడ్డారు. వీరిని వేములవాడ పోలీసులు శనివారం కోర్టులో ప్రవేశపెట్టగా 14 మందికి జైలు శిక్ష, జరిమానాలు.. 57 మందికి జరిమానాలు విధిస్తూ వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరుగుతుందన్నారు. మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మందుబాబులకు తల్లితండ్రులు, కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెలింగ్ ఇస్తున్నట్లు చెప్పారు. మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు ఉంటాయన్నారు. ట్రాఫిక్, రోడ్డుభద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బేకింగ్ సోడాతో అద్భుతమైన ఇంటి చిట్కాలు..

## దీన్ని ఇలా వాడితే అనేక అనారోగ్య సమస్యలు తగ్గుతాయి..!



బేకింగ్ సోడా గురించి అందరికీ తెలిసిందే. దీన్నే వంట సోడా అని కూడా పిలుస్తారు. వంటల్లో దీన్ని ఎక్కువగా వేస్తుంటారు. సోడియం బైకార్బొనేట్ అనే రసాయన నామంతోనూ దీన్ని పిలుస్తారు. అయితే ఇది రసాయనం అయినప్పటికీ సహజసిద్ధమైన పదార్థంగానే పనిచేస్తుంది. ఇది మన ఆరోగ్యానికి అనేక లాభాలను అందిస్తుంది. బేకింగ్ సోడాను పలు ఇంటి చిట్కాల్లో విరివిగా ఉపయోగిస్తారు. బేకింగ్ సోడాను ఉపయోగించడం వల్ల పలు అనారోగ్య సమస్యలను నయం చేసుకోవచ్చు. దీంతో అనేక లాభాలు కలుగుతాయి. బేకింగ్ సోడా దాదాపుగా ప్రతి ఇంటిలోనూ ఉంటుంది. దీన్ని వాడడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. బేకింగ్ సోడాలో సోడియం అధికంగా ఉంటుంది కనుక కిడ్నీ సమస్యలు ఉన్నవారు దీన్ని వాడకూడదు. ఇక బేకింగ్ సోడాను పలు ఇంటి చిట్కాల్లో ఉపయోగిస్తే అనేక లాభాలను పొందవచ్చు.

**గ్యాస్, కడుపులో మంటకు..**

గుండెల్లో మంట, కడుపులో మంట సమస్యకు బేకింగ్ సోడా అద్భుతంగా పనిచేస్తుంది. ఇందుకు గాను అర టీస్పూన్ బేకింగ్ సోడాను 120 ఎంఎల్ నీటిలో వేసి కరిగించి నెమ్మదిగా తాగాలి. దీని వల్ల పొట్టలో అధికంగా ఉత్పత్తి అయ్యే యాసిడ్ల ప్రభావం తగ్గుతుంది. గుండెల్లో, కడుపులో మంట, అజీర్తి నుంచి సత్వరమే ఉపశమనం లభిస్తుంది. అలాగే కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యకు కూడా ఇది పనిచేస్తుంది. ఇందుకు గాను ముందు చెప్పినట్లుగానే బేకింగ్ సోడాను నీటిలో కలిపి తాగాల్సి ఉంటుంది. దీని వల్ల జీర్ణాశయంలోని యాసిడ్ల ప్రభావం తగ్గుతుంది. గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. పొట్ట ఉబ్బరం తగ్గిపోతుంది. అలాగే మూత్రాశయ ఇన్‌ఫెక్షన్ ఉన్నవారు కూడా బేకింగ్ సోడాను ఉపయోగించవచ్చు. ఇందుకు గాను అర టీస్పూన్ బేకింగ్ సోడాను ఒక కప్పు నీటిలో కలిపి ఉదయం పరగడుపునే ఈ మిశ్రమాన్ని తాగాల్సి ఉంటుంది. దీని వల్ల మూత్రంలో వచ్చే ఆమ్లాల ప్రభావం తగ్గుతుంది. మూత్రంలో మంట నుంచి ఉపశమనం పొందవచ్చు. అలాగే బ్యాక్టీరియా, ఫంగస్ వంటి ఇన్‌ఫెక్షన్లు సైతం తగ్గిపోతాయి.

**చర్మ సమస్యలకు..**

వ్యాయామం చేసేవారికి బేకింగ్ సోడా ఎంతో మేలు చేస్తుంది. వ్యాయామం చేయడానికి 60 నిమిషాల ముందు బేకింగ్ సోడాను తీసుకుంటే శరీరానికి శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా వ్యాయామం చేయగలుగుతారు. మరిన్ని క్యాలరీలను ఖర్చు చేయవచ్చు. ఇక బేకింగ్ సోడాకు కాస్త నీటిని కలిపి మెత్తని పేస్ట్‌లా చేసి ఆ మిశ్రమాన్ని చంకల్లో రాసుకోవాలి. ఇది సహజసిద్ధమైన డియోడరెంట్‌గా పనిచేస్తుంది. దీని వల్ల చెమట అధికంగా ఉత్పత్తి కాకుండా ఉంటుంది. చెమట దుర్వాసన రాకుండా చూసుకోవచ్చు. అలాగే బేకింగ్ సోడా, నీటి మిశ్రమాన్ని పేస్ట్‌లా చేసి రాయడం వల్ల చర్మంపై ఉండే దురదలు తగ్గిపోతాయి. పురుగులు కుట్టిన చోట రాస్తుంటే నొప్పి, మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎండ వల్ల కందిన చర్మంపై రాస్తుంటే చర్మం తిరిగి పూర్వ రూపాన్ని పొందుతుంది. చర్మ సంరక్షణకు బేకింగ్ సోడా మేలు చేస్తుంది.

**దంతాలు, నోటి ఆరోగ్యానికి..**

బేకింగ్ సోడాకు నీటిని కలిపి పేస్ట్‌లా చేసి ముఖానికి ఫేస్ ప్యాక్‌లా రాయవచ్చు. దీని వల్ల ముఖంపై ఉండే మృత కణాలు తొలగిపోయి కాంతివంతంగా కనిపిస్తుంది. అదేవిధంగా గోరు వెచ్చని నీటిలో బేకింగ్ సోడాను కలిపి ఆ నీళ్లను మౌత్ వాష్‌గా కూడా ఉపయోగించవచ్చు. దీంతో నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. ఇక బేకింగ్ సోడా, నీటి మిశ్రమాన్ని పేస్ట్‌లా చేసి దాంతో దంతాలను తోముకుంటే దంతాలపై ఉండే పాచి, గార తొలగిపోయి దంతాలు తెల్లగా మారి మెరుస్తాయి. ఈ విధంగా బేకింగ్ సోడా మనకు అనేక ఇంటి చిట్కాల్లో అద్భుతంగా పనిచేస్తుంది. అయితే హైబీపీ ఉన్నవారు, గుండె జబ్బులు, కిడ్నీ వ్యాధులు ఉన్నవారు, గర్భిణీలు బేకింగ్ సోడాను వాడకూడదు. 6 ఏళ్ల కన్నా తక్కువ వయస్సు ఉన్న చిన్నారులకు కూడా దీన్ని ఇవ్వకూడదు. ఇలా జాగ్రత్తలను పాటిస్తూ బేకింగ్ సోడాను వాడితే అనేక లాభాలను పొందవచ్చు.



# రాత్రి పూట నిద్రించడానికి ముందు బాదంపప్పును తిని పాలను తాగండి.. ఎన్నో లాభాలు ఉంటాయి..!

ఆరోగ్యకరమైన పోషకాహారాల్లో బాదంపప్పులు ఎల్లప్పుడూ ముందుంటాయి. ఆరోగ్యకరమైన ఆహారాలు అనగానే మనకు ముందుగా గుర్తుకు వచ్చే పేర్లలో బాదంపప్పు కూడా ఒకటి. బాదంపప్పు అనేక పోషకాలను కలిగి ఉంటుంది. ఈ పప్పును రోజూ తింటుంటే అనేక లాభాలను అందిస్తుంది. ఈ క్రమంలోనే బాదంపప్పును రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని పోషకాహార నిపుణులు, వైద్యులు కూడా సూచిస్తుంటారు. అయితే బాదంపప్పును రాత్రి పూట నిద్రకు ముందు తింటే ఎంతగానో మేలు జరుగుతుంది. ముఖ్యంగా 7 లేదా 8 బాదంపప్పులు రాత్రి పూట నిద్రకు ముందు తినాలి. అనంతరం ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలను తాగాలి. ఇలా రోజూ చేస్తుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**మానసిక ఆరోగ్యానికి..**

రోజూ రాత్రి పూట బాదంపప్పును తిని పాలను తాగడం వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది. మానసిక ఆరోగ్య సమస్యలు తొలగిపోతాయి. బాదంపప్పులో మెగ్నిషియం అధికంగా ఉంటుంది. ఇది కండరాలను ప్రశాంతంగా మారుస్తుంది. కండరాల నొప్పులను తగ్గిస్తుంది. నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. రాత్రి పూట నిద్రలో కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు బాదంపప్పు తిని పాలను తాగడం వల్ల ఎంతో మేలు జరుగుతుంది. ఆ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు. దీని వల్ల నిద్రకు ఎలాంటి ఆటంకం ఏర్పడకుండా ఉంటుంది.

**ఎముకల దృఢత్వానికి..**

బాదంపప్పులను తిని పాలను తాగితే శరీరంలో మెలటోనిన్ శాతం పెరుగుతుంది. దీని వల్ల నిద్ర చక్కగా పడుతుంది. రాత్రి పూట ఈ ఆహారాలను తీసుకుంటే మరుసటి రోజు ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. బద్ధకం పోతుంది. నీరసం, అలసట తగ్గుతాయి. ఈ రెండింటిలోనూ క్యాల్షియం సమృద్ధిగా లభిస్తుంది. కనుక ఈ రెండింటినీ రోజూ తీసుకుంటే ఎముకలు, దంతాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. విరిగిన ఎముకలు త్వరగా అతుక్కుంటాయి. ఎముకలు నిర్మాణమవుతాయి. దంతాల నొప్పి తగ్గిపోతుంది. ఈ రెండింటి మిశ్రమాన్ని తీసుకోవడం వల్ల విటమిన్ ఇ అధికంగా లభిస్తుంది. ఇది మెదడును ఆరోగ్యంగా ఉంచుతుంది. యాక్టివ్‌గా పనిచేసేలా చేస్తుంది. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. దీని వల్ల మెదడు కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది.

**గుండె ఆరోగ్యానికి..**

ఈ రెండింటి మిశ్రమాన్ని తీసుకుంటే మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు లభిస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. వీటి వల్ల శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఈ మిశ్రమాన్ని తీసుకుంటే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు లభించి షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. దీని వల్ల డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. అయితే రాత్రి పూట నిద్రించడానికి కనీసం 30 నిమిషాల ముందు బాదంపప్పును తిని అనంతరం పాలను తాగాల్సి ఉంటుంది. పాలు అంటే అలర్జీ ఉన్నవారు సోయా పాలను తాగవచ్చు. గేద పాల కన్నా ఆవు పాలను ఇలా తాగుతుంటే ఇంకా ఎంతగానో మేలు జరుగుతుంది. ఇలా బాదంపప్పు, పాలతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.



'బావ గారూ.. బాగున్నారా'.? అంటే.. 'ఏం రా బామ్మర్దీ'.! ఏం సంగతీ కనిపిస్తలేవూ..? బలిసిందిరా నీకు.. అని బావ.! ఏ ఊకో బావా అని బామ్మర్ది 'మజాగ్గ' మాట్లాడుకోవడం నిత్యం కనిపిస్తూ-వినిపిస్తూ ఉంటుంది.! ఈ 'బావా-బామ్మరుదుల' జంటకు సమాజంలో 'ఓ బ్రాండ్'.! ఆ పిలుపులోనే 'గౌరవ-మర్యాద'లు.. 'వినయ-విధేయతలు'.. 'ఆప్యాయతా-అనురాగాలు'.. 'వాత్సల్యం- కృతజ్ఞతలు'.. వంటి ఎన్నో రాగద్వేషాలు ఉట్టిపడతాయి.! 'అలనాటి' బావ-బామ్మర్దులైన 'కృష్ణార్జునులు' నుంచి మొదలుకొని నేడు ప్రతీ కుటుంబంలో 'బావ-బామ్మరుదుల' పాత్ర అంతా ఇంతా కాదు.! 'యమధర్మరాజు-చిత్రగుప్తుడి' జంట లాగా రాజకీయ రంగంలో..క్రీడా రంగంలో.. వ్యాపార రంగంలో.. సినిమా రంగంలో 'బావా-బామ్మారుదుల' పాత్ర హిట్టు కాంబినేషన్ అనే చెప్పాలి.! అందుకే 'సారీ దునియా ఏక్ తరఫ్.. సాలెభవనే ఏక్ తరఫ్' అని ఈ బృందానికి 'ఓ సాలిడ్' క్యాప్షన్ తగిలించేశారు.! ఇప్పుడు సమాజంలో ఓ 'నయా ట్రెండ్' సెట్టయ్యింది.! సినిమాల్లో 'హీరో' అతనికో 'అసిస్టెంట్' లాగా 'బావాబామ్మరుదుల' బంధుత్వానికి రక్తసంబంధమే కానక్కరలేదు.. వాళ్లిద్దరూ 'విడదీయరానంత స్నేహితులైతే'చాలు .! ఆ బంధానికి 'బావబామ్మరుదుల'ని ఓ ట్యాగ్ తగిలించి బలమైన బంధమని పిలుచుకుంటున్నారు.! ఈ క్రమంలో.. నిన్నమొన్నటి దాకా 'ఫ్రెండ్షిప్ గాజులు'.. 'వదిన-మరదల్ల చీరెలు'..'అమ్మమ్మ-మనవళ్ల చెక్కరికుడుకలు'.. ఇవన్నీ చూసిన వారికి ఇప్పుడు మరో 'కొత్త ఆత్మీయ బంధం' దర్శనమిచ్చింది.

# బావగారూ! బాగున్నారా?

## ఇప్పుడు ఇదో 'నయా ట్రెండ్'.!

### 'బావ-బామ్మర్దుల' ఆత్మీయ సమ్మేళనంకు శ్రీకారం
### రాజలింగంపేటలో వినూత్న ఆలోచనతో నాగరాజన్న
### కులాలకు అతీతంగా బంధుత్వానికి 'మందు-విందు'తో మర్యాద
### ఆప్యాయతతో మమకారం చాటుకుంటున్న 'బావ బామ్మర్దులు'



- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)



### రాజలింగంపేటలో వెలుగులోకి వచ్చింది

జగిత్యాల జిల్లా భీమారం మండలం రాజలింగంపేట గ్రామంలో గత బుధవారం 'బావ-బామ్మర్దుల ఆత్మీయ సమ్మేళనం' ఘనంగా జరిగింది.కరీంనగర్ పట్టణానికి చెందిన వ్యాపారవేత్త కస్తూరి నాగరాజు ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తిదాయకంగా నిర్వహించారు.

### కులాలకు అతీతంగా బంధాల పండుగ

నాగరాజు గత 25 సంవత్సరాలుగా రాజలింగంపేట ప్రజలతో ఆప్యాయ సంబంధాలు కొనసాగిస్తున్నారు. ఆ బంధాన్ని గుర్తు చేసుకుంటూ, కుల-మతాలకు అతీతంగా బావ-బామ్మర్దులైన వారందరినీ ఒకచోట చేర్చి సన్మానించి, విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారు..'బంధాలు రక్త సంబంధాలతోనే కాదు, మనసు-మమకారాలతో కూడినవిగా ఉండాలి'అని ఆకాంక్షించారు. సాంఘిక సమైక్యతకు ఇది నిదర్శనమని గ్రామ పెద్దలు ప్రశంసించారు.



### ఆప్యాయతతో సత్కార విందు

ఆత్మీయ సమావేశానికి హాజరైన బావ-బామ్మర్దులు నాగరాజును ఘనంగా సత్కరించారు.'మన తెలంగాణ' పాత్రికేయులు గజం శంకర్, ఎన్ఆర్ఐ మల్లేష్ కోరెపు, బండారి శేఖర్, క్యాతం సత్తిరెడ్డి, గండ్ర సురేందర్ రావు, చిలివేరి భూమయ్య, అంబటి భూమయ్య, రమేష్, వోలవేని తిరుపతి, నేరెల్ల మహేష్ గౌడ్, రాజు, నారాయణ, సత్తయ్య, గంగారాం, రవి, బండపెల్లి సంజీవ్, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. విందు, సన్మానం, ఆప్యాయతతో ఆ గ్రామం బంధాల పల్లకీలా కళకళలాడింది.

### మమకారానికి నూతన నిర్వచనం

నాగరాజు వినూత్న ఆలోచనతో బావ%-%బామ్మర్దుల బంధానికి ఒక కొత్త నిర్వచనం ఇచ్చినట్టుగా ఈ సమ్మేళనం నిలిచింది.'ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో మానవ విలువలను పెంపొందిస్తాయ'ని పాల్గొన్నవారు పేర్కొన్నారు. అందరి ముఖాల్లో మమకారం, నవ్వులు, ఆప్యాయత ం ఇదే బంధాల అందం అని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.!

### 'కృష్ణార్జునుల' బంధానికి బ్రాండ్ అంబాసిడర్లు

ద్వాపరయుగంలో 'శ్రీకృష్ణుడు-అర్జునుడు'లు రక్తసంబంధీకులు. సొంత బావాబామ్మరుదులు.! ఈ బంధం బలపడడానికి 'అర్జునుడి'లో ఉన్న వినయవిధేయతలు..గౌరవ మర్యాదలే 'శ్రీకృష్ణుడి'ని మెప్పించి 'కురుక్షేత్ర' యుద్ధానికి సారధిలా ఉండేలా చేశాయి. అదే అర్జునుడికంటే ముందే వచ్చి 'తలవైపు' కూర్చుని 'అహం-దర్పం-రాజసం' చూపించిన 'దుర్యధనుడి'ని కాదని 'కాళ్లవైపు' కూర్చుని 'ప్రాధేయపూర్వక' విజ్ఞప్తిని చూపిన అర్జునుడికే మొగ్గు చూపుతాడు కృష్ణుడు. అనంతరం కురుక్షేత్రం యుద్ధరంగంలో 'గీతోపదేశం' చేసి విజయం సాధించే వరకు 'వారి బంధం' కొనసాగింది. అలా మొదలైంది వారి 'ఆప్యాయతానురాగాల' బంధం.!

### కాసులు కురిపించే సినిమా బంధం

సినిమా పేరులోనే కాసుల వర్షం కురిపించేంత 'ఫైర్ బ్రాండ్' లాంటి బంధం 'బావా-బామ్మర్ది'ల జంట పిలుపు.! బావకు జతకట్టిన ఏ మరదలైనా..బామ్మరిదైనా అదో అందమైన కలయికగా పేర్కొంటుంటారు. సినిమాల్లోనైతే హీరోకు అతని అసిస్టెంట్ కు జంటగా బావా-బామ్మరుదులం పిలుచుకుంటూ కుటుంబ సభ్యులుగా మసులుకుంటారు.!

### ఇప్పుడు ఇదో 'నయా ట్రెండ్'గా క్రియేట్

ఈ నేపథ్యంలో ప్రస్తుత సొసైటీలో 'బావా-బామ్మరుదుల' పదం ఓ ట్రెండ్'ను క్రియేట్ చేసిందనే చెప్పాలి.! ఉద్యోగస్తుల్లో.. వ్యాపారస్తుల్లో.. ఇది ఎక్కువగా వినిపించపోయినా.? 'గల్ఫ్' రిటర్న్లలలో.. పల్లెటూరి రైతుల్లో.. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఈ 'బావా-బామ్మరుదుల' బంధం బ్రాండెడ్ అయ్యింది.! ప్రతీ పరిచయం..లేదా ఏదైనా పని ఉంటే చాలు ఈ 'బంధం' పేరిట సక్సెస్ చేసేందుకు వెనుకాడట్లేదు. ఏ రకంగా పరిచయమైనా..ఆడవాళ్లు వయసు తేడా లేకుండా 'ఏం వదినా' అంటూ పిలుచుకుంటూ 'రిలేషన్' మెయింటైన్ చేసుకుంటున్నట్టే..ఈ మగాళ్లు కూడా 'బావా'..'బామ్మరిదీ' అని పిలుచుకుంటున్నారు. ఇప్పుడు ఇదొక ఫ్యాషన్ అయ్యింది.

### టవల్స్ కప్పి.. పరస్పర మర్యాదలు చేసి..

ఇంటివద్ద 'మజాగ్గ' పలకరించుకుని..ఊరవతల చెట్టునీడన..సేదదీ-రుతూ.. 'బావా-బామ్మదులు' పరస్పరం కండువాలు..తువ్వాలలు మార్చుకోవడం మొదలైంది. బొట్టుపెట్టి..కండువా మార్చుకుని..'ఇచ్చుకుంటినయ్య-వాయినం'..'పుచ్చుకుంటినిరా వాయినం' అని ఎవరికిష్టమైన 'బ్రాండ్' పానియాన్ని ఇచ్చిపుచ్చుకోవడం మొదలైంది. ఇది చాలా చోట్లా జరుగుతున్నప్పటికీ.. కాస్త ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రెగ్యులర్ గా తోచినపుడో..వీలుకుదిరినపుడో.. పండుగలు పబ్బాలు చేసుకున్నపుడో.. ఈ 'బావా-బామ్మరుదుల' ఆత్మీయ సమ్మేళనం జరిగేది.! కానీ ఇప్పుడు 'జేబు గరమ్' ఉంటే చాలు చాలా చోట్లా వరుసకి వాళ్లు 'బావా-బామ్మరుదు'లంతా ఒక చోట చేరి..కొందరు 'వైన్స్'కి.. మరికొందరు 'మటన్-చికెన్' సెంటర్ల ముందు 'క్యూ' సిస్టంలో నిలబడి మరీ కావాల్సినంత 'కొనుక్కుని' పరస్పరం ఎదుటివారికి తమ 'కృతజ్ఞత'లను చాటుకునేందుకు 'మందు-విందు'లను ఏర్పాటు చేసుకుంటున్నారు.! ఈ కలయికలో 'బ్రాండెడ్ మందే' కాదు..ఏ బ్రాండూ లేనివి.. ప్రకృతి ప్రసాదించిన కల్లు..కూల్ డ్రింక్స్ కూడా ఈ 'బావా-బామ్మరుదులు'లు రగిల్చిన 'యజ్ఞం'లో సమిధలవుతున్నాయి.!



### బామ్మరిది ఉంటేనే పెళ్లి సంబంధాలు సెట్

అంతెందుకు పెళ్లి సంబంధాలు కుదురాలంటే ఆ ఇంట్లో ఖచ్చి తంగా ఓ 'బామ్మరిది' ఉంటేనే పెళ్లి చేసుకుంటానన్న కండీషన్ కూ డా మొదలైంది. చాలా పెళ్లిళ్లు ఆ ఇంట్లో బామ్మరిది లేరని క్యాన్సిల్ అయ్యాయంటే ఆశ్యర్యపోనక్కరలేదు.! అదీ సమాజంలో 'బావా-బామ్మరుదుల'కు ఉండే వాల్యూ.! ఒక వేళ పిల్లనచ్చి బామ్మర్ది లేక పోతే 'ఆ వాడుకట్టులో'..ఉండే పోరన్ని 'బామ్మరిది'గా సెట్ చేస్తు న్నరంటే 'వారికి' దక్కుతున్న గౌరవంగా చెప్పుకోవచ్చు.! ఇదండీ.! ఈ పిలుపులో ఉండే 'మాధుర్యం'.! మరి ఈ 'ఆదివారం' ఏ దిక్కున ఏ చెట్ల కింద ఎంత మంది 'బావా-బామ్మరుదులు' మందూ-విం దు ఓలతో 'మస్తీ-మజా' చేసుకుంటూ వారి మధ్య ఉన్న బంధాన్ని ఇంకెంత బలంగా తయారు చేసుకుంటున్నారో.! ఎంజాయ్ టూ ఆల్ 'బావా-బామ్మరుదులూ' లాంగ్ లీవ్ యువర్ స్ట్రాంగెస్ట్ రిలేషన్షిప్.!!

# ప్రపంచ కప్ ఫైనల్ విజేతగా నిలిచేనా!?

**ఓపెనింగ్ జోడీపైనే అందరి దృష్టి.. మహిళల ప్రపంచ కప్ 2025 ఫైనల్ మ్యాచ్**




**ఢిల్లీ:** మహిళల ప్రపంచ కప్ 2025 ఫైనల్ మ్యాచ్‌లో భారత జట్టు, దక్షిణాఫ్రికా జట్టు మధ్య డివై పాటిల్ స్టేడియంలో తలపడనున్నాయి. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీలోని టీమిండియా సెమీ-ఫైనల్‌లో చరిత్ర సృష్టించి ఫైనల్‌కు చేరుకుంది. ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో 339 పరుగుల టార్గెట్ ఛేదించి టైటిల్ రేసులోకి వచ్చింది. మహిళల వన్డే చరిత్రలో ఇది అతిపెద్ద రన్ ఛేజింగ్. 7 సార్లు ప్రపంచ ఛాంపియన్ అయిన ఆస్ట్రేలియాను ఓడించి భారత మహిళల జట్టు 3వసారి వన్డే ప్రపంచ కప్ ఫైనల్‌కు చేరుకుంది. దక్షిణాఫ్రికా జట్టు తొలిసారిగా ఫైనల్ చేరింది. టైటిల్ మ్యాచ్‌లో డివై పాటిల్ స్టేడియం పిచ్ రిపోర్ట్ కీలకం కానుంది. రెండు జట్ల ప్లేయింగ్ 11 మరియు మ్యాచ్ ప్రిడిక్షన్ వివరాలు ఇక్కడ అందిస్తున్నాం. సెమీఫైనల్‌లో స్టార్ బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ 127 పరుగులు చేసి భారత్‌కు విజయాన్ని అందించింది. ఫైనల్‌లో కూడా మంధాన, హర్మన్ ప్రీత్, జెమీమా నుంచి ఈ తరహా ప్రదర్శనను ఆశిస్తున్నారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఈ టోర్నమెంట్‌లో రెండు, మూడు మ్యాచ్ లలో కీలక ఇన్నింగ్స్ ఆడినా జట్టు ఓటమిపాలైంది. కానీ ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్‌లో 89 పరుగులు చేసి ఆకట్టుకుంది. ప్రతీకా రావల్ గాయంతో మరో ఓపెనర్ షెఫాలీ వర్మ భారత జట్టులోకి వచ్చింది. అయితే సెమీఫైనల్‌లో ఆమె కేవలం 10 పరుగులు చేసింది. ఫైనల్‌లో గెలవాలంటే షెఫాలీ, మరో ఓపెనర్ స్మృతి మంధానా మంచి ఓపెనింగ్ ఇవ్వడం చాలా ముఖ్యం. వీరిద్దరూ ఎటాకింగ్ బ్యాటింగ్‌తో మొదలుపెట్టాలని అంతా ఆశిస్తున్నారు. దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ బ్యాటింగ్ ఇన్నింగ్స్ ప్రారంభించనుంది. మొదట్లోనే భారత బౌలర్లు ఆమెను కట్టడి చేయాలి. లేకపోతే ఆమె సమస్యగా మారవచ్చు. సెమీఫైనల్‌లో ఆమె 169 పరుగులు చేసి చరిత్ర సృష్టించింది. రేణుకా సింగ్, క్రాంతి గౌడ్ మొట్లోనే సఫారీల వికెట్లు తీస్తే ప్రయోజనం ఉంటుంది. నల్లపురెడ్డి చరణి పరుగులు నియంత్రించడంలో సక్సెస్ అవుతోంది. దీప్తి శర్మ సెమీఫైనల్‌లో ఎక్కువ పరుగులు ఇచ్చింది. కానీ టోర్నమెంట్‌లో ఆమె ఆల్ రౌండ్ ప్రదర్శనలో రాణించింది. డివై పాటిల్ స్టేడియం పిచ్ బ్యాటర్లకు అనుకూలంగా ఉంటుంది. కనుక ఫైనల్‌లో హై స్కోరింగ్ నమోదయ్యే అవకాశం ఉంది. ఇక్కడ ఫాస్ట్ బౌలర్ల కంటే స్పిన్నర్లకు ఎక్కువ అనుకూలం. టాస్ గెలిచిన జట్టు మొదట బౌలింగ్ ఎంచుకోవచ్చు. మ్యాచ్ రోజు వర్షం పడే అవకాశం ఉంది. మొదటి ఇన్నింగ్స్‌లో సగటు స్కోరు 220. వాతావరణం విషయానికి వస్తే ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు 25 శాతం వర్షం పడే అవకాశం ఉంది. గంటకు 16 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచనున్నాయి. ఈసారి కొత్త ప్రపంచ ఛాంపియన్ జట్టును చూడనున్నాం. ఇరు జట్లు ఇప్పటివరకు ఒక్క టైటిల్ గెలవలేదు. హర్మన్‌ప్రీత్ కౌర్ అండ్ టీమ్ టైటిల్ గెలిచే అవకాశం 70శాతం కంటే ఎక్కువ. భారత్ సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాను ఇదే స్టేడియంలో ఓడించింది. హర్మన్‌ప్రీత్, జెమీమా అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. హెడ్ టు హెడ్ గణాంకాల్లో భారత్ ముందంజలో ఉంది. అయితే దక్షిణాఫ్రికాపై ఒత్తిడి కూడా ఎక్కువగా ఉంటుంది. ఆ జట్టు తొలిసారిగా ఫైనల్ ఆడుతోంది. దాంతో భారత మహిళా క్రికెట్ జట్టు ప్రపంచ ఛాంపియన్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మహిళల ప్రపంచ కప్ 2025 ఫైనల్ నవంబర్ 2న డివై పాటిల్ స్టేడియంలో జరగనుంది. మ్యాచ్ మధ్యాహ్నం 3 గంటలకు స్టార్ట్ అవుతుంది. టాస్ 2:30 గంటలకు వేస్తారు. మ్యాచ్‌ల ప్రత్యక్ష ప్రసారం స్టార్ స్పోర్ట్స్ ఛానెల్‌లో, లైవ్ స్ట్రీమింగ్ జియోహాట్‌స్టార్ యాప్, వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంది. క్రికెట్‌లో ఆస్ట్రేలియా ఎంత పవర్‌ఫుల్ జట్టో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. పురుషుల క్రికెట్ అయినా.. మహిళల్లో అయినా ఆస్ట్రేలియా జట్టుకు తిరుగు లేదు. పురుషుల క్రికెట్‌లో ఐసీసీ టైటిళ్లన్నీ గెలవడంతో పాటు అత్యధిక ట్రోఫీలు అందుకున్న ఏకైక టీమ్‌గా ఆసీస్ చరిత్ర సృష్టించింది. ఏకంగా 6 వన్డే ప్రపంచకప్(1987, 1999, 2003, 2007, 2015, 2023)ట్రోఫీలను గెలుచుకున్న ఆస్ట్రేలియా.. ఒక టీ20 ప్రపంచకప్ (2021), వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(2023), రెండు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ(2006, 2009), ఐసీసీ సూపర్ సిరీస్(2005)తో మొత్తం 11 టైటిళ్లను అందుకుంది. ఆస్ట్రేలియా మహిళల జట్టు 13 సార్లు ఐసీసీ టైటిల్స్ అందుకుంది. వన్డే ప్రపంచకప్‌ను(1978, 1982, 1988, 1997, 2005, 2013, 2022) ఏడు సార్లు గెలిచిన ఆసీస్ మహిళల టీమ్.. 6 సార్లు(2010, 2012, 2014, 2018, 2020, 2023) టీ20 ప్రపంచకప్ గెలుచుకుంది. ఇంత ఘనమైన రికార్డ్ ఉన్న ఆస్ట్రేలియా జట్లు గత రెండేళ్లుగా ఐసీసీ టైటిల్ అందుకునేందుకు తడబడుతున్నాయి. భారత్ వేదికగా జరిగిన వన్డే ప్రపంచకప్ 2023 టోర్నీని చివరి సారిగా ఆస్ట్రేలియా పురుషుల జట్టు గెలవగా.. మహిళల టీమ్ అదే ఏడాది జరిగిన టీ20 ప్రపంచకప్‌ను కైవసం చేసుకుంది. ఆ తర్వాత ఐదు ఐసీసీ టోర్నీల్లో ఆస్ట్రేలియా జట్లు బరిలోకి దిగగా.. ఒక్క టోర్నీ కూడా గెలవలేకపోయింది. అయితే ఆసీస్‌కు టైటిల్ శాపం తగలిందని, దాంతో ట్రోఫీని గెలవలేకపోతుందని నెటిజన్లు ఆరోపిస్తున్నారు. పురుషుల వన్డే ప్రపంచకప్ గెలిచిన తర్వాత ఆసీస్ స్టార్ బ్యాటర్ మిచెల్ మార్ష్ ట్రోఫీపై కాలు పెట్టి దిగిన ఫొటో నెట్టింట వైరల్‌గా మారింది. అప్పట్లో ఈ ఫొటోపై తీవ్ర విమర్శలు వచ్చాయి. టైటిల్ కాళ్లు పెట్టడం ఏంటని నెటిజన్లు మండిపడ్డారు. కాళ్లు పెట్టి ట్రోఫీని అవమానించడంతోనే ఆ జట్టుకు మరో ట్రోఫీ దక్కడం లేదని తాజాగా నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. ఈ టోర్నీ తర్వాత జరిగిన టీ20 ప్రపంచకప్ 2024లో ఆస్ట్రేలియా లీగ్ దశలోనే ఇంటిదారి పట్టింది. ఛాంపియన్స్ ట్రోఫీలో సెమీఫైనల్లో ఓటమిపాలైంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో సౌతాఫ్రికా చేతిలో ఖంగుతిన్నది. తాజాగా మహిళల వన్డే ప్రపంచకప్ 2025 సెమీఫైనల్లో భారత్ చేతిలో ఓడింది. సునాయసంగా గెలవాల్సిన ఈ మ్యాచ్‌ను చేజార్చుకుంది. 339 పరుగుల లక్ష్యాన్ని కాపాడుకోలేకపోయిన ఆసీస్.. మూడు ఈజీ క్యాచ్‌లను వదిలేసింది. ఫీల్డింగ్‌కు పెట్టింది పేరు అయిన ఆసీస్.. క్యాచ్‌లు వదిలేయడంతో నెటిజన్లు అవాక్కయ్యారు. ట్రోఫీపై కాలుపెట్టిన పాపమే ఆసీస్‌ను వెంటాడుతుందని అభిప్రాయపడుతున్నారు.

**భారత జట్టు యొక్క ప్లేయింగ్ 11 (అంచనా)**

షెఫాలీ వర్మ, స్మృతి మంధానా, జెమీమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), రిచా ఘోష్ (వికెట్ కీపర్), దీప్తి శర్మ, అమన్‌జోత్ కౌర్, రాధా యాదవ్, క్రాంతి గౌడ్, నల్లపురెడ్డి చరణి, రేణుకా సింగ్.

**దక్షిణాఫ్రికా జట్టు యొక్క ప్లేయింగ్ 11 (అంచనా)**

లారా వోల్వార్ట్ (కెప్టెన్), టాజ్మిన్ బ్రిట్స్, సునే లూస్, అన్నే బాష్, మారిజన్ కాప్, సినోలో జాఫ్తా (వికెట్ కీపర్), ఎనేరీ డర్క్సెన్, క్లో ట్రయాన్, నదీన్ డి క్లార్క్, అయబాంగా ఖాకా, నోన్‌కులులేకో మ్లాబా.



## రోహన్ బోపన్న ఆటకు గుడ్ బై

### ప్రొఫెషనల్ టెన్నిస్‌కు రిటైర్మెంట్

**ఢిల్లీ:** భారత టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న ప్రొఫెషనల్ ఆటకు గుడ్‌బై చెప్పేశాడు. ఈ మేరకు తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో పేర్కొన్నాడు. సుదీర్ఘమైన కెరీర్‌లో తనకు సహకరించిన వాళ్లందరికీ, కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపాడు. ఆయనకు స్టార్ అథ్లెట్లు సానియా మీర్జా, పీవీ సింధు శుభాకాంక్షలు తెలిపారు. 2002లో అరంగేట్రం చేసిన బోపన్న దాదాపు రెండు దశాబ్దాలకు పైగా టెన్నిస్‌లో అనేక టోర్నమెంట్‌ల్లో ఆడాడు. కాగా, 45ఏళ్ల బోపన్న భారత్ తరపున గతేడాదే తరపున రిటైర్మెంట్ ప్రకటించినా, ఇప్పటిదాకా ప్రొఫెషనల్ గ్రాండ్‌స్లామ్ అలాగే టోర్నీల్లో కొనసాగాడు. ఇకపై టెన్నిస్‌కు సంబంధించి ఏ టోర్నీలోనూ బోపన్న బరిలో దిగడు.'ఇక గుడ్ బై, కానీ ఇది ముగింపు కాదు. మనకు జీవితాన్నిచ్చిన దానికి వీడ్కోలు ఎలా పలుకుతాం? అయితే 20ఏళ్ల ఈ సుదీర్ఘమైన జర్నీ తర్వాత రాకెట్‌ను వదిలేస్తున్నాను. ఇది రాస్తున్నప్పుడు నా నా హృదయం బరువెక్కింది. భారత్‌లోని కూర్గ్ అనే చిన్న పట్టణంలో మొదలైన నా ప్రయాణం ప్రపంచంలోని అతిపెద్ద టోర్నీల దాకా సాగడం అవాస్తంగా అనిపిస్తాయి. టెన్నిస్ ఒక ఆట మాత్రమే కాదు. నేను ఓడిపోయినప్పుడు నా బలాన్ని, ప్రపంచం నన్ను అనుమానించినప్పుడు నమ్మకాన్ని ఇచ్చింది'"నా తల్లిదండ్రులే నా హీరోలు. నాకు మద్దతుగా ఉంటూ వాళ్లు ప్రతీది ఇవ్వడం వల్లే నేను నా కల నెరవేర్చుకోగలిగాను. నా కోసం మీరు చేసిన త్యాగాలు నేను మర్చిపోను. నా సోదరి రష్మీ అన్నింటిలోనూ నన్ను ప్రోత్సహించింది. అలాగే నేను సాధించిన ప్రతి విజయం వెనుక నా భార్య సుప్రియ ప్రేమ, ఓర్పు ఉంది. నేను గత సంవత్సరాల్లో నేను ఆడిన ప్రతి మ్యాచ్‌లోనూ నా కూతురు త్రిధ కోసమే ఆడాను. నువ్వు ప్రాణం' అని బోపన్న ఎమోషనల్ నోట్ పోస్టు చేశాడు. బోపన్న తన కెరీర్‌లో ఇప్పటి వరకూ 26 డబుల్స్ టైటిల్స్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల డబుల్స్ టైటిల్‌ను కూడా అందుకున్నాడు. దీంతో పాటు డబుల్స్‌లో నెం.1 ర్యాంక్ సాధించాడు. 2017లో ఫ్రెంచ్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ ఛాంపియన్‌గానూ చరిత్రకెక్కాడు. 2018 ఆసియా గేమ్స్‌లో బోపన్న- దివిజ్ జోడీ పురుషుల డబుల్స్‌లో గోల్డ్ మెడల్ దక్కించుకుంది. 2022 ఆసియా గేమ్స్‌లో మిక్స్‌డ్ డబుల్స్‌లోనూ బోపన్న పసిడి దక్కించుకున్నాడు. 2010, 2023లో యూఎస్ ఓపెన్‌లో డబుల్స్ ఫైనల్ వరకూ చేరుకున్నాడు. ప్రతిష్టాత్మక వింబుల్డన్‌లో మూడుసార్లు (2013, 2015, 2023), ఫ్రెంచ్ ఓపెన్‌లో (2022, 2024) రెండుసార్లు డబుల్స్ సెమీస్?కు అర్హత సాధించాడు. 2012, 2016 ఒలింపిక్స్‌లోనూ బోపన్న భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. అలాగే టెన్నిస్?లో బోపన్న అందించిన సేవలకుగానూ భారత ప్రభుత్వం అతడికి 2018లో అర్జునా అవార్డు ప్రదానం చేసింది.

## ఆసుపత్రి నుంచి శ్రేయాస్ అయ్యర్ డిశ్చార్జ్

**ఢిల్లీ:** టీమిండియా స్టార్ క్రికెటర్ శ్రేయాస్ అయ్యర్ ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డే మ్యాచ్ సమయంలో గాయపడిన విషయం తెలిసిందే. హర్షిత్ రాణా బౌలింగ్‌లో ఆసీస్ ఆటగాడు అలెక్స్ క్యారీ ఇచ్చిన క్యాచ్ పట్టే ప్రయత్నంలో.. శ్రేయాస్ పక్కటెముకలకు బలమైన గాయమైంది. దీంతో వైద్య సిబ్బంది సహాయంతో శ్రేయాస్ గ్రౌండ్ వీడాడు. గాయం తీవ్రం కావడంతో అతన్ని వెంటనే ఆసుపత్రికి తరలించి ఐసీయూలో ట్రీట్మెంట్ అందించారు. తాజాగా శ్రేయాస్ అయ్యర్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. ఈ విషయాన్ని బీసీసీఐ 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. శ్రేయాస్ అయ్యర్ ఆరోగ్యం కుదుటపడిందని.. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారని తెలిపింది. ఈ సందర్భంగా సిడ్నీ డాక్టర్ కౌరొష్ హగిగి, అతడి వైద్య బృందానికి, అదేవిధంగా భారత్‌కు చెందిన డాక్టర్ దిన్షా పార్దీవాలాకు బీసీసీఐ ధన్యవాదాలు చెప్పింది. శ్రేయాస్ త్వరగా కోలుకునేలా మెరుగైన చికిత్స అందించినందుకు కృతజ్ఞతలు తెలిపింది. అయితే శ్రేయాస్ అయ్యర్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయినప్పటికీ కొన్నాళ్లు సిడ్నీలోనే ఉండనున్నట్లు బీసీసీఐ వెల్లడించింది. విమాన ప్రయాణం చేయొచ్చునని వైద్యులు చెప్పిన తరువాతే.. శ్రేయాస్ ఇండియాకి తిరిగి రానున్నాడు. ఇక తన హెల్త్‌పై సోషల్ మీడియా వేదికగా శ్రేయాస్ అయ్యర్ రెండ్రోజుల క్రితం స్పందించాడు. ప్రస్తుతం కోలుకుంటున్నాను. రోజురోజుకు మరింత మెరుగ్గా అనిపిస్తుంది. క్లిష్ట సమయంలో అండగా నిలిచిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలని శ్రేయాస్ తెలిపాడు.

# మూడో టీ20లో విజయంపై భారత్ కసరత్తు

**టీమిండియా కాంబినేషన్‌లో మార్పులు?**

**వాషింగ్టన్ సుందర్‌ను ఆడించే ఛాన్స్**

**అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించే అవకాశం**

**హర్షిత్ రాణా, కుల్దీప్ పై వేటు పడే చాన్స్**

**హోబర్ట్:** ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లోనూ వెనుకంజలో నిలిచిన టీమిండియా మరో ఆసక్తికరపోరుకు సిద్ధమైంది. హోబర్ట్ వేదికగా ఆదివారం జరిగే మూడో టీ20లో ఆతిథ్య ఆసీస్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. ఇరు జట్ల మధ్య తొలి టీ20 వర్షార్పణం కాగా.. రెండో టీ20లో ఆసీస్ 4 వికెట్ల తేడాతో భారత్‌ను చిత్తు చేసింది. చెత్త బ్యాటింగ్ భారత్ 125 పరుగులే చేయగా.. ఆసీస్ మరో 40 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. ఈ గెలుపుతో ఐదు టీ20ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. పరిస్థితులు అంచనా వేయకుండా దూకుడుగా ఆడటం టీమిండియాకు నష్టం చేసింది. పవర్ ప్లేలోనే నాలుగు వికెట్లు కోల్పోవడంతో కోలుకోలేకపోయింది. ఈ క్రమంలోనే మూడో టీ20లో విజయం సాధించి సిరీస్ రేసులో నిలవాలనే పట్టుదలతో టీమిండియా ఉంది. మరోవైపు ఆస్ట్రేలియా మాత్రం మూడో టీ20 కూడా గెలిచి సిరీస్‌పై పట్టు సాధించాలనుకుంటుంది. ఈ క్రమంలోనే ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. రెండో టీ20 ఓటమి నేపథ్యంలో టీమిండియా కాంబినేషన్‌లో మార్పులు చేసే అవకాశం ఉంది. ముఖ్యంగా టాప్ టీ20 బౌలర్ అర్ష్‌దీప్ సింగ్‌ను కాదని హర్షిత్ రాణాను తొలి రెండు టీ20లు ఆడించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. బ్యాటింగ్ డెప్త్ కోసం హర్షిత్ రాణాను ఆడించిన టీమిండియా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. రెండో టీ20లో హర్షిత్ రాణా బ్యాట్‌తో రాణించినా బౌలింగ్‌లో తేలిపోయాడు. ఈ క్రమంలో హర్షిత్ రాణాను తప్పించి అతని స్థానంలో స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను ఆడించే ఛాన్స్ ఉంది. రెండో టీ20లో ధారళంగా పరుగులిచ్చిన కుల్దీప్ యాదవ్‌ను తప్పించి అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించవచ్చు. పిచ్‌లు పేస్, బౌన్స్‌కు అనుకూలంగా ఉండటంతో ఇద్దరు స్పెషలిస్ట్ స్పిన్నర్లు అవసరం లేదనే అభిప్రాయం కలుగుతోంది. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి సత్తా చాటుతుండటంతో కుల్దీప్ యాదవ్‌ను బెంచ్‌కు పరిమితం చేయడమే ఉత్తమమనిపిస్తుంది. ఒకవేళ కుల్దీప్ యాదవ్‌ను కొనసాగించాలనుకుంటే హర్షిత్ రాణా స్థానంలో అర్ష్‌దీప్ సింగ్ బరిలోకి దిగుతాడు. బ్యాటింగ్‌లో విఫలమైనా పెద్దగా మార్పులు చేసే అవకాశం లేదు. ఓపెనర్లుగా శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ బరిలోకి దిగనున్నారు. రెండో టీ20లో బ్యాటర్లంతా విఫలమైన వేళ అభిషేక్ శర్మ ఒంటరి పోరాటం చేశాడు. శుభ్‌మన్ గిల్ కూడా చెలరేగాల్సి ఉంది. ఈ ఇద్దరూ పవర్ ప్లే పూర్తయ్యే వరకు క్రీజులో ఉంటే టీమిండియాకు తిరుగుండదు. మూడో స్థానంలో బరిలోకి దిగిన సంజూ శాంసన్ తీవ్రంగా నిరాశపర్చాడు. అతను తన సత్తా చాటాల్సిన అవసరం ఉంది. తొలి టీ20లో చెలరేగిన సూర్యకుమార్ యాదవ్.. రెండో టీ20లో మాత్రం రాణించలేకపోయాడు. అతను కూడా సత్తా చాటాల్సి ఉంది. తిలక్ వర్మ, శివమ్ దూబే, అక్షర్ పటేల్ కూడా చెలరేగాల్సి ఉంది. స్పెషలిస్ట్ పేసర్‌గా బుమ్రా సత్తా చాటగా అతనికి అర్ష్‌దీప్ సింగ్ అండగా నిలవనున్నాడు.

**ఆస్ట్రేలియాతో మూడో టీ20 ఆడే భారత తుది జట్టు(అంచనా)**

శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్




వర్మ, సంజూ శాంసన్, శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్/హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్/అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా


# నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# కథ పాతదే అయినా..జాతర కొత్తది

## అభిమానులకు రవితేజ మాస్ జాతర




ఖాకీ కథలు రవితేజకు బాగా అచ్చొచ్చిన జానర్. 'క్రాక్', 'పవర్', 'విక్రమార్కుడు'.. ఇలా ఆయన కెరీర్‌లో పోలీస్ కథలతో కొట్టిన హిట్లు అనేకం. ఇప్పుడాయన 'మాస్ జాతర' కోసం రైల్వే పోలీస్‌గా మారారు. లక్ష్మణ్ భేరి (రవితేజ) నిజాయితీ గల రైల్వే పోలీస్. తన కళ్ల ఎదురుగా అన్యాయం జరిగితే.. అది తన పరిధిలోనిది కాకున్నా దాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకుని మరీ న్యాయం చేసే ప్రయత్నం చేస్తుంటాడు. ఈ క్రమంలోనే వరంగల్‌లో పని చేసే సమయంలో ఓ మంత్రి కొడుక్కి తనదైన శైలిలో బుద్ధి చెప్తాడు. ఆ తర్వాత తను అల్లూరి జిల్లాలోని అడవివరం రైల్వే స్టేషన్‌కు ట్రాన్స్‌ఫర్ అవుతాడు. కొండల మధ్య ఉండే గిరిజన ప్రాంతాన్ని శివుడు (నవీన్ చంద్ర) శాసిస్తుంటాడు. ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లోని రైతులతో శీలావతి రకం గంజాయిని పండించి.. దాన్ని కోల్‌కతాకు స్మగ్లింగ్ చేస్తుంటాడు. లక్ష్మణ్ ఆ ఊర్లోకి అడుగు పెట్టడంతోనే శివుడికి ఎదురు వెళ్లడం మొదలు పెడతాడు. జిల్లా ఎస్పీ నుంచి మొదలు.. మొత్తం రాజకీయ వ్యవస్థ అండగా ఉన్న శివుడ్ని ఓ మామూలు రైల్వే ఎస్సై ఎలా అడ్డుకున్నాడు? అతని గంజాయి సామ్రాజ్యాన్ని ఎలా కూలదోశాడు?ఈ కథలో తులసి (శ్రీలీల), హనుమాన్ భేరి (రాజేంద్ర ప్రసాద్)ల పాత్రలకు ఉన్న ప్రాధాన్యత ఏంటి? అన్నది మిగిలిన కథ.కొత్త దర్శకులు అగ్రతారలతో జట్టు కట్టారంటే చాలు సినీప్రియుల్లో, అభిమానుల్లో ఓ నూతనోత్సాహం కనిపిస్తుంటుంది. తమ అభిమాన కథానాయకుడ్ని ఎంత కొత్తగా తెరపై చూపిస్తారు..? అతనితో ఎలాంటి వినూత్నమైన కథ చెప్పిస్తారనే ఆసక్తి అందరిలోనూ కనిపిస్తుంటుంది. ఈ అంచనాల్ని దృష్టిలో పెట్టుకునే దర్శకుడు భాను భోగవరపు దీంట్లో రవితేజ పాత్రను వింటేజ్ ఎనర్జీతో పవర్‌ఫుల్‌గా తెరపై ఆవిష్కరించారు. రవితేజ నుంచి కోరుకునే ఎంటర్‌టైన్‌మెంట్, మాస్ యాక్షన్ అంశాల్ని మేళవిస్తూనే ఆయన ఒకప్పటి బెంచ్ మార్క్ హిట్స్‌ను గుర్తు చేసుకునేలా కొన్ని హైమూమెంట్స్‌ను అందించే ప్రయత్నం చేశారు. అయితే కథలో కొత్తదనం కనిపించలేదు. రవితేజ ఇప్పటికే ఇలాంటి రొటీన్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చాలా చేసేశాడు కదా అని ప్రేక్షకుడికి అనిపిస్తుంది. రవితేజలోని హైఎనర్జీని రుచి చూపిస్తూ మంచి యాక్షన్ సీక్వెన్స్‌తో ఆయన పాత్రను తెరకు పరిచయం చేసిన తీరు ఆకట్టుకుంటుంది. ఆ వెంటనే తన కుటుంబ నేపథ్యాన్ని.. తాతతో ఉన్న అనుబంధాన్ని.. పెళ్లి కాకపోవడానికి వెనకున్న కారణాల్ని ఫన్నీగా చూపించే ప్రయత్నం చేశారు. శివుడిగా నవీన్‌చంద్ర విలనిజాన్ని.. తన గంజాయి స్మగ్లింగ్ దందాను పరిచయం చేస్తూ కథలో సంఘర్షణకు బీజం వేసిన విధానం ఫర్వాలేదనిపిస్తుంది. హీరో అడవివరంకి ట్రాన్స్‌ఫర్ అవడం.. అక్కడ తనకు శివుడి గ్యాంగ్‌కు మధ్య జరిగే చిన్నపాటి గొడవలతో కథ కాస్త వేగం పుంజుకుంటుంది. శివుడు గంజాయి స్మగ్లింగ్ కోసం రైల్వేని ఉపయోగించుకోవాలని నిర్ణయించుకోవడం.. దాన్ని అడ్డుకునేందుకు హీరో రంగంలోకి దిగడంతో అసలు కథ మొదలవుతుంది. ఈ క్రమంలో ఊరి ప్రజలతో హీరో చేసే యాక్షన్ సీక్వెన్స్ థ్రిల్ పంచుతుంది. హీరోని చంపేందుకు శివుడి మామ రంగంలోకి దిగడం.. ఈ క్రమంలో అడవిలో వాళ్ల మధ్య వచ్చే ఫైట్ సీక్వెన్స్ రోమాంచితంగా ఉంటుంది. శివుడి ఇంటికొచ్చి హీరో చేసే విధ్వంసం కూడా థ్రిల్ పంచుతుంది. ప్రీ క్లైమాక్స్‌లో రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్‌గా హనుమాన్ భేరి పాత్రలో రాజేంద్రప్రసాద్ చేసే యాక్షన్ హంగామా అలరిస్తుంది. ఈ సినిమాని పూర్తిగా రవితేజ తన భుజాలపై మోశారు. వింటేజ్ స్టైల్, శ్వాగ్, ఎనర్జీతో లక్ష్మణ్ భేరిగా తెరపై ఆయన చేసిన సందడి..ఫ÷ట్స్, పాటల్లో చూపించిన హుషారు.. తనదైన కామెడీ టైమింగ్.. అన్నీ ప్రేక్షకుల్ని అలరిస్తాయి. శ్రీలీల రవితేజతో కలిసి ఆమె వేసిన హుషారైన స్టెప్పులు మెప్పిస్తాయి. అభిమానులు మెచ్చేలా రవితేజను ఎనర్జిటిక్‌గా చూపించడంలో సఫలమయ్యారు.




# పెద్ది మూవీలో జాన్వీ లుక్స్ అదుర్స్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రస్తుతం శ్రీలంకలో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు మేకర్స్. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి కథానాయికగా నటిస్తున్న బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ఫస్ట్ లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో జాన్వీ అచ్చియమ్మాఅనే పాత్రలో కనిపించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇందులో జాన్వీ క్రికెట్ కామెంటేటర్‌గా కనిపించనుంది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా వచ్చే మార్చి 27న విడుదల కానుంది. ' ఆయన టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ కథానాయిక. శివ రాజ్‌కుమార్, దివ్యేందు శర్మ, జగపతిబాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా నుంచి తొలి పాట వినిపించేందుకు చిత్ర బృందం సిద్ధమవుతోంది. ఈ నెల 8న రామోజీ ఫిల్మ్ సిటీలో జరగనున్న ఏఆర్ రెహమాన్ లైవ్ కాన్సెర్ట్‌లోనే ఈ చిత్ర తొలి గీతాన్ని వినిపిచేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు దర్శకుడు బుచ్చిబాబు సామాజిక మాధ్యమాల వేదికగా సంకేతాలు అందించారు. ఆటలతో ముడిపడి ఉన్న బలమైన భావోద్వేగాలు నిండిన కథతో ఈ సినిమా ముస్తాబవుతోంది. దీనికి రెహమాన్ సంగీతమందిస్తుండగా.. రత్నవేలు ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో రామ్ చరణ్‌తో పాటు కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. వృద్ధి సినిమాస్ సమర్పణలో సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్, టీ-సిరీస్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.

# రోషన్ నటించిన ఛాంపియన్ టీజర్ విడుదల




నటుడు శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా ప్రదీప్ అద్వైతం తెరకెక్కిస్తున్న చిత్రం 'ఛాంపియన్' స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. స్పోర్ట్స్ నేపథ్యంలో సాగనున్న ఈ సినిమాలో రోషన్ ఫుట్‌బాల్ ఆటగాడిగా కనిపిస్తున్నారు. పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా 'ఛాంపియన్' టీజర్ విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. జాతీయ అవార్డు గ్రహీత ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన రోషన్, అనస్వర రాజన్ ఫస్ట్ లుక్ పోస్టర్స్, గ్లింప్స్ మంచి హైప్ క్రియేట్ చేయగా, తాజాగా రిలీజైన టీజర్ సినిమా స్థాయిని పెంచింది. 'ఛాంపియన్' కథ స్వాతంత్ర్యానికి ముందు హైదరాబాద్‌లో నివసించే ఆర్మీ మాన్, ఫుట్‌బాలర్ అయిన మైఖేల్ సీ. విలియమ్స్ చుట్టూ తిరుగుతుంది. మైదానంలో ప్రత్యర్థులను సవాలు చేస్తూ తన ప్రతిభను ప్రదర్శించే ఈ యంగ్‌మ్యాన్‌కి ఇంగ్లండ్‌లో రాణి ఎలిజబెత్‌ను కలుసుకునే అవకాశం దక్కుతుంది. దేశం కోసం ఆడే అవకాశమొచ్చినా, అతని మనసు మాత్రం తన ప్రేయసి వద్దే ఉంటుంది. కానీ జీవితం అతనికి సవాళ్లు, భావోద్వేగాలు, యుద్ధం, ప్రేమ అన్నీ ఒకేసారి ఎదురుచూపిస్తుంది. ఫుట్‌బాలర్‌గా రోషన్ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించాడు. హైదరాబాదీ యాసలో హిందీ మిక్స్ చేసిన అతని డైలాగ్ డెలివరీ చాలా న్యాచురల్‌గా, క్యారెక్టర్‌కి తగినట్టుగా ఉంది. యాక్షన్ సన్నివేశాల్లో ఎనర్జీ, రొమాంటిక్ సీన్స్‌లో ఫినెస్, ఆత్మవిశ్వాసంతో కూడిన అటిట్యూడ్‌తో రోషన్ ఆకట్టుకున్నాడు. అనస్వర రాజన్ అందంగా కనిపించింది. వీరిద్దరి కెమిస్ట్రీ మనసుకు హత్తుకునేలా ఉంది. దర్శకుడు ప్రదీప్ అద్వైతం స్పోర్ట్స్, డ్రామా, యాక్షన్, రొమాన్స్, వార్ ? ఈ అన్ని ఎలిమెంట్స్‌ను అద్భుతమైన నారేషన్‌తో ఆకట్టుకున్నారు. సినిమాటోగ్రాఫర్ ఆర్. మధీ వండర్‌ఫుల్ విజువల్స్‌ను క్యాప్చర్ చేయగా, మిక్కీ జె. మేయర్ మ్యూజిక్ టెన్షన్, ఎమోషన్ రెండింటినీ అద్భుతంగా బ్లెండ్ చేశారు. 'ఛాంపియన్' టీజర్ హిస్టరీ, స్పోర్ట్స్ డ్రామా, లవ్ స్టోరీ, అద్భుతమైన కంటెంట్‌తో సినిమాపై అంచనాలను పెంచింది. ఈ చిత్రం డిసెంబర్ 25న క్రిస్మస్‌కు విడుదల కానుంది.



# విడుదలకు రెడీగా ఆంధ్ర కింగ్ తాలూకా

ఈ నెలాఖరున 'ఆంధ్ర కింగ్ తాలూకా' చిత్రంతో థియేటర్లలో సందడి చేయనున్నారు కథానాయకుడు రామ్ పోతినేని. ఆయన.. భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన ఈ సినిమాని పి. మహేశ్‌బాబు తెరకెక్కించారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. ఉపేంద్ర కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రంలోని చిన్ని గుండెలో అంటూ సాగే మెలోడీ గీతాన్ని శుక్రవారం విడుదల చేశారు. ఈ పాటకు వివేక్ - మెర్విన్ స్వరాలు సమకూర్చగా.. కృష్ణకాంత్ సాహిత్యమందించారు. మెర్విన్ సోలమన్, సత్య యామిని ఆలపించారు. ఈ పాటలో రామ్ - భాగ్యశ్రీల కెమిస్ట్రీ ఆకర్షణగా నిలిచింది. వినూత్నమైన రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబైన ఈ సినిమా ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉంది. దీన్ని ఈ నెల 28న విడుదల చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే దానికి ఒకరోజు ముందుగానే ఈ నెల 27న తెరపైకి తీసుకొచ్చేందుకు నిర్మాతలు నిర్ణయించినట్లు సమాచారం. త్వరలో దీనిపై స్పష్టత రానుంది.



## భాగ్యం డబుల్ ఫీస్ట్..

టాలీవుడ్ లో మిస్టర్ బచ్చన్ తో ఎంట్రీ ఇచ్చింది భాగ్య శ్రీ బోర్స్. రవితేజ సినిమాతో తెరంగేట్రం చేస్తే కచ్చితంగా ఆమెకు లక్ కలిసి వస్తుందని ఇదివరకు చాలా మంది హీరోయిన్స్ ప్రూవ్ చేశారు. మిస్టర్ బచ్చన్ ఫ్లాప్ అయినా భాగ్య శ్రీకి మంచి క్రేజ్ వచ్చింది. ఇక ఆ సినిమా తర్వాత విజయ్ దేవరకొండతో కింగ్ డమ్ సినిమా చేసింది అమ్మడు. ఐతే కింగ్ డం రిజల్ట్ తో భాగ్య శ్రీకి మరో షాక్ తగిలినట్టు అయ్యింది. సినిమా మీద ఎన్నో ఆశలు పెట్టుకోగా అది కాస్త నిరాశపరచింది. ఐతే ఫలితాలు ఎలా ఉన్నా కూడా భాగ్య శ్రీకి ఆఫర్లు మాత్రం తగ్గట్లేదు. నవంబర్ లో అమ్మడు ఏకంగా రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వస్తుంది. అందులో ఒక పీరియాడికల్ మూవీ కాగా మరొకటి లవ్ స్టోరీ. దుల్కర్ సల్మాన్ తో భాగ్య శ్రీ బోర్స్ నటించిన కాంతా సినిమా నవంబర్ 14న రిలీజ్ అవుతుంది. 1950 బ్యాక్ డ్రాప్ తో ఈ సినిమా వస్తుంది. సినిమా టీజర్ ఇంప్రెస్ చేయగా దుల్కర్ తో భాగ్య శ్రీ స్క్రీన్ ప్రెజన్స్ ఇంపాక్ట్ చూపించేలా ఉంది. ముఖ్యంగా కాంతా లో భాగ్య శ్రీ లుక్స్ అదిరిపోయాయి. ఈ సినిమా తెలుగు, తమిళ్ భాషల్లో రిలీజ్ కాబోతుంది. ఇక ఈ సినిమాతో పాటుగా నవంబర్ 28న రామ్ ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాతో వస్తుంది. ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలో రామ్, భాగ్య శ్రీ ఇద్దరి జోడీ అదిరిపోయింది. ఈ సినిమాలో రామ్ గర్ల్ ఫ్రెండ్ గా భాగ్య శ్రీ లుక్స్ యూత్ ఆడియన్స్ కి సూపర్ గా నచ్చేశాయి. కాంతా, ఆంధ్రా కింగ్ తాలూకా ఈ రెండు సినిమాలతో భాగ్య శ్రీ బోర్స్ తన సత్తా చాటాలని చూస్తుంది. మిస్టర్ బచ్చన్ మిస్ ఫైర్ అయినా కింగ్ డమ్ తో క్యాష్ చేసుకోలేకపోయినా సరే రాబోతున్న రెండు సినిమాల మీద భాగ్య శ్రీ చాలా హోప్స్ తో ఉంది. కాంతా, ఆంధ్రా కింగ్ తాలూకా రెండు వారాల గ్యాప్ లో రెండు సినిమాలతో అమ్మడు వస్తుంది. మరి ఈ సినిమాలతో అయినా అమ్మడు లక్ తెచ్చుకుంటుందా లేదా అన్నది చూడాలి.


Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
29 అక్టోబర్ 2025


# ఘనంగా సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి వేడుకలు


- కొల్చారంలో టుకే రన్ ప్రారంభించిన ఎస్సై మహమ్మద్ మొహినుద్దీన్

**నేటి సాక్షి ( భూమయ్య) మెదక్ జిల్లా కొల్చారం :** వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కొల్చారంలో నిర్వహించినట్లు కొల్చారం ఎస్సై అహ్మద్ మోహినుద్దీన్ తెలిపారు. మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారంలో శుక్రవారం పోలీస్ శాఖ అధ్వర్యంలో 2కేరన్ నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి బస్టాండ్ గుండా వరిగుంతం రోడ్ వరకు 2 కేరన్ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ వద్ద మానవహారం నిర్వహించారు. సందర్భంగా అహ్మద్ మొయిద్దీన్ సర్దార్ మాట్లాడుతూ...టుకెరన్ యువతలో దేశభక్తి 2కేరన్ సమైక్యత స్ఫూర్తి నింపుతుందన్నారు. ఈ సందర్భంగా విజేతలకు ఈ సీనియర్ సిటిజెన్లు సంజీవరావు శేఖర్ ఆయా మెడల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ రాజ్, ఏఎస్ఐఐ లక్ష్మీరెడ్డి పోలీస్ సిబ్బంది సుధాకర్, అశోక్ జోగయ్య గ్రామాలకు చెందిన ఆయా పార్టీల నాయకులు యువకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.






# బీసీ రిజర్వేషన్ల సాధనకై పోరాటం ఆగదు




## పెగడపల్లి బీసీ అధ్యక్షులు నీరటి రాజ్ కుమార్

**నేటిసాక్షి(కె గంగాధర్)పెగడపల్లి :** పెగడపల్లి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ల సాధనకై రాష్ట్ర బీసీ జేఏసీ ఆదేశాల మేరకు ఆదేశాల మే-రకు బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నీరటి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొని మాట్లాడుతూ బీసీ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించేంతవరకు బీసీలో పోరాటం ఆగదని మేము ఎంతో మాకు అంత రిజర్వేషన్ కల్పించే వరకు పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు కేంద్ర ప్రభుత్వం ఈ రిజర్వేషన్ల ప్రక్రియను నైన్త్ షెడ్యూల్లో చేర్చి బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు ప్రతిరోజు నిర్వహించే రిలే నిరాహార దీక్షలకు పార్టీలకతీతంగా బీసీ నాయకులు మద్దతు ప్రకటించి భాగస్వాములు కావాలని అన్నారు ఈ రిలే నిరాహార దీక్షకు పెగడపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ మెరుగు శ్రీనివాస్ ప్రకటించారు ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నెల్లి మల్లేశం ఉప్పు రవి బండారి బీరయ్య ముల్క రాజేశం తౌటు గంగాధర్ చిందం తిరుపతి గంగుల కొమురెల్లి గర్వంద శేఖర్ గౌడ్ చెట్ల రాజు తిరుమలి నరసింహారెడ్డి కదారి తిరుపతి గొల్లపల్లి రామచంద్రం బొడ్డు రమేష్ పెద్ది బీరయ్య గొల్లపల్లి నాగరాజు ఆడెపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# అధ్వాన రోడ్లు.. అవస్థల ప్రయాణం

## గ్రామస్థులు, ప్రయాణికులు అవస్థలు

**నేటి సాక్షి నంద్యాల నవంబర్ 01 :** నంద్యాల జిల్లా పాములపాడు మండలం కృష్ణారావుపేట నుంచి మిట్టకందాల గ్రామానికి 12 కిలో మీటర్లు 6 కోట్ల నిధులతో గత ప్రభుత్వంలో రోడ్డును పూర్తి చేశారు. గ్రామాలకు కొన్ని సంవత్సరాలుగా గ్రామస్తులు ప్రయాణికులు రోడ్డు కోసం ఎదురుచూపులు చూశారు. ప్రజల అవస్థలు గుర్తించిన ప్రభుత్వం కృష్ణారావు పేట నుంచి సిద్దేశ్వరం మిట్ట కందాల గ్రామం వరకు 12 కిలోమీటర్లు తారు రోడ్డు వెయ్యాలని ప్రభుత్వం నిర్ణయించింది. రహదారి వేసి మూడు సంవత్సరాలు మాత్రమే అయినప్పటికీ అడుగడుగునా గుంతలుగా మార్చారు. గ్రామానికి రోడ్డు వేయగానే గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కానీ గ్రామస్తులు ఎదురుచూపులు చూసిన రోడ్డును గ్రామస్తుల కళ్ళముందే గుంతలు గుంతలుగా మార్చిన పి ఎస్ కె కంపెనీ వాహనాలు, నేషనల్ హైవే 340 సి రహదారి విస్తరణ కోసం రామసముద్రం గ్రామం వైపున ఉన్న గ్రావెల్ తోలడానికి ఈ రహదారిని విపరీతంగా ఉపయోగించడంతో గుంతలు గుంతలుగా ఏర్పడి ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. వాటికి మరమ్మత్తులు కూడా అంతంతే, ఈ మార్గం గుండా వెళ్లి రావాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళల్లో గుంతలుండటంతో ఇబ్బంది పడుతూ వెళు _న్న ద్విచక్ర వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నామని ,మరి కొంతమంది వాహనదారులు వెళ్లి కిందపడిపోయి గాయాలపాలవుతున్నారాని వాహనాచోదకులు వెల్లడిస్తున్నారు. రోడ్డు విస్తరణకు పనులకు పిఎస్ కే కంపెనీ భారీ వాహనాలు, టిప్పర్లలో మట్టి తరలించడంతో తారు రోడ్డు కాస్త మట్టి రోడ్డును తలపి స్తోంది పెద్ద పెద్ద గుంతలు పడి ఇబ్బందికరంగా తయారైందని, రోడ్డుకు ఇరువైపులా కలవట్లు ఉన్న దగ్గర ప్రమాదాలు



ఏర్పడకుండా ఏర్పాటు చేసినటువంటి సైడు సేఫ్టీలను కూడా ధ్వంసం చేశారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిద్దేశ్వరం రహదారికి వెళ్ల డానికి ప్రధాన రహదారి కావడంతో గుంతలు పడి నరకం కనిపిస్తోం.. దని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### రామసముద్రం రహదారి :

జూపాడు బంగ్లా మండలం రామసముద్రం గ్రామానికి ఉన్న బీటీ రోడ్డును గుంతలు గుంతలు గా మార్చిన కంపెనీ వాహనాలు. గత కొన్ని సంవత్సరాలుగా గ్రామానికి వెళ్లాలంటే తీవ్ర అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడేది. అధికారులను గత సంవత్సరాలుగా అడుగుతూనే ఉండగా గ్రామానికి సిద్దేశ్వరం గ్రామం రహదారి వరకు బీటీ రోడ్డును ఏర్పాటు చేశారు. తార్ రోడ్డు వెయ్యనప్పటికీ బీటీ రోడ్డుతోనే కాలం గడుపుతూ వస్తున్నారు. అయితే రోడ్డు విస్తరణకు పిఎస్ కే కంపెనీ వాహనాలు మట్టి తవ్వకాల్లో బీటీ రోడ్డు పూర్తిగా ధ్వంసం చేశారు. మూల గ్రామమైన రామసముద్రం అవసరాలన్నీ నిమిత్తం, గర్భనిరోధక పరిస్థితుల్లో ఉన్న మహిళలకు తీసుకెళ్లాలంటే నరకం చూస్తున్నారు. మూల గ్రామం అవడంతో గ్రామంలో ఏదైనా అత్యవసర ప్రమాదం సంభవిస్తే హాస్పిటల్ కి వెళ్ళేందుకు నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఉన్న రోడ్డుతో కాలం కడుపుతుంటే వాటిని కూడా గుంతలు గుంతలుగా మార్చారు అంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఎన్టీఆర్ భరోసా కొత్త పెన్షన్లను పంపిణీ



## వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ.

**నేటి సాక్షి పాములపాడు నవంబరు 01 :** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో కొత్తగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ మాట్లాడుతూ సుంకులమ్మ కొట్టాల గ్రామానికి చెందిన మొగిలి.పెద్దక్క, భర్త సుబ్బయ్య కు మరియు వేంపెంట గ్రామంలో మంజూరైన కొత్త పెన్షన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల వలన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, ఇంకా మిగతా వారికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి అన్నారు. ఈ పెన్షన్ డబ్బులు వారి జీవనానికి, వైద్య ఖర్చులకు, మొత్తానికి వారిని కుటుంబ సభ్యులు, సంరక్షకులు ఆదరించడానికి కూడా చాలా ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్-వై.దానమయ్య, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొనడం జరిగింది.

# యశోద ట్రస్ట హాస్పిటల్ ప్రారంభించిన. ..

## ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతి రెడ్డి.




**నేటి సాక్షి చిలుకూరు మండలం :** చిలుకూరు మండల కేంద్రంలో ఈరోజు యశోద ట్రస్ట్ హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ వైద్యం అందేలా చూడాలని. యాజమాన్యాన్ని కోరారు.. ప్రొప్రైటర్... కాసాని దశరథ యశోద గారు మాట్లాడుతూ పేదలకు గ్రామ ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించాలని ఏకైక లక్ష్యంతో వారి కుమారుల కాసాని అశోక్ నిర్ణయించుకున్నారు. అనుభవం కలిగిన డాక్టర్లచే వైద్యం అందించేలా కృషి చేస్తామని తెలిపారు, ఈ యొక్క అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినింగ్ చేసుకోవాలని తెలపడం అయినది ఈ కార్యక్రమానికి ఎంపీడీవో గిరిబాబు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు. నాగిరెడ్డి గుండు వెంకటేశ్వర్లు వటికూటి నాగయ్య, కొల్లు నాగయ్య అల్సకాని జనార్ధన్ గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు..

# హనుమాన్ పల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

## పేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సదాశివారెడ్డి....



**నేటి సాక్షి, నారాయణపేట నవంబర్ 1:** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండలం హనుమాన్ పల్లి గ్రామంలో ఐకేపీ వోడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నారాయణ పేట వ్యవసాయ మార్కెట్ ఛైర్మెన్ సాధాశివరెడ్డి పాల్గొన్నారు. ఈకార్యక్రంలో ఎంఎల్ఏ గారి వ్యక్తిగత సహాయకులు చిట్టెం మాధవరెడ్డి మరియు గ్రామ రైతులు,నాయకులు మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ధిక సాయం



**నేటి సాక్షి పాములపాడు నవంబర్ 01 :** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో తెలుగుదేశం కార్యకర్త మాడుగుల యేసన్న మృతి చెందిన విషయం తెలుసుకొని తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ, అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు తరపున ఆయన కుటుంబానికి 5000/-రూపాయల ప్రకారం ఆర్థిక సాయం అందించారు. ఈ విషయం తెలుసుకొని సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్.టేకూరి.నాగేశ్వరావు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బోనపల్లె సత్యరాజు, నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ (డీసీ)ఆల్ఫ్రెడ్,మాజీ ఎంపీటీసీ శివకుమార్, బూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్, సుబ్బారావు, రత్నాకర్, ప్రసన్న, జీవన్న, కిరణ్, ఆంథోనీ, రవి కుమార్, పటకారి సామెలు, శ్రీను, చిట్టి బాబు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# మంత్రి శ్రీహరిని కలిసిన మరికల్ నాయకులు



**నేటి సాక్షి, నారాయణపేట,, నవంబర్ 1 :** తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక డైరీ డెవలప్మెంట్, క్రీడాలు .యువజన మరియు మత్స శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు పెద్దలు శ్రీ వాకిటి శ్రీహరి గారికి హార్థిక హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలను మరికల్ మండలం మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు కాని గంటి నారాయణ,మరికల్ మాజీ ఎంపిటిసి 3 సీమ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# యోగులపర్వతం కార్తీక దీపోత్సవం

## ఏకవీర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రాపురం నవంబర్ 1 :** పూజ్యశ్రీ ప్రతాప్ స్వామి దివ్య ఆశీస్సులతో, పవిత్ర యోగులపర్వతం వద్ద జరిగే కార్తీక దీపోత్సవం నవంబర్ 5, 2025 న భక్తి, వైభవాలతో వైభవోపేతంగా జరగనుంది. ఈ పవిత్ర కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా భక్తుల సౌకర్యార్థం ఆహారం, త్రాగునీరు, ఇతర అవసరమైన సదుపాయాలు సమగ్రంగా సిద్ధం చేయ బడ్డాయాని. అదేవిధంగా భక్తులు ఎటువంటి అసౌకర్యం లేకుండా భక్తిశ్రద్ధలతో దీపోత్సవంలో పాల్గొనునట్లు స్వామీజీ తెలిపారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ గురికాకుండా తగుచర్యలు తీసుకున్నట్లు అన్నారు 5 వ తేదీ ఉదయం నుండే నిత్యఅభిషేకలు పూజలు మొదలవుతాయని దీపోత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా 6 అడుగుల ఎత్తైన దివ్య దీపం (కొప్పెర) 1503 కేజీల నెయ్యి మరియు 2000మీటర్లు ఒత్తు సిద్ధం చేయబడింది. ఈ దివ్య దీపం ధర్మం, భక్తి, లోకకల్యాణం యొక్క ప్రకాశాన్ని ప్రతిబింబిస్తూ, ఆధ్యాత్మిక సందేశాన్ని వ్యాప్తి చేస్తుందన్నారు వేలాది భక్తులు దీపాలు వెలిగించి, ప్రకృతి, ప్రజల, సమాజ శ్రేయస్సు కోసం ప్రార్ధనలు చేయనున్నారు. ఈ దివ్యోత్సవానికి భక్తులందరినీ సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు ప్రతాప్ స్వామీజీ తెలిపారు

# కన్మనూరు గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం




**నేటి సాక్షి,నారాయణపేట నవంబర్ 1 :** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ శ్రీ వాకిటి శ్రీహరి గారి ఆదేశానుసారం మక్తల్ నియోజకవర్గం: మరికల్ మండలంలోని కన్మనూర్ గ్రామంలో %రాజూ% ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం.ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏవో నవ్య ,డైరెక్టర్ రమేష్ రెడ్డి,నర్వ, చెన్నయ్య సాగర్ ,వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి ,డీసీసీ జనరల్ సెక్రటరీ నాగన్నగారి శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నాగన్నగారి వివేకవర్ధన్ రెడ్డి ఉపాధ్యక్షులు శరణప్ప మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, ఓబీసీ జిల్లా చైర్మన్ గొల్ల కృష్ణయ్య గారు, నర్వ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కన్మనూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజలు,అధికారులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఏకాదశి నోములు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 1 :**ఏకాదశి సందర్భంగా మండల వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో నోములను నోచుకున్నారు శైవ దేవాలయాలని భక్తులతో కిటికీటలాడాయి మండల కేంద్రమైన చౌడేపల్లిలోని మృతుంజేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ఏకాశినోములు నోచుకున్నారు ఆలయ ప్రధాన అర్చకుడు రాజశేఖర్ దీక్షితులు కేదారి వ్రత మహిమ తెలిపి నోములను నోయించాడు ఈ సందర్భంగా స్వామివారికి విశేష అలంకరణ చేశారు అంతేకాకుండా మహిళలు ఆలయంలో దీపారాధన వంటి కార్యక్రమాలు నిర్వహించారు శివనామస్మరణతో ఆలయం మార్మోగింది

# కాంగ్రెస్ పాలనలోనే మత్సకారుల అభివృద్ధి

- పేట జిల్లాకు కోటి చాపలు మంజూరు
- పేట మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు కాంత్ కుమార్.....




**నేటి సాక్షి నారాయణపేట, నవంబర్ 1 :** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మత్స్యకారులు అభివృద్ధి చెందడం జరిగిందని నారాయణపేట జిల్లా మత్స్య కార్మిక సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్షులు కాంత్ కుమార్ అన్నారు. శనివారం నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని పెద్ద చెరువులో మత్సకారుల సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం తరపున 80 వేల చేప పిల్లలను చెరువులోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపేట జిల్లాకు మత్స్యకారులకు కోటి 85 లక్షల చేప పిల్లలను మంజూరు చేయడం జరిగిందన్నారు. నేటి వరకు కోటి చేప పిల్లలను ఆయా చెరువుల్లో విడుదల చేయడం జరిగిందని ఆయన వివరించారు. బిసి డి నుండి బీసీఏలోకి మత్స్యకారులను మార్చాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించడం జరిగిందన్నారు. ఇట్టి విషయాన్ని మత్స్య కార్మిక సంఘం శాఖ మంత్రులు వాకిటి శ్రీహరి గారికి కూడా విన్నవించడం జరిగిందని ఆయన వివరించారు. వాకిటి శ్రీహరి గారికి మంత్రి పదవి రావడం అదృష్టం అన్నారు. అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు కాంత్ కుమార్, చాపల సంఘం అధ్యక్షుడు కాని గంటి నారాయణ, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు, పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి, గొల్ల కృష్ణయ్య, నాయకులు అనిమిరెడ్డి, పెంట మీద నర్సింలు, లక్ష్మీ రామస్వామి, సురిటి పండ్ల చంద్రశేఖర్, జెడి శ్రీనివాసులు, బసంత్ కుమార్ వెంకటేష్, టైలర్ మొగులన్న, అడుగు నీ చంద్రశేఖర్, రవి కిరణ్, మరికల్ మండల వ్యవసాయ శాఖ అధికారి రహిమాన్, ఫీల్డ్ అసిస్టెంట్లు వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# 27 ఏళ్ల తరువాత న్యాయం- నష్టపరిహారంగా 2 లక్షల 80 వేల రూపాయలు



- రోడ్ ప్రమాద బాధిత కుటుంబ కోసం అండగా నిలిచిన బచ్చలకూరి నాగరాజు
- కోర్టు తీర్పు పట్ల హర్షం..

**నేటి సాక్షి పాలేరు , నవంబర్ 1 :** రోడ్ ప్రమాదంలో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని కార్మిక సహాయ కమీషనర్ ఖమ్మం కోర్ట్ శనివారం తీర్పు వెల్లడించింది .. దీంతో ఎన్నో ఏళ్ల తర్వాత బాధిత కుటుంబానికి న్యాయం జరిగింది.. వివరాలు ఇలా ఉన్నాయి.. నేలకొండపల్లి మండలం కోరుట్లగూడెం గ్రామానికి చెందిన కొత్తపల్లి వెంకటేశ్వరరావు 27 సెప్టెంబర్ 1998న ఖమ్మం వెళ్ళి వస్తుండగా ట్రాక్టర్ ప్రమాదంలో మరణించాడు .. ప్రమాద ఘటనపై మృతిని కుటుంబం న్యాయం చేయాలని కోరుతూ కోర్టు తలుపులు తట్టింది.. ఏళ్ళు గడిచిన న్యాయ జరగకపోవడంతో నిరాశతో కేసును అర్ధంతరంగా ఆపారు.. విషయం తెలుసుకున్న పాలేరు సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు మరో లాయర్ ఆకుల శేఖర్ ను ఏర్పాటు చేసి బాధిత కుటుంబం కోసం కోర్టులో పోరాటం సాగించగా ఎట్టకేలకు 27 ఏళ్ల తరువాత శనివారం మృతుని కుటుంబానికి న్యాయం జరిగింది. కార్మిక సహాయ కమీషనర్ ఖమ్మం కోర్ట్ మృతుని కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించాలని తీర్పు ఇచ్చింది. కొత్తపల్లి వెంకటేశ్వరరావు భార్య నాగమణి, తల్లి భద్రమ్మ కు 2,81,321 (రెండు లక్షల ఎనభై ఒక వేల మూడు వందల ఇరవై ఒక రూపాయలు) రూపాయల నష్టపరిహారంను కార్మిక అధికారి ఏసీ కృష్ణవేణి అందించారు. దీంతో బాధితులకు అనుకూలంగా తీర్పు రావడంతో కేసును ముందుకు తీసుకుపోయి తమ కుటుంబాలకు న్యాయం జరిగేలా చేసిన బచ్చలకూరి నాగరాజుకి మృతుని కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు . నాయకుడు అంటే బచ్చలకూరి నాగరాజు లా ఉండాలని పలువురు ఆయనను అభినందిస్తున్నారు.. కొరట్లగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కొత్తపల్లి సుబ్బారావు, కోరట్లగూడెం మాజీ సర్పంచ్ షేక్ జహీరాభి, బచ్చలకూరి ఉదయ్ ప్రతాప్, కొత్తపల్లి సాయి ఉన్నారు.

# తల్లిదండ్రులను గౌరవించాలి-విద్యార్థులకు అవగాహన సదస్సు



**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 1 :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో శనివారం తెలంగాణ ప్రభుత్వము సమగ్ర శిక్ష డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ట్రస్ట్ లైవ్ ద్వారా ఆరో తరగతి నుండి పదవ తరగతికి విద్యార్థులకు విలువల విద్య అనే భాగంలో తల్లిదండ్రులను ఎలా గౌరవించాలి అనే అంశంపై శ్రీవాణి సౌమ్య మాట్లాడుతూ పిల్లలు తల్లిదండ్రులను గౌరవించడం వారికి సాయపడటం ప్రతి పనిలో చేదోడు వాదోడుగా ఉండాలని పిల్లలకు కథల ద్వారా వివరించడం జరిగింది. తల్లిదండ్రులు పిల్లలపై చాలా ప్రేమ ఉంటారని ప్రపంచంలో తల్లిదండ్రులకు మించిన దైవం లేదని వారు ఎదగడానికి పిల్లలకు చాలా కష్టపడి ఉన్నత విద్యలను నేర్పించడం జరుగుతుందని పిల్లలను సరైన పద్ధతిలో తీసుకొని రావడానికి తల్లిదండ్రులే ముఖ్యమైన పాత్ర వహిస్తారని తల్లిదండ్రులు పిల్లలు సహాయకంగా ఉండాలని తెలియజేశారు మరియు తల్లిదండ్రులు పిల్లలకు ఆర్థిక మానసిక వ్యక్తిగతంగా ఎన్నో త్యాగాలు చేస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు విజయ భాను ప్రకాష్ నిర్మల మధుసూదన్ రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహానం



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** చందుర్తి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు మొకీలే విజేందర్ ఆధ్వర్యంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.శుక్రవారం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్రచారంలో భాగంగా ఆపరేషన్ సింధూరం గురించి వల్గర్ గా మాట్లాడడం ఒక ముఖ్యమంత్రి అనే స్థాయి మరిచి తన నోటికి వచ్చినట్టు మాట్లాడడం ఆ స్థాయికి తగదు కాంగ్రెస్ పార్టీ అంటేనే భారతదేశానికీ వ్యతిరేక పార్టీ పాకిస్తాన్ కు అనుకూల పార్టీగా రేవంత్ రెడ్డి మాటలున్నాయి ఇకనైనా ముఖ్యమంత్రి స్థాయి మాటలు ముఖ్యమంత్రి తగ్గట్టుగానే ఉండాలి తప్ప చిన్న స్థాయిగా మాట్లాడి ఆ ముఖ్యమంత్రి గారికి ఉన్న విలువ తీసుకోవడం తగదు ఎలక్షన్ టైం లోరాజకీయలు చేయండి అంతేగాని ఇలా భారతీయ జనతా పార్టీని బద్నామ్ చేయడానికి మన దేశానికి సంబంధించిన విషయం కించపరిచే విధంగా మాట్లాడడం ఈ కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా వుంది ఎలక్షన్లో భాగంగా మీ లబ్ధి కోసం ఇలా నోటికొచ్చిన మాట్లాడడం ఇలాంటి వ్యాఖ్యలు చేసినట్లు కాంగ్రెస్ పార్టీకి ప్రజల బుద్ధి చెప్తారు అని ప్రజలు అన్ని గమనిస్తున్నారు రేపు జూబ్లీహిల్స్ లో గెలిచే పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఒక అక్కాస్తో ఇలాంటి వాక్యాలు జరుగుతుంది ఒక ముఖ్యమంత్రి స్థాయి ఉండి ఇలా మాట్లాడడం రేవంత్ రెడ్డి కీ తగదు రేపటి రోజున గెలిచే పార్టీ జూబ్లీహిల్స్ భారతీయ జనతా పార్టీ ఇలాంటి వాక్యాలు మరలా చేసిన భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించడానికి భారతీయ జనతా పార్టీ ప్రతి కార్యకర్త కంకణం కట్టుకుని ఉన్నాడు ఖబర్దార్ రేవంత్ రెడ్డి ఇకనైనా మీ మాటలు అట్టిబట్టి మీ పని మీరు చేసుకొంర్రి పార్టీని బధనం చేసే విధంగా చేస్తే మాత్రం ఊరుకునేది లేదు అని మండల పార్టీ అధ్యక్షులు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పొంచెట్టి రాకేష్ మండల ప్రధాన కార్యదర్శి పేరుక గంగరాజు యువ మోర్చా మండల అధ్యక్షుడు మోత్కుపల్లి రాజశేఖర్ , కిసాన్ మోర్చా మండలం అధ్యక్షుడు చింతకుంట సాగర్ సీనియర్ నాయకులు చినుముల హనుమయ్య చారి మట్కా మల్లేశం బందెల వెంకటేష్ బోరగాయ తిరుపతి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
29 అక్టోబర్ 2025


# మహిళ రైతుల అభివృద్ది ప్రభుత్వ లక్ష్యం

- డి ఆర్ డి ఎ ప్రాజెక్టు డైరెక్టర్ టి ఎన్ శోభన్ బాబు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రపురం :** మహిళ రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి ఎన్ శోభన్ బాబు అన్నారు శనివారం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా రైతులతో సమావేశం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ సహకారంతో (ఎఫ్ పి ఓ) ఏర్పాటు కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ ఎఫ్. పి. ఓ ఏర్పాటు చేయడం వల్ల రైతులే గిట్టుబాటు ధర నిర్ణయి ంచుకోవచ్చు, రైతులు పండించే పంటలు, కాయగూరలకు మార్కెటింగ్ కల్పించుకోవాలి రైతులకు కావాల్సిన యాంత్రికరణ వస్తువులను కొనుగోలు చేసుకోవచ్చు, రైతులకు కావాల్సిన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన శిక్షణలు పొంది తక్కువ పెట్టుబడి తో అధిక ఆదాయం వచ్చే పంటలను సాగు చేసి అధిక దిగుబడులు గణనీయంగా పెరుగుతోందని అన్నారు, దీనివల్ల దళారీ వ్యవస్థను పూర్తిగా అరికట్టవచ్చును. కాబట్టి ప్రభుత్వం కల్పించిన ఎఫ్.పి.ఓ నందు మండలం లో ఉన్న మహిళా రైతులు ( ఎఫ్.పి. జి) వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాలు గా ఏర్పాటు చేసుకొని ఎఫ్ .పి. ఓ తో రైతులు అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మహిళలు ఏపిఎం గురుమూర్తి, ఎఫ్. పి. ఓ అధ్యక్షురాలు లక్ష్మి,మహిళా రైతులు, సి సి లు పార్వతమ్మ, సుధాకర్ అరుణ అకౌంటెంట్ స్వర్ణలత, తదితరులున్నారు

# తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే ఏలూరి పర్యటన



- బర్లీ పొగాకు కొనుగోలకు చర్యలు- రైతులకు అండగా ఉంటాం
- రోడ్ల మరమ్మత్తులకు ఆదేశించిన ఎమ్మెల్యే సాంబన్న
- మార్టూరు,పర్చూరు మండలాల్లో పర్యటన ఎమ్మెల్యే ఏలూరి
- పొట్టి శ్రీరాములకు ఎమ్మెల్యే ఏలూరి నివాళి

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (పర్చూరు) :** తుపాను ప్రభావానికి గురైన ప్రాంతాల్లో రైతులను పరామర్శిస్తూ, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శనివారం మార్టూరు, పర్చూరు మండలాల్లో పర్యటించారు. తుపాను వల్ల దెబ్బతిన్న ఇళు ్ల, పంటలు, రహదారులను పరిశీలించి బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పర్చూరు,నాగులపాలెం, ఉప్పుటూరు, వీరన్నపాలెం, పోతుకట్ల, కోమర్నేనివారిపాలెం గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. పంటల పరిస్థితిని రైతులను అడిగి తెలుసుకున్నారు. వరద ముంపు గల కారణాలు అడవి తెలుసుకున్నారు. వరద కాలువల పూడిక తీసి ఆదరణకరిస్తామని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. తుపాను ప్రభావిత కుటుంబాలకు అవసరమైన సహాయాన్ని ప్రభుత్వం ద్వారా అందించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

### తుపానుతో దెబ్బతిన్న ప్రతి ఒక్కరిని ఆదుకుంటాం

నియోజకవర్గంలో వరి, పత్తి, మినుము, పెసర, మొక్కజొన్న , జూట్ పంటలకు నష్టం జరిగిందని పంట నష్టపోయిన ప్రతి రైతునూ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. తుపానుతో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలతో మాట్లాడారు. ప్రభుత్వ పరంగా సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

### రోడ్ల మరమ్మత్తులకు వెంటనే ఆదేశాలు

తుపాను వల్ల పాడైన రహదారులను పరిశీలించిన ఎమ్మెల్యే సాంబన్న మరమత్తులకు ఆదేశించారు. సంబంధిత అధికారులను వెంటనే పూర్తిస్థాయిలో నివేదికలు రూపొందించాలని ఆదేశించారు. ప్రజలు ఇబ్బంది పడకుండా రోడ్లను త్వరలోనే పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేస్తామన్నారు. పంటలకు ఎలాంటి నష్టం లేకుండా వరద కాలువలను పూడిక తీసి ఆధునీకరిస్తాం" అని తెలిపారు.

### బర్లీ పొగాకు కొనుగోళ్లపై దృష్టి- రైతులకు భరోసా

బర్లీ పొగాకు రైతుల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే ఏలూరి మిగిలి ఉన్న పొగాకును కొనుగోలు చేస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. రైతుల చరిత్రలో పొగాకు కొనుగోలు చేసిన చరిత్ర కూటమి ప్రభుత్వాని దేని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులను ఆదుకునేందుకు పెద్ద మనసుతో పొగాకు కొనుగోలుకు చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. రైతుల వద్ద మిగిలి ఉన్న పొగాకును కొనుగోలు చేసేలా ముఖ్యమంత్రి ఆదేశించారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

### మార్టూరులో పాఠశాల పరిశీలన

మార్టూరులోని విజయనగర్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే ఏలూరి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులతో ముచ్చటించారు. పాఠశాలలో మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న నూతన తరగతి గదులు, ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. ఇదే అంశంపై సర్వ శిక్ష అభియాన్ పీఓ తో ఫోన్లో మాట్లాడారు. విద్యార్థుల అవసరాలు, మౌలిక సదుపాయాలపై అధ్యాపకులతో చర్చించారు. అక్కడే కొత్తగా ఏర్పాటుచేసిన వంటగదిని ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు.

### పొట్టి శ్రీరాములకు నివాళి

ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఎమ్మెల్యే ఏలూరి పూలమాలవేసి నివాళులు అర్పించారు.తెలుగువారి ఆత్మగౌరవం కోసం చేసిన త్యాగం స్ఫూర్తిదాయకం" అని పేర్కొన్నారు. అనంతరం పర్చూరులో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా వాణిజ్య విభాగం రాష్ట్ర నాయకులు మామిడిపకారి ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు.

### ఎల్ఓసీలు అందజేత

ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పలువురికి అత్యవసర వైద్యానికి పలువురు లబ్ధిదారులకు ఎల్ఓసీలను ఎమ్మెల్యే ఏలూరి అందజేశారు.బొల్లపల్లి గ్రామానికి చెందిన మొగిలిచర్ల హర్షవర్ధన్ కు అత్యంత అవసర చికిత్స కొరకు లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా రూ: 1,00,000 చెక్కును,ఇంకొల్లు గ్రామానికి చెందిన లెక్కే శ్రీకాంత్ కు అత్యంత అవసర చికిత్స కొరకు లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా రూ: 2,00,000 చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు,ప్రజలు తదితరులు ఉన్నారు...

# సాయం చేసేందుకు టిడిపి నాయకుల ముందడుగు

- తుఫాను బాధితులకు సాయం చేసేందుకు టిడిపి నాయకుల ముందడుగు
- బాధితులకు బియ్యం నిత్యవసర సరుకులు పంపిణి
- పంపిణీ చేస్తున్న టిడిపి పార్టీ నాయకులు,అధికారులు



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** ఆపదలో ఉన్న తుఫాను బాధితులను ఆదుకోవటానికి కర్లపాలెం మండల టిడిపి నాయకులు ముందుకు వచ్చారు. తక్షణ సాయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు సహకారంతో అందజేసిన బియ్యం నిత్యవసర సరుకులను బాధితుల వద్దకు వెళ్లి వాటిని అందజేశారు. ఈ సందర్భంగా బాపట్ల పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు నక్కల వెంకటస్వామి మాట్లాడుతూ తుఫాను లాంటి విపత్కర పరిస్థితి ఎదురైనప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో సమీక్షలు చేసి అధికారులను పార్టీ నాయకులను బాధితుల వద్దకు పంపి వారిని ఆదుకున్నారని కొనియాడారు. అనంతరం చింతయపాలెం సొసైటీ అధ్యక్షుడు మద్దిబోయిన బుల్లయ్యా మాట్లాడుతూ బాధితులకు అవసరమైన నిత్యవసర సరుకులతో పాటు బియ్యం కూడా అందజేసి వారి అకౌంట్లోనే నగదును జమ చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజుకే చెల్లిందన్నారు. అనంతరం మండల ప్రధాన కార్యదర్శి షేక్ బాజీ మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గం లో ఉన్న బాధితుల వద్దకు స్వయంగా వెళ్లి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం నిత్యం పర్యవేక్షణ చేసి బాధితులను ఆదుకున్నారన్నారు. టిడిపి సీనియర్ నాయకుడు నీటి సంఘం అధ్యక్షుడు రాజశేఖర్ మాట్లాడుతూ చింతయపాలెం గ్రామంలో తుఫాను బాధితులకు అందజేస్తున్న నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. బాధితులను గుర్తించి ఎటువంటి పక్షపాతం లేకుండా వారందరికీ అందజేస్తున్నమన్నారు. బాధితులను ఆదుకోవటానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ముందుంటుంది అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఎమ్మెల్యే వేగేసన నరేంద్ర వర్మ రాజుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పాషా, ఎంపీడీవో శ్రీనివాసరావు, vro సుభాని, పంచాయితీ కార్యదర్శి, టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు కర్రి శ్రీను, టిడిపి నాయకులు సతీష్,ఎలుకా సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో అడ్వకేట్ మస్తాన్ రావు శతజయంతి వేడుకలు

**మస్తాన్ రావు ఆశలను ముందుకు కొనసాగిస్తాం కుటుంబ సభ్యులు**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 1:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో కీర్తి శేషులు రామకృష్ణ ప్రసాద్ కుటుంబ సభ్యులు, మాట్లాడుతూ.. గుంటూరు జిల్లా కోర్టు ప్రముఖ అడ్వకేట్ దివంగత పొన్నెకంటి. మస్తాన్రావు శతజయంతి ఉత్సవాలు ఘనంగా హైదరాబాద్ లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా.. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ పేదల పెన్నిధి న్యాయానికి ప్రతినిధి మానవతావాది అయినటువంటి పొన్నెకంటి మస్తాన్ రావు. ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని.. ఎల్లవేళలా ఎందరో జూనియర్ అడ్వకేట్ లు ముందుకు సాగాలని... కుమారులు విజయ గోపాల్, మురళీధర్, సుబ్బారావు, అప్పారావు, మల్లికార్జున రావు, కుమార్తె శ్రీ పద్మ మాణిక్యం,ఈ యొక్క కార్యక్రమంలో ఆయన మనవాళ్ళు మనవరాలు మరియు కుటుంబ సభ్యులు అయిన సేవలను కొనియాడారు.

# జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**




**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (నవంబర్ 1వ తేది నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉ ంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు .శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# నవీన్ యాదవ్ గెలుపు కోసం గడపగడపకు ప్రచారం

**ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నందిగామ నర్సింహా**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 01:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో నందిగామ నరసింహ మాట్లాడుతూ...జూబ్లీహిల్స్ బైఎలక్షన్ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నందిగామ నర్సింహా ఎర్రగడ్డ డివిజన్ కోఆర్డినేటర్ గా గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం మరియు మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు,రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటికి, ప్రతి దుకాణానికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ, ప్రజలను హస్తం గుర్తుపై ఓటు వేయమని,నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి





- జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలి.
- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్.

**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా ధారూర్ జాతర కు సంబంధించి ఏర్పాట్లపై కలెక్టరేట్ సమావేశ %శ్రీ% లో వివిధ శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ...దారూర్ జాతర నవంబర్ 11 నుండి 16 వరకు జరుగుతుందన్నారు. జాతరకు లక్షల సంఖ్యలో భక్తులు రావడం జరుగుతుందని దానికి అనుగుణంగా సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. 24 గంటలు సంబంధిత శాఖలు అధికారులు విధుల్లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అధికారులు సమన్వయంతో పని చేస్తూ జాతర సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. త్రాగు నీటి, విద్యుత్తు, సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారులకు సూచించారు. జాతరకు చాలా మంది ముఖ్యులు వచ్చే అవకాశం ఉన్నందున పోలీస్ బందోబస్తుకు సిబ్బందిని సమకూర్చాలని అధికారులకు సూచించారు. జాతరలో సంబంధిత సౌకర్యాలను సూచించే విధంగా బోర్డు లను ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డిఎండబ్ల్యూఓ రాజేశ్వరి, జిల్లా పశుసంవర్ధక అధికారి సదానందం, పంచాయతీరాజ్ ఉమేష్, ఎంపీడీవో నరసింహులు, జాతర నిర్వాహక కార్యవర్గ సభ్యులు సంజయ్ కుమార్, డి.రాజు, కె.మార్క్, ఎం.శైలాస్ లతో పాటు పోలీస్, అబ్కారీ, ఆరోగ్య, అగ్నిమాపక, రవాణా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని ధర్నా



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 01:** తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని,అలాగే షెడ్యూల్ 9 అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 24 గంటల ధర్నా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి ధనుంజయనాయుడు,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య,మేడ్చల్ జిల్లా కార్యదర్శి దశరథ, ప్రమీన, కృష్ణ, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్ల ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రారంభం.



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 01:** జిల్లా కలెక్టర్ ( డి ఈ ఆర్ వో) ఆదేశాల మేరకు,ఆర్డిఓ కందుకూరు ( ఈ ఆర్ వో) సూచనలతో జల్‌పల్లి పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం ఓటరు జాబితా మ్యాపింగ్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ బి.వెంకట్రాం ( ఏ ఈ ఆర్ వో) అధ్యక్షత వహించారు. జల్‌పల్లి పురపాలక పరిధిలోని ఓటరు జాబితా పిఎస్ నంబర్లు 316 నుంచి 409 వరకు ౹ మొత్తం 74 పోలింగ్ స్టేషన్ల మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్రాం ఓటరు జాబితా మ్యాపింగ్ విధానం గురించి వివరంగా అవగాహన కల్పించారు. మ్యాపింగ్ ప్రక్రియను ఈ రోజు సాయంత్రం 5 గంటలలోపు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిటి మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ తజొద్దీన్,మేనేజర్లు ఎస్.ఎం. అర్షద్ అహ్మద్, బి. వినయ్ కుమార్, సూపర్వైజర్లు,బిఎల్ ఓ లు మరియు వార్డ్ అధికారులు పాల్గొన్నారు

# ఆటో స్టాండ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



**నేటి సాక్షి జగిత్యాల పూరెళ్ల బాపు :** జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలని లో ఆటో స్టాండ్ ను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,అడువల లక్ష్మణ్,చెట్పల్లి సుధాకర్, తొలిప్రేమ శ్రీనివాస్, చింత సుధీర్, రామగిరి రమేష్ స్వామి, ఖలీల్, రాజు, ఫజల్,అక్మల్, సలీం, సోహెల్, లతీఫ్, ఫజల్, ఇమ్రాన్, శ్రీనివాస్ ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పశుసంవర్ధక డైరెక్టర్ ఆకస్మిక తనిఖీ



**నేటి సాక్షి,గొల్లపల్లి మండలం :** గొల్లపల్లి మండలంలోని వెంగలాపూర్ గ్రామంలో జరుగుతున్నటువంటి గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి నరేష్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. గత 15 రోజులుగా మండలంలో జరుగుతున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమానికి సంబంధించిన రికార్డు లను పరిశీలించి, పశువులలో వచ్చే సీసనల్ వ్యాధుల పట్ల రైతులకు అవగాహనా కల్పించారు. గొల్లపల్లి మండల వెటరినరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ 300 లకి పైగా పశువులకి టీకాలు వేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో VLO రవీందర్,LSA రాజశ్రీ, రవి, శ్రీకాంత్, నిశాంత్, రమేష్,నర్సయ్య పాల్గొన్నారు.

# తుఫాన్ తో నష్టపోయిన బాధితులకు అండగా ఉంటాం

## మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ కృష్ణ ప్రసాద్



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (అద్దంకి) :** తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతులకు ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎంపీ కృష్ణ ప్రసాద్ అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల పర్యటనలో భాగంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ గారు బాపట్ల ఎంపీ కృష్ణప్రసాద్ గారితో కలిసి అద్దంకి మండలంలోని కుంకుపాడు, మోదేపల్లి, కొటికలపూడి పంచాయతీ పరిధిలోని పార్వతీపురం గ్రామాలను సందర్శించారు. తదుపరి తుఫాన్ కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న పంట పొలాలు, వంతెనలు, గ్రామీణ రహదారులను ప్రత్యక్షంగా పరిశీలించిన మంత్రి గారు రైతులతో మాట్లాడి నష్టస్థితిని వివరంగా తెలుసుకున్నారు. పంటనష్టం అంచనాలను సక్రమంగా నమోదు చేసి, తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంత్రి మాట్లాడుతూ "రైతుల కష్టాన్ని అర్థం చేసుకుని ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ అండగా ఉంటుంది. నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వివిధ శాఖల అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో మెరుగైన విద్య



- ఎం ఎల్ ఏ డాక్టర్ సంజయ్ కుమార్
- అర్బన్ హౌసింగ్ కాలనీ లో అంగన్వాడి కేంద్రాలను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**నేటి సాక్షి (పూరెళ్ల బాపు) జగిత్యాల :** మహిళ పిల్లలు దివ్యాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా ఆద్వర్యం లో జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలని లో రెండు అంగన్వాడి కేంద్రాలను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్,జిల్లా సంక్షేమ అధికారి డా నరేష్ CDPO మమత,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, అడువల లక్ష్మణ్, చెట్పల్లి సుధాకర్,దుమాల రాజ్ కుమార్, శ్రీనివాస్ కోరే,గంగమల్లు,క్యాదసు నవీన్,తొలిప్రేమ శ్రీనివాస్, పోతునుక మహేష్, ఆరుముల్ల పవన్,రామగిరి రమేష్ స్వామి, ఖలీల్,రాజు, గంగాధర్ అధికారులు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి తలమానికంగా నర్సాపూర్ అర్బన్ ఎకో పార్క్

- టూరిస్ట్ హబ్ గా నర్సాపూర్ అర్బన్ ఎకో పార్కు
- దేవాదాయ ధర్మాదాయ పర్యాటక శాఖ మంత్రి కొండా సురేఖ



**నేటి సాక్షి.(భూమయ్య ) మెదక్ జిల్లా.నర్సాపూర్ :** నర్సాపూర్ నియోజకవర్గంలో ఎకో పార్క్, పార్కు కాటేజీలను శనివారం దేవాదాయ ధర్మాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. తెలంగాణలోని ఒక అరుదైన పార్కును ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఎకో పార్క్ వంటి ప్రాజెక్టులు కొత్త తరానికి స్ఫూర్తినందించే విధంగా ఉంటాయన్నారు. ఇది యువతీ యువకులకు ప్రకృతి ప్రేమను అలవరించడంలో దోహద పడుతుందని చెప్పారు. పార్కులో అరుదైన మొక్కలు, ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. పార్కులో ఏర్పాటు చేసిన వేదికలు, లగ్జరీ సదుపాయాలు, పిక్నిక్ స్పాట్స్, ఈవెంట్స్ నిర్వహించుకునే ఫెసిలిటీలు, పచ్చదనం లాంటివి అన్ని సందర్శకులను ఆకట్టుకుంటాయనీతెలిపారు కుటుంబ సభ్యులతో సహా పర్యావరణాన్ని ఆస్వాదించాలనుకునే ప్రతిఒక్కరూ తప్పకుండా సందర్శించాల్సిన పార్కుగా ఇది రూపుదిద్దుకుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ వందేమాతరం గీతం లోని సుజలం,సుఫలం, మలయజ సీతలాం పదాలలో లోని ఏదీ ఒకటి అమలవుతలేదని అన్నారు. ఎకో పార్కు చెరువు డంపింగ్ యార్డ్ కావద్దన్నారు. గ్రామాలు పిలుస్తున్నాయి అనే నినాదం రావాలన్నారు. ప్రకృతిని ప్రేమించాలని, కాలుష్యం తగ్గించాలని,పార్కు నిర్వాహకులకు సూచించారు. స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గానికి అడవి ఒక ఆస్తి, వరం అన్నారు. పార్క్ వల్ల నర్సాపూర్ కు మరింత గుర్తింపు వస్తుందన్నారు . సెలవుల్లో కుటుంబ సభ్యులతో గడపడానికి, ఆహ్లాదంగా ఉండడానికి ఈ పార్కు దోహద పడు తుందన్నారు. నర్సాపూర్ లో డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని ఆపి, నియోజక వర్గ అభివృద్ధి కి సహకరించని మంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ సెక్రెటరీ పర్యావరణం అడవులు సైన్స్ అండ్ టెక్నాలజీ హమ్మద్ నదీమ్ ,ప్రధాన అటవీ సంరక్షణ అధికారి,సువర్ణ, ముఖ్య అటవీ సంరక్షణ అధికారి ప్రియాంక వర్గీస్,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్,మృగవని గ్రూప్ ఆఫ్ రిసార్ట్స్ ఎండి ,విష్ణు చైతన్య రెడ్డి ,జిల్లా అటవీ అధికారి జోజీ, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
29 అక్టోబర్ 2025


# పేదల సొంతింటి కలను నెరవేర్చుతాం: కిచ్చెన్న

## ఎన్టీఆర్ నగర్ వాసులకు హామీ ఇచ్చిన లక్ష్మారెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 01:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో ఇళ్లు లేని నిరుపేదలందరికీ పక్కా ఇళ్లు ఇస్తామని కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తున్నామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతీ పేదవాడికి ఇళ్లు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్, బస్సు ప్రయాణం కల్పిస్తూ... అండగా నిలుస్తున్నామని కేఎల్ఆర్ తెలిపారు. ప్రజాపాలనలో అందరికీ ఇడ్లు, రేషన్ కార్డులు, విద్య, ఆరోగ్యం ఉచితంగా అందించాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందన్నారు కిచ్చెన్న. త్వరలోనే ఎన్టీఆర్ నగర్ వాసులకు డబుల్ బెడ్ రూమ్స్ మంజూరు చేసి మంత్రి శ్రీధర్ బాబు తో కలిసి గృహప్రవేశం చేయిస్తానని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గ్రామాలలో సంక్షేమ, సహాయ కార్యక్రమాల వెల్లువ



- **తుఫాను బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ**
- **పంపిణి చేస్తున్న డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు**

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (పిట్టల వాని పాలెం) :** తుఫాను వారిలో పడకుండా ప్రజలను సురక్షితంగా కాపాడేందుకు కృషి చేసిన అధికారులకు శాసనసభ్యులు నరేంద్ర వర్మకు ప్రత్యేకంగా పిట్టలవానిపాలెం మండల అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి ధన్యవాదాలు తెలిపారు. వేగేశన నరేంద్ర వర్మ గారి ఆదేశానుసారం నెల మొదటి తారీకు ఉదయాన్నే సంక్షేమ పథకాలు అయినా సామాజిక పెన్షన్ల పంపిణీ, రేషన్ సరుకుల పంపిణితో ఇది మంచి ప్రభుత్వం అనిపించుకున్న కూటమి ప్రభుత్వం వీటికి తోడు సహాయక కార్యక్రమంలో భాగంగా మొంథా తుఫాను భాదితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయుట జరిగింది దీనితో పల్లెలలో గ్రామాలలో ప్రజలు సంతోషంతో ఇది మంచి ప్రభుత్వం అని కొనియాడుచున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గ్లోరి మాట్లాడుతూ గత ప్రభుత్వ వైఫల్యాలతో రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉండిన కూడా కూటమి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర్నుంచి నెల మొదటి తారీకున ఎన్టీఆర్ సామజిక పింఛన్లు పంపిణి చేస్తూ ఇది మంచి ప్రభుత్వం అని రుజువు చేసుకుంది ఈ సందర్భంగా ఉదయాన్నే పింఛన్ పంపిణి చేస్తున్న సచివాలయ సిబ్బంది కి అభినందనలు తెలిపారు. ఒక వైపు పింఛన్ పంపిణి చేస్తూ, మరోవైపు మొంథా తుఫాను బాధితులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. తుఫాను పరిస్థితులను ముందుగా అంచనా వేసి పార్టీలకు అతీతంగా పునరావాస కేంద్రాలకు తరలించి ప్రాణ, ఆస్థి నష్టం జరుగకుండా శాసనసభ్యులు సూచనలు మేరకు కర్తవ్యం, నిర్వహణ చేసిన మండల రెవెన్యూ అధికారి మరియు రెవెన్యూ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అదేవిదంగా గ్రామ రెవెన్యూ ఆఫీసర్ వెంకటేశ్వరరెడ్డి కి అభినందనలు , గ్రామాలలో అభివృద్ధి సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలనేదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ రోజు నుంచి నవంబర్ నెల రేషన్ పంపిణి చేస్తూనే, తుఫాన్ సహాయం నిత్యావసర వస్తువులు పంపిణి చేస్తున్న రేషన్ డీలర్ ను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో VRO వెంకటేశ్వర రెడ్డి, నర్రా హరికృష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తి

- **న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్**




నేటి సాక్షి పాలేరు ,నవంబర్ 1: తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు అమరవీరుడు గట్టిగండ్ల వెంకన్న స్థూపం వద్ద నివాళులర్పించారు . ఈ సందర్భంగా మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ మాట్లాడుతూ.. భూమి ,భుక్తి పేద ప్రజల విముక్తి కోసం పోరాడి అమరులైన అమరవీరులు అజేయులని , వారి త్యాగం వృధా కాదని అన్నారు.. దోపిడీ పాలక వర్గాలు పేద ప్రజల కోసం పోరాడుతున్న నాయకులను బూటకపు ఎన్కౌంటర్ పేరిట హతమార్చినంత మాత్రాన విప్లవం అంతం కాదని , దేశంలో దోపిడీ ఉన్నంతవరకు ప్రజా పోరాటాలు వర్ధిల్లుతాయని అన్నారు. ప్రజా పోరాటాలను పాలకులు అణిచి వేయాలని కుట్ర చేసినప్పుడు ప్రజలు సాయుధ తిరుగుబాటు దారి ఎంచుకోక తప్పదని అన్నారు.. వేలాది వీరులను ప్రభుత్వాలు బూటకపు ఎన్కౌంటర్లో హత్య చేసినంత మాత్రాన విప్లవోద్యమం పురోగమించటం తథ్యం అన్నారు. నేడు బిజెపి మతతత్వ ప్రభుత్వం ప్రజాస్వామ్యకు హక్కులను ప్రశ్నించే గొంతుకను పోరాడే ఉద్యమాలను ఉక్కుపాదంతో అణిచివేస్తుందని , పేద ప్రజలు ఒకే ఏజెండా మీదకి రావలసిన అవసరం ఉందని విప్లవకారులు అమరవీరుల ఆశయ లక్ష్యం కోసం ఒకే వేదిక మీదికి రావలసిన అవసరం నేటి పరిస్థితులు తెలియజేస్తున్నాయని వారు అన్నారు. పేద ప్రజల రాజ్యమే లక్ష్యంగా విప్లవకారులు ఐక్యం కావలసిన అవశ్యకత నేడు ఉందని తెలిపారు. అమరవీరుల ఆశయ సాధన కోసం అందరం కంకణ బద్ధులమై ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని , అలా ఉద్యమించినప్పుడే వారికి అర్పించే నిజమైన నివాళి అన్నారు.. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి ,గ్రామ కార్యదర్శి ఆడెపు నగేష్,కోటయ్య, వంగూరు రవి , రాంబాబు, వీరయ్య, లెనిన్ ,బద్రి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేదవారికి ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ



- **అందించడమే ప్రభుత్వ ధ్యేయం: మాజీ ఎంపిపి తానికొండ కేశవులు నాయుడు**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రాపురం :** కూటమి ప్రభుత్వం పాలనలో అర్హులైన ప్రతి పేదవారికి ఎన్టీఆర్ భరోసా పింఛను సక్రమంగా ప్రతి నెలా ఒకటో తేదీ అందించి వారికి భరోసా కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఎంపిపి తాని కొండ కేశవులు నాయుడు అన్నారు శనివారం మండలం పరిధిలోని రామ చంద్రాపురం ఎస్టీ కాలనీ చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు తిరుపతి రెవెన్యూ డివిజన్ ఆఫీసర్, చంద్రగిరి నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రామ్మోహన్ , తాసిల్దార్ యు మధుసూదన రావు,టిడిపి మాజీ మండల పార్టీ అధ్యక్షులు కొట్టే నరసింహారెడ్డి, కోరా హరిప్రసాద్ టిడిపి నాయకులు ఎస్టీ కాలనీ లో ఇంటింటా పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు కేశవులు నాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేదవానికి భరోసా కల్పించేందుకు ఎన్టీఆర్ భరోసా పేరుతో ప్రతినెల ఒకటో తేదీ నుంచి ఉదయం నుంచే ప్రతి ఇంటి వద్దకే వెళ్ళి ఎన్టీఆర్ భరోసా పింఛను అంది స్తున్నామని, ప్రజల ఆశయాలు ఆకాంక్షలు నెరవేర్చడమే మా కూటమి ప్రభుత్వ ప్రధమ కర్తవ్యమని అదేవిధంగా నవంబర్ 1,3 తేదీల్లో పెన్షన్ డబ్బులు పంపిణీ ఉంటుందని, రెండవ తేదీ ఆదివారం సెలవు అని తెలిపారు. ఓల్డ్ ఏజ్ పర్సన్ కి 4000 వేలు, దివ్యాంగ పెన్షన్ 6000 వేలు డయాలసిస్ కిడ్నీ సమస్యలకు బాధపడుతున్న వారికి 15000 ఇస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుచానూరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పసుపులేటి విజయ కుమార్,టిడిపి నాయకులు దుర్గ సముద్రం హరిప్రసాద్, లెక్కల సురేంద్ర నాయుడు,కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దళిత ఆత్మగౌరవ ర్యాలీలో పాల్గొన్న జగిత్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ నేతలు



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయి పై దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహిస్తున్న దళితుల ఆత్మగౌరవ ర్యాలీకీ జగిత్యాల జిల్లా నుండి ఎమ్మార్పీఎస్ నేతలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో ఎమ్మెస్పీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్పల్లి లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె అనిల్, జగిత్యాల జిల్లా నాయకులు నక్క సతీష్, నియోజకవర్గ ఇన్చార్జి బొల్లారం దివాకర్, జిల్లా ప్రచార కార్యదర్శి కొల్లూరు సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ లో సిఎం దిష్టిబొమ్మ దగ్ధం




**నేటిసాక్షి, రాయికల్:** ప్రధాని నరేంద్ర మోడీపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ రాయికల్ మండల బీజేపీ శ్రేణులు శనివారం రాయికల్లో సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా సిఎం మాట్లాడటం సిగ్గుచేటన్నారు. సిఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కూర్మ మల్లారెడ్డి, మండల అధ్యక్షులు ఆకుల మహేష్, మండల ప్రధాన కార్యదర్శులు రవీందర్ రెడ్డి, కునార భూమేష్, ఉపాధ్యక్షుడు వట్టిమల శ్రీనివాస్, సంకోజి మహేష్, శ్రీకాంత్ రెడ్డి, దిండిగాల రాజేష్, కంటె భూమేష్, సామల్ల సతీష్, మహేష్, రవి కిరణ్, యువమోర్చా, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత షుగర్ నిర్ధారణ పరీక్షల శిబిరం



**నేటిసాక్షి, రాయికల్:** రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం రాయికల్ పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద ఉచిత షుగర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 250 మందికి ఉచితంగా షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా 57 మందికి షుగర్ వ్యాధి ఆనవాళ్లు ఉన్నట్లు తేలగా షుగర్ నివారణ చర్యలపై ఆవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి బెక్కెం తిరుపతి, డిసి బత్తిని భూమయ్య, మ్యాకల రమేష్, లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్, దాసరి గంగాధర్, కొయ్యేడి మహిపాల్, వాసం ప్రసాద్, కాటిపెల్లి రాంరెడ్డి, కటకం కళ్యాణ్, బొమ్మ కంటి నవీన్, పారిపెల్లి శ్రీనివాస్, సాంబారు శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్లు మోసారపు సంతోష్, ప్రణయ్,గ్రామీణ వైద్యులు వాసం గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నివారణకు చర్యలు



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** జాతీయ పశువ్యాధుల నిరోధక కార్యక్రమంలో భాగంగా గునుకుల కొండాపూర్ గ్రామంలో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేసేందుకు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ వ్యాధి పశువులకు సోకడం వల్ల పశువులలో ఉత్పాదక శక్తి, పునరుత్పత్తి శక్తి, సామర్థ్యం తగ్గుతుందని, పాడి రైతులకు ఆర్థికంగా ఎక్కువ నష్టం సంభవిస్తుందన్నారు.

4 నెలల వయసు దాటిన పశువులకు ఏడాదికి 2 సార్లు కచ్చితంగా టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేందర్, వీ ఎస్ కె విజయ భాస్కర్, ఎల్ ఎస్ ఏ గునుగులు కొండాపూర్ డైరీ చైర్మన్ జాగిరి శ్రీనివాస్ గౌడ్, నేలపట్ల శంకర్ గౌడ్ ఎం అజయ్, బి దేవేందర్, ఓ ఎస్ ఎం సాగర్ తదితరులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# ఆపదను అడ్డుకున్నారు ..సమర్ధతను చాటుకున్నారు

- బాధితుల సేవలో అధికార యంత్రాంగం కృషి భేష్
- బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (బాపట్ల టౌన్) :** మొందా తుఫాను ప్రభావంతో బాపట్ల ప్రాంతంలో పంట పొలాల రైతులను, నష్టపోయిన బాధితులను ఆదుకుంటామని, శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బాపట్ల ప్రాంతంలో ఎక్కడా కూడా ప్రాణ నష్టం జరగకుండా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ ఉమామహేశ్వర్ సారధ్యంలో అధికారులు ఎంతో సమయ-స్ఫూర్తితో వ్యవహరించి తుఫాను బీభత్సాన్ని సమర్ధవంతంగా ఎదుర్కొన్నారని కొనియాడారు. తుఫానుతో తల్లడిల్లిపోయిన ప్రజానీకానికి కొండంత ధైర్యాన్ని ఇస్తూ జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అనేక రాత్రులు జాగారం చేసి ఆదుకున్న సందర్భాలు కలెక్టర్ సమర్థతకు నిలువుటద్దంగా నిలిచాయని నరేంద్ర వర్మ అన్నారు. ప్రకృతి కన్నెర్ర చేస్తే ఎన్నో ఇబ్బందులకు గురయ్యే తీర ప్రాంత గ్రామాల ప్రజలకు జిల్లా అధికార యంత్రాంగం ఇచ్చిన భరోసాతో తుఫాను ముప్పు నుండి బయటపడ్డారని అన్నారు. బాపట్ల ప్రాంతంలోని తెలుగుదేశం పార్టీ, జనసేన బిజెపి పార్టీల కార్యకర్తలు నాయకులు ప్రజలకు నిరుపమాన సేవలు అందించడంలో ఒక వేదికగా నిలిచారని అన్నారు. ఇంత పెద్ద బీభత్సం బాపట్ల ప్రాంతాన్ని కుదిపేసిన ఎక్కడ కూడా ప్రాణ నష్టం జరగకుండా తీసుకున్న చర్యలు సమర్ధతను చాటి చెప్పాయని నరేంద్ర వర్మ అన్నారు. బాపట్ల జిల్లా తుఫాను బీభత్సాన్ని ఎదురొడ్డి నిలబడి ఎదుర్కొన్న వైనం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసించేలా చేశాయని నరేంద్ర వర్మ అన్నారు. తుఫాను వల్ల నష్టపోయిన బాధితులకు అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని నరేంద్ర వర్మ చెప్పారు. బాపట్ల నియోజకవర్గంలో ఇప్పటికే వేలాదిమంది పునరావాస బాధితులకు ఆర్థిక సాయం నిత్యవసరాలు పంపిణీ చేయడం జరిగిందని వెల్లడించారు. నియోజకవర్గంలో నష్టపోయిన బాధితుల జాబితా సిద్ధం చేస్తున్నామని అన్నారు. పంట పొలాలు, ఉద్యాన పంటలు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం సహకారాన్ని అందిస్తుందని తెలిపారు. ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకూడదన్నది కూటమి ప్రభుత్వ ఏకైక లక్ష్యమని చెప్పారు. ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలను బాపట్ల జిల్లా అధికార యంత్రాంగం నిరూపించి చూపించిందని నరేంద్ర వర్మ అన్నారు. కొన్ని ప్రాంతాల్లో పంటలు నష్టపోవడం, ఇళ్లు ముని గిపోవడం, మరికొన్ని వర్గాల ప్రజలు నష్టపోవటం వంటి సంఘటనలు కొంత ఆందోళన కలిగించినా మొత్తం మీద తుఫాను ప్రభావాన్ని అత్యంత ముందుచూపుతో జిల్లా అధికార యంత్రాంగం సమర్ధవంతంగా ఎదుర్కొందని నరేంద్రవర్మ అన్నారు. ఈ విషయంలో పూర్తిస్థాయిలో సేవలు అందించిన జిల్లా అధికార యంత్రాంగానికి, ప్రజా ప్రతినిధులకు, కూటమి నాయకులు కార్యకర్తలకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు, ప్రభుత్వ విభాగాల్లోని వివిధ శాఖలకు, పోలీసు, మెరైన్, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖ,వివిధ మహిళా సంఘాల నిర్వాహకులకు,గ్రామీణ నీటి సరఫరా,ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్, వైద్య ఆరోగ్యశాఖ, గ్రామపంచాయతీల సిబ్బంది, వివిధ ప్రాంతాల్లో సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికులకు, పునరావాస కేంద్రాలకు సహకారాన్ని అందించిన సిబ్బందికి,బాపట్ల పురపాలక సంఘ సిబ్బందికి, రెడ్ క్రాస్ కార్యకర్తలకు, పాత్రికేయ మిత్రులకు, ఆపద సమయంలో ఆదుకొని సేవలు అందించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి




- జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ప్రకాష్

**నేటిసాక్షి, రాయికల్:** సీజనల్ వ్యాధుల పట్ల పాడి రైతులు మరియు గొర్రెల పెంపకందారులు అప్రమత్తంగా వుండాలని, తగు జాగ్రత్తలు తీసుకొని పాడి పశువులను కాపాడుకోవాలని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ ప్రకాష్ తెలిపారు. శనివారం రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో జరిగిన ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూడలలో పారుడు రోగం, రక్తపు విరేచనాలు కాల్ఫ్ న్యూమోనియా గొర్రెలలో ప్రధానంగా కాలిపుండు రోగం, న్యుమోనియా వ్యాధులు వస్తాయని తెలిపారు. పాడి గేదెలకు సమీకృత దాణా అందించి మంచి పాల దిగుబడి పొందవచ్చని రైతులకు సూచించారు. మూడు నెలలు పైబడిన అన్ని పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని రైతులకు తెలియజేశారు. ఈ గ్రామంలో సుమారు 220 పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు అదనపు పశు వైద్య శస్త్ర చికిత్సకులు డాక్టర్ నరేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఎలిగేటి రవీందర్, నాగేందర్ రెడ్డి, శివ కుమార్, కార్యాలయ సహాయకులు షేక్ అహ్మద్, పోచయ్య , రైతులు రాజేష్ , ప్రవీణ్, కొప్పెల గంగారం, గణేష్ , చెల్కల భీమన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు.



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** ప్రభుత్వ అందిస్తున్న పథకాలను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకుని ఆర్థిక పరిపూష్టి సాధించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. స్థానిక కచ్చపి ఆడిటోరియంలో శనివారం ఆంధ్రప్రదేశ్ పర్యాటక సంస్థ, మెప్మా ఆధ్వర్యంలో హెూమ్ స్టే బెడ్ అండ్ బ్రేక్ పాస్ట్ ల నిర్వహణపై ఔత్సాహిక మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి తిరుపతి శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, రాష్ట్ర బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ సుగుణమ్మ, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మెప్మా పి డి. ఎప్రాయీమ్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్రంలో అనేక స్వయం ఉపాధి పథకాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారని తెలిపారు. అందులో భాగంగానే ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 10వేల హెూమ్ స్టే లు రాష్ట్ర ప్రభుత్వం తరఫున మహిళా పొదుపు సంఘాల సభ్యులైన మహిళలలు నడుపుకొనేందుకు ప్రత్యేక జీవో తీసుకురావడం జరిగిందని చెప్పారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతికి ప్రతినిత్యం వేలాదిగా తరలివచ్చే శ్రీవారి భక్తులకు పర్యాటకులకు ఆహ్లాదకరమైన హెూమ్ స్టే లు అందుబాటులో తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. నగరంలో సొంత భవనాలు ఉన్న మహిళా సంఘాల సభ్యులు ఈ హెూమ్ స్టేలు ఏర్పాటు చేసుకోవచ్చునని అన్నారు. ప్రభుత్వం ఉచితంగా సోలార్ విద్యుత్, బ్యాంకు రుణాలు, ఇంటి పన్నుల మినహాయింపు కల్పిస్తుందని తెలిపారు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం ఏ.డి. లిజ్వంతి నాయుడు, ఆర్ డి. డాక్టర్ రమణ ప్రసాద్, డి.టి.సి. శ్రీ జనార్ధన్, మెప్మా డీ.పీ.ఎం యు, సిబ్బంది వి. రమణ, .ప్రమీల, జయరామ్, శంకర్, సీ.ఎం.ఎం లు కృష్ణవేణి సోమకుమార్, సి ఓ లు, ఆర్ పి లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటు పర్వం కానివ్వము



- మెడికల్ కళాశాలలను ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటు పర్వం కానివ్వము
- మాజీ డిప్యూటీ స్పీకర్ బాపట్ల వైసిపి ఇన్చార్జ్ కోన రఘుపతి స్పష్టం

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** గత ప్రభుత్వంలో చేపట్టిన మెడికల్ కళాశాలల ను ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటుపరం కానివ్వము అని మాజీ డిప్యూటీ స్పీకర్ బాపట్ల వైసిపి ఇన్చార్జ్ కోన రఘుపతి స్పష్టం చేశారు కర్లపాలెం మండలంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా ఆయన దుకాణాల వెంట తిరిగి మెడికల్ కళాశాలల ఆవశ్యకతను వివరిస్తూ సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ముందు చూపుతో మెడికల్ కళాశాలలో ప్రభుత్వమే నిర్మించి నడిపించడం ద్వారా పేద బడుగు బలహీన వర్గాలు మెడికల్ విద్యను అభ్యసించడానికి ఎంతో ముందుకు వస్తారని ఆయన ఆలోచించారన్నారు అంతే కాకుండా బాపట్ల లాంటి ప్రాంతానికి ఒక మెడికల్ కళాశాల టీచింగ్ వైద్యశాల రావటం ద్వారా అభివృద్ధిలో ఇంకా దూసుకు వెళుతుంది న్నారు అదే ప్రైవేటుపరం అయితే దానిని వ్యక్తులు నడుపుకుంటూ సొమ్ము చేసుకుంటారని సామాన్యులకు ఒరిగేదేమీ లేదా దీనిపై బాపట్ల వ్యాప్తంగా ఉద్యమం చేపట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటుపరం కాకుండా అడ్డుకుంటామన్నారు ఆయన వెంట యువజన రాష్ట్ర కార్యదర్శి జయ భరత్ రెడ్డి మండల కన్వీ నర్ ఏడుకొండలు జిల్లా యూత్ అధ్యక్షుడు చెంచయ్య మండల యూత్ కన్వీనర్ సాగర్ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు సీతారామిరెడ్డి మండల పరిషత్ ఉపాధ్యక్షుడు సుబ్బారావు, ఎంపీటీసీ లు ఆసిఫ్ ఆ లీ, అమీర్ ,సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, ఏడుకొండలు, రమేష్, భాను ప్రసాద్ బెనర్జీ రత్నం శ్రీపతి ఆల రవి ధనుంజయ రెడ్డి అయ్యప్ప రెడ్డి నాగిరెడ్డి కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరెడ్డి కావూరి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బంగారు కుటుంబాల పటిష్టతకు కార్యాచరణ రూపొందించండి.



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ దత్తత తీసుకున్న కుటుంబాల పటిష్టతకు కార్యాచరణ రూపొందించాలని జాయింట్ కలెక్టర్ (ఇంచార్జి), నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. పి4 కార్యక్రమం పై శనివారం సాయంత్రం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఆర్.రెడ్డి, సెక్రటరీ శ్యాంబాబు, ప్రతినిధులతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కమిషనర్ మాట్లాడుతూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ దత్తత తీసుకున్న 2వేల కుటుంబాల యొక్క పటిష్టత కు తగు చర్యలు చేపట్టాలని అన్నారు. దీనిపై కార్యాచరణ రూపొందించాలని ఐ ఎం ఏ, నగరపాలక సంస్థ ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఆరోగ్యాపరమైన అన్ని సహాయక చర్యలకు తాము ముందుంటామని ఐఎంఏ ప్రతినిధులు తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ ఆఫీసర్ సేతుమాదవ్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీకర్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి-సంక్షేమంతో సుపరిపాలన

## మార్టూరులో పెన్షన్లు పంపిణీలో ఎమ్మెల్యే ఏలూరి



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా, (పర్చూరు) :** అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందిస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం మార్టూరు మండలం విజయనగర్ కాలనీలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి పాల్గొన్నారు. ప్రభుత్వం చేపట్టిన పేదల సేవలో కార్యక్రమాల భాగంగా లబ్ధిదారుల ఇంటి వద్ద పెన్షన్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల జీవ-నోపాధి దృష్ట్యా సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతం చేసిందన్నారు. అర్హులందరికీ పెన్షన్ అందేలా పంచాయతీ స్థాయిలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. కొత్త అర్హుల వివరాలను పరిగణనలోకి తీసుకుని త్వరలో పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారుల చెంతకే సంక్షేమాన్ని చేర్చే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు , ఎంపీడీవో శ్రీనివాసరావు , ఎంఈఓ నాయక్ , ఈవో శ్రీనివాసరావు ,నాయకులు ఆదినారాయణ జనార్ధన్ రజాక్ , ఫరూక్ , వెంకటేశ్వర్లు, బుడే, పలువురు అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి పూర్తి ప్రణాళిక సిద్ధం చేయాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 1 :** జిల్లాలో వ్యవసాయ అనుబంధాల రంగాల అభివృద్ధికి పూర్తి ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ తో కలిసి పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలు పై వ్యవసాయ, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, హార్టికల్చర్, మత్స్య శాఖ అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ఆయా రంగాల ఉత్పాదకతలను పెంచేలా అన్ని పారామిటర్స్ కూడిన డాక్యుమెంటేషన్ కు అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఆ పథకం అమలు కోసం మన జిల్లాకు కేంద్రం నుంచి ఓ ప్రత్యేక ( ఐ ఏ ఎస్)అధికారి వస్తున్నారని, అందరూ తమ తమ శాఖల పూర్తి వివరాలతో అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమీక్షలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, అధికారులు సాయిబాబా,జాన్ సుధాకర్, రహమాన్, ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# మహిళా బీసీసీఐ ప్రపంచ కప్పులో భారతదే విజయం



- సెమీఫైనల్స్ లో శ్రీచరణి అద్భుత బౌలింగ్ రాష్ట్రానికి గర్వకారణం
- ఇదే స్ఫూర్తితో మరింత మంది భారత జట్టులో ఆడగలరని ఆశిస్తున్నాం
- ఏసీఏ జాయింట్ సెక్రెటరీ విజయ్ కుమార్(క్రికెట్ విజయ్)

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** మహిళా జట్టు విజయం సాధించాలని కొబ్బరికాయలు కొట్టి మొక్కుకున్న క్రీడాకారులు ఉమెన్స్ బిసిసిఐ క్రికెట్ వరల్డ్ కప్ సెమీఫైనల్స్ లో ప్రత్యర్థి ఆస్ట్రేలియా జట్టుపై ఘనవిజయం సాధించి ఫైనల్స్ కు చేరుకున్న భారత మహిళా జట్టు నేడు జరిగే ఫైనల్ మ్యాచ్లో కూడా తప్పక విజయం సాధిస్తుందని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్(ఏసిఏ) జాయింట్ సెక్రెటరీ విజయ్ కుమార్(క్రికెట్ విజయ్) ధీమ వ్యక్తం చేశారు. శనివారం అలిపిరి శ్రీవారి పాదాల చెంత మహిళా భారత జట్టు ప్రపంచ కప్ ఫైనల్స్ లో విజయం సాధించాలని ఏసీఏ జాయింట్ సెక్రటరీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కొబ్బరికాయలు కొట్టి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా క్రికెట్ విజయ్ మాట్లాడుతూ బీసీసీఐ నిర్వహించిన ఉమెన్స్ వరల్డ్ కప్ మ్యాచ్లలో ఐదు మ్యాచ్ లు విశాఖపట్నంలో జరిగేందుకు ఏసిఏ అధ్యక్షులు కేసునేని శివనాథ్ (చిన్ని), కార్యదర్శి సాన సతీష్ బాబు ఎంతో కృషి చేశారన్నారు. అందులో మన మహిళా భారత జట్టు ఎక్కువ మ్యాచ్లు విశాఖపట్నంలో ఆడటం నిజంగా గొప్ప విషయం అన్నారు. అందులో భాగంగా విశాఖపట్నంలో ఆడేందుకు వచ్చిన మహిళ క్రికెట్ జట్టుకు రాష్ట్ర మహిళ క్రికెట్ క్రీడాకారులు, వారి కుటుంబ సభ్యులు ఎంతగానో ఆదరించి గ్రౌండ్లో వారికి మరింత ఉత్సాహాన్ని అందించడం శుభపరిణామం అన్నారు. భారతదేశ ప్రజల ఆశీర్వాదంతో ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్స్ మ్యాచ్ లో 338 పరుగుల విజయ లక్ష్యాన్ని ఛేదించి భారత మహిళా జట్టు ఫైనల్స్ చేరుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఇదే ఉత్సాహంతో ఫైనల్ మ్యాచ్లో కూడా భారత మహిళా జట్టు తప్పక విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. భారత మహిళల జట్టు విజయం రాష్ట్ర మహిళా క్రికెటర్లలో ఎంతో ఉత్సాహాన్ని పెంచిందని, రానున్న రోజులలో ఆంధ్ర రాష్ట్రం నుంచి మరింత మంది మహిళలు భారత జట్టులో తప్పక ఆడగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. సెమీఫైనల్ మ్యాచ్లో 4.9 ఎకానమీతో కీలకమైన రెండు వికెట్లు సాధించి భారత విజయంలో కీలక పాత్ర పోషించిన కడపకు చెందిన శ్రీ చరణి అందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందని తెలియజేశారు. అందులో భాగంగానే నేడు ఏసీఏ, ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అలిపిరి శ్రీ వెంకటేశ్వర స్వామి పాదాల చెంత కొబ్బరికాయలు కొట్టి మొక్కుకోవడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా క్రికెట్ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని భారత మహిళా జట్టు వరల్డ్ కప్ ఫైనల్స్ లో విజయం సాధిస్తుందని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస మూర్తి, కార్యదర్శి సతీష్ కుమార్ యాదవ్, జాయింట్ సెక్రటరీ హరిప్రసాద్, మెంబర్లు మార్కండేయులు, సత్య శ్రీనివాస్, దివాకర్, నరసింహ, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు మధుబాబు,మధు రాయల్, కోచ్ లు చిన్నబాబు, అనిత, చంద్రిక, ఉమెన్స్ క్రికెటర్స్ జ్యోతి, రెడ్డమ్మ, సీనియర్ క్రికెటర్లు కిరణ్, రమణ, కపిల్, వాసుదేవ రెడ్డి, టీఎస్ ప్రసాద్, నవీన్,ఉమాశంకర్, పెద్ద సంఖ్యలో మహిళా క్రికెటర్లు, మెన్స్ క్రికెటర్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనను జనసేన పార్టీ స్వాగతిస్తుంది



- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనను జనసేన పార్టీ స్వాగతిస్తుంది
- గ్రేటర్ విస్తరణలో పుదిపట్ల-ఎరుమాళ్ళపల్లి చేర్చండి.

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి నగర అభివృద్ధి కొత్త దశలోకి అడుగిడుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన గ్రేటర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ప్రణాళికతో ఈ ఆధ్యాత్మిక నగరం త్వరలో విస్తరించబోతోంది.. గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనను జనసేన పార్టీ స్వాగతిస్తూందని అయితే ఈ విస్తరణలో కొన్ని సామాజిక, ఆర్థికంగా కీలకమైన గ్రామాలు అందులో లేనట్లు గుర్తించినట్లు చంద్రగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ దేవర మనోహర్ పేర్కొన్నారు. ఈ అంశాన్ని శనివారం జిల్లాకలెక్టర్ వెంకటేశ్వర్ దృష్టికి తీసుకెళ్లారు. తిరుపతి రూరల్ మండలంలోని పుదిపట్ల, పెరుమాళ్ళపల్లి గ్రామపంచాయతీలు తిరుపతి నగరానికి కేవలం భౌగోళికంగా మాత్రమే కాకుండా, జీవన విధానంలోనూ సన్నిహితంగా అనుసంధానమై ఉన్నాయని ఆయన తెలిపారు. "ఈ పంచాయతీలు తిరుపతి మున్సిపల్ పరిమితులకు అతి దగ్గరగా ఉన్నాయి. ప్రజలు ఉద్యోగాలు, విద్య, ఆరోగ్యం, రవాణా వంటి ప్రతీ అంశంలో తిరుపతిపైనే ఆధారపడుతున్నారు. అలాంటప్పుడు వీటిని విస్తరణలోంచి మినహాయించడం అన్యాయం" ు అని దేవర మనోహర పేర్కొన్నారు. గ్రేటర్ తిరుపతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ లక్ష్యం సమగ్ర పట్టణాభివృద్ధి, సమర్థవంతమైన మౌలిక సదుపాయాలు, ఆధునిక పౌర పరిపాలన అని తెలిసిన విషయం. కానీ ఈ లక్ష్యాలు సాధ్యమవ్వాలంటే, నగర పరిసర గ్రామాలు కూడా చేర్చబడాలి అని ఆయన పేర్కొన్నారు. పుదిపట్ల, పెరుమాళ్ళపల్లి వంటి గ్రామాలు ఇప్పటికే తిరుపతి నగర పరిధిలో కలిసిపోయినట్టే రోజువారీ జీవన ప్రవంతిలో ఉన్నాయి. తిరుపతి నుంచి రోజూ వందలాది మంది విద్యార్థులు, కార్మికులు, వ్యాపారులు ఈ గ్రామాలకు వస్తున్నారు. తిరుపతి నగర విస్తరణలో ఇవి చేర్చబడితే, ప్రజా సేవల పంపిణీ మరింత సమతుల్యంగా, సమర్థంగా ఉంటుంది. విస్తరణ సమతుల్య అభివృద్ధి దిశగా సాగాలి. సామాజికంగా, ఆర్థికంగా తిరుపతితో కలిసిపోయిన గ్రామాలు వెలుపల ఉండకూడదు. పై అంశాలను ప్రస్తావిస్తూ జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ కు వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వాకా మురళి,నాగశేషు,మురళి,ప్రసాద్,బాల తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు డ్రోన్ కెమెరా ఎంతో ఉపయోగకరం

- డ్రోన్ కెమెరాను డిఎస్పి కి అందజేస్తున్న ఫుడ్ పార్క్ ప్రతినిధి నరేంద్ర

**నేటి సాక్షి,బాపట్ల జిల్లా( బాపట్ల టౌన్) :** నేరాల నియంత్రణకు డ్రోన్ కెమెరా ఎంతగానో ఉపయోగపడుతుందని బాపట్ల డిఎస్పి గోగినేని రామాంజనేయులు అన్నారు. సతీష్ ఫుడ్ పార్క్ అధినేత మాజీ శాసనమండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ సహకారంతో ఫుడ్ పార్క్ ప్రతినిధి నరేంద్ర శనివారం డ్రోన్ కెమెరాను అందచేశారని డి.ఎస్.పి రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల పట్టణం, రూరల్, సర్కిల్ పరిధిలో జరుగుతున్న వివిధ అసాంఘిక కార్యక్రమాలను గుర్తించడానికి ఎంతో ఉపయోగకరంగా ఉండే డ్రోన్ కెమెరాను మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ఫుడ్ పార్క్ తరుపున అందించడం పోలీస్ శాఖకు ఎంతో ఉపయో గకరంగా ఉంటుందన్నారు. నాటు సారా కాసేవారిని, గంజాయి విక్రయాలు చేసే వారిని, పేకాటలు, తీర ప్రాంతాలలో పర్యాటకులు గల్లంతు కాకుండా డ్రోన్ కెమెరాతో నిఘా ఉంచడంతోపాటు, వివిధ అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వ్యక్తులపై ఈ డ్రోన్ కెమెరాతో దృష్టిసారించి పూర్తిగా నివారించేందుకు కృషి చేస్తామన్నారు. బాపట్ల సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అవసరం అయిన సమయంలో డ్రోన్ కెమెరాను ఉపయోగించి నేరాల నియంత్రణకు తమ సిబ్బంది కృషి చేస్తారని తెలిపారు. డ్రోన్ కెమెరాను అందజేసిన సతీష్ ఫుడ్ పార్క్ ప్రతినిధి నరేంద్ర ను డీఎస్పీ రామాంజనేయులు అభినందించారు.



# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

- సీపీఐ. జిల్లా కార్యదర్శి రమేష్ .
- లేనిపక్షంలో ఆర్డీవో కార్యాలయం దగ్గర నిరవధిక దీక్ష కు దిగుతాంలి. సీపఐ.. రమేష్



**నేటి సాక్షి: నంద్యాల జూపాడుబంగ్లా నవంబర్ 01 :** నంద్యాల జిల్లా లో 80 శాతం మంది రైతులు మొక్కజొన్న పంటను సాగు చేశారని ఎకరాకు 50వేలు పేట్టుబడి పెడితే పంట చేతికొచ్చిందని తీరా అమ్ముకునేందుకు ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉందని ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా మద్దతు ధర అమలు చేయకుండా ఉండటం తో దళారుల చేతిలో మోసపోతూ క్వింటా 2500 కి అమ్మాల్సిన రేట్ నుండి 1500 రుపాయలకు బారి వర్షాలతో తడిచి ఏమి తోచక నష్టం తో ఆత్మహత్యలే శరణ్యమంటూ రైతులు లబోదిబో మంటున్నారని జిల్లా కలెక్టర్ స్పందించి ప్రతి మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని లేని పక్షంలో రైతులతో కలిసి ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షకు సిద్దపడతామని లిసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రమేష్ బాబు తాలూకా కార్యదర్శి ప్రతాప్ లు హేచ్చరించారు. శనివారం ఆత్మకూరు మండలంలోని బాపనంతపురం గ్రామాల్లో తడిసిన ధాన్యాన్ని రైతు సంఘం నాయకులు రాజేష్ లతో కలిసి పరిశీలించారు.

# మరికల్లో లబ్ధిదారులకు క్యారీ బ్యాగులు పంపిణీ




**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 1 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ చౌకదార దుకాణాలలో శనివారం మరికెల్లో ఉన్న రెండవ చౌకధర దుకాణం లో లబ్ధిదారులకు క్యారీ బ్యాగులను నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు సౌకర్యంగా ఉండేందుకు రేషన్ దుకాణాల ద్వారా ప్రతి లబ్ధిదారునికి క్యారీ బ్యాగులను అందజేయడం జరుగుతుందని ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గొల్ల కృష్ణయ్య యాదవ్, మరికల్ మండల అధ్యక్షుడు వెలగొంది వీరన్న, నాయకులు రామకృష్ణారెడ్డి, మైనార్టీ నాయకులు గోరే కాజా, ఎన్ ఎస్ యు ఐ నాయకులు అన్వర్, చెన్నయ్య సత్యనారాయణ, పెంట మీద, రఘు, మరికల్ మండల యూత్ అధ్యక్షులు కాటికొండ ఆంజనేయులు, బంగారు పోగు గొల్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం..

**నేటి సాక్షి పాలేరు ,నవంబర్ 1 :** కూసుమంచి మండల కేంద్రంలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని కూసుమంచి ఏఈ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. 11 కెవి టౌన్ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు కరెంటు కటింగ్ ఉంటుందని ,విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు..

# నూతన వధూవరులను ఆశీర్వదించిన తుమ్మనపల్లి



**నేటి సాక్షి, తిమ్మాపూర్ :** మండలం అలుగునూర్ గ్రామానికి చెందిన గోపు చంద్రశేఖర్ రెడ్డి వివాహం సాహితితో జరగ్గా, మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాసరావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కరీంనగర్ లోని కొండ సత్యలక్ష్మి ఫంక్షన్ హాలులో వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. వేడుకల్లో పాల్గొన్న తుమ్మనపల్లి కొత్త దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

# మారుతి ఎంటర్ ప్రైజెస్ బుక్ సెంటర్ ప్రారంభం



**నేటి సాక్షి, కరీంనగర్:** తిమ్మాపూర్ మండలంలోని మహాత్మానగర్ గ్రామంలో గురువారం మారుతీ ఎంటర్ ప్రైజెస్ బుక్ సెంటర్ కు సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ కార్యాలయాన్ని ఈ నెల 30వ తేదీన ప్రారంభించినట్లు డిస్ట్రిబ్యూటర్ అనిత ప్రకటనలో తెలిపారు. ఉత్తర తెలంగాణ జిల్లాలలో పాఠశాల విద్యార్థుల నోట్ బుక్స్ ఇక్కడి నుంచి పంపిణీ జరగనుండగా, తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో టీఎస్ టీపీసీ ద్వారా వచ్చే నోట్ బుక్స్ ని పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. గత శుక్రవారం ప్రచురితమైన వార్తకి ఇది సవరణగా గమనించాలని ఆమె పాఠకులను కోరారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# ఆధునిక సాంకేతిక ఆలోచనలతో ప్రజలకు మెరుగైన వైద్యం

- ఆధునిక సాంకేతిక ఆలోచనలతో ప్రజలకు మెరుగైన వైద్యం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం.
- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నేటి సాక్షి: నంద్యాల జిల్లా నవంబర్ 01 :**ఆధునిక సాంకేతిక, నూతన ఆలోచనలతో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని ప్రముఖ రేడియాలజిస్ట్, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శనివారం విశాఖపట్నంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఇండియన్ రేడియాలాజిస్ట్, ఇమేజింగ్ అసోసియేషన్ 11వ రాష్ట్ర కాన్ఫెరెన్స్- 2025 లో ముఖ్య అతిథిగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అంతటా ఉన్న రేడియాలజీ నిపుణులు ఒకే వేదికపై కలిసి ఆరోగ్యరంగ అభివృద్ధి కోసం చర్చించడం నిజంగా ప్రేరణనిచ్చే విషయం అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులు ఆరోగ్య సేవలలో కొత్త సాంకేతికతలు, నూతన ఆలోచనలతో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో వైద్యరంగంలో అనేక సంస్కరణలు తెచ్చారని, ఐ ఆర్ ఐ ఏ లక్ష్యం కూడా అదేనని ఆమె అభినందించారు.

# పంట నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేస్తాం

- మొంథా తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేస్తాం
- మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్ధన్ రెడ్డి , జిల్లా కలెక్టర్ జి రాజకుమారి



**నేటి సాక్షి: నంద్యాల నవంబర్ 01 :**మొంథా తుఫాన్ ప్రభావం వల్ల పంట నష్టపోయిన ప్రతి రైతుకు, బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డిలు అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మొంథా తుఫాను ప్రభావం వల్ల నష్టపోయిన పంట పొలాలు, నష్ట ప్రభావిత ప్రాంతాలపై జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, నందికొట్కూరు శాసనసభ్యులు గిత్తా జయసూర్యలతో కలిసి సంయుక్తంగా అధికారులతో సమీక్షించి అనంతరం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్. ఎం. డీ. ఫరూక్ మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ప్రధానంగా పంట నష్టం చోటుచేసుకుందని, నిష్పక్షపాతంగా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పంట నష్టం అంచనాలను ఖచ్చితంగా లెక్కించి నివేదికలు సమర్పించాలని ఆదేశించామని పేర్కొన్నారు. రైతులందరికీ ప్రభుత్వం పూర్తి స్థాయిలో న్యాయం చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. వాగులు, వంకలు మరియు కుందూ నది పొంగి ప్రవహించిన నేపథ్యంలో 'రివర్స్ స్ట్రాటజీ' ద్వారా నీటిని మళ్లించడం వల్ల నంద్యాల పట్టణాన్ని పెద్ద ప్రమాదం నుండి కాపాడగలిగామని తెలిపారు. తుఫాన్ ప్రభావం కారణంగా మున్సిపాలిటీకి కూడా గణనీయమైన నష్టం సంభవించినట్లు పేర్కొన్నారు. తుఫాన్ సమయంలో వాగుల్లో పొంగిపొర్లుతున్న నీరు రోడ్లపై ప్రవహించడంతో కొంత కాలం పాటు రాకపోకలను నిలిపివేయాల్సి వచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో జరిగిన మొత్తం పరిస్థితిని ముఖ్యమంత్రికి సమగ్రంగా నివేదిస్తామని తెలిపారు. తుఫాన్ సమయంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మరియు అధికార యంత్రాంగం రాత్రింబవళ్లు శ్రమించి పరిస్థితిని సమర్థవంతంగా నియంత్రించారని మంత్రి ఫరూక్ ప్రశంసించారు. ప్రజల భద్రత, పంట రక్షణ, మౌలిక వసతుల పునరుద్ధరణ దిశగా అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పంట నష్టపోయిన రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం ప్రతి ఒక్కరిని ఆదుకుంటుందన్నారు. తుఫాను ప్రభావం ఎక్కువగా ఉండే ప్రాంతాలను ముందుగానే అంచనా వేసి అధికారులు అప్రమత్తం చేసినట్లు చెప్పారు. వరద నీరు రివర్స్ దిశగా మళ్లించే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్న నీటిపారుదల శాఖ అధికారుల పనితీరు ప్రశంసనీయమని పేర్కొన్నారు. తుఫాను సమయంలో జిల్లా యంత్రాంగం వ్యవహరించిన తీరు ఒక కేస్ స్టడీగా నిలిచిందని, దీనిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. నేడు మనమంతా ప్రశాంతంగా కూర్చున్నామంటే కారణం క్షేత్రస్థాయిలో అధికారులు సమష్టిగా పనిచేసి తుఫాను పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనడమేనని అన్నారు. ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా పంట నష్టం అంచనా వేయాలని, అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలని ఆదేశించారు. కేవలం కార్యాలయాల్లో కూర్చుని అంచనాలు వేయొద్దని స్పష్టం చేశారు. 48 గంటల పాటు పంట నీట మునిగితేనే నష్టపరిహారం అందజేస్తామన్న అధికారుల నిర్ణయాన్ని మరోసారి పునఃసమీక్షించి, రైతులు నష్టపోకుండా చూడాలని సూచించారు. సమయం పడుతుందేమో కానీ ప్రతి బాధితునికి న్యాయం చేస్తామని ధైర్యంగా చెప్పారు. క్షేత్రస్థాయి నివేదికల ఆధారంగా బాధితులకు నష్టపరిహారం అందజేస్తామని తెలిపారు. అధికారులు తొందరపాటుగా కాకుండా క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఇంత పెద్ద విపత్తు సమయంలో ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాల్సిన సందర్భంలో విమర్శలు చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. గతంలో బనగానపల్లెలో కుందూ నది ప్రవాహం వల్ల తీవ్ర పంట నష్టం వాటిల్లేదని, అయితే ఇప్పుడు జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయడంతో పంట నష్టం తీవ్రత తగ్గిందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ మొంథా తుఫాను ప్రభావం ప్రధానంగా సముద్ర తీర ప్రాంతాలకు మాత్రమే ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నప్పటికీ, నంద్యాల జిల్లాలో కూడా ఫ్లాష్ ఫ్లడ్స్ రూపంలో నవంబర్ 27, 28, 29 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఎటువంటి విపత్తు సంభవించకుండా పూర్తి స్థాయిలో నిరోధక చర్యలు చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తున్నారని తెలిపారు. జిల్లాలో మొత్తం 30 మండలాలు ఉండగా, అందులో 27 మండలాలు వరద ప్రభావానికి గురై, సుమారు 244 గ్రామాలు వర్షాల వల్ల నష్టపోయినట్లు వివరించారు. ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల కోసం పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి, భోజనం, వసతి వంటి సౌకర్యాలు కల్పించామని తెలిపారు. ముఖ్యంగా నంద్యాల, ఆత్మకూరు, నందికొట్కూరు మండలాలు ఎక్కువ వర్షాలకు గురై, సుమారు 17,055 మంది ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిపారు. జిల్లాలో పంట పొలాలకు సంబంధించి 65 వేల హెక్టార్లలో వరి, మొక్కజొన్న పంటలు సాగు చేసినట్లు తెలిపారు. అందులో 36,948 హెక్టార్ల పంటలు నష్టపోయాయి ౹ వీటిలో 17 వేల హెక్టార్లు వరి, 17 వేల హెక్టార్లు మొక్కజొన్న, మిగతా 2 వేల హెక్టార్లు ఇతర పంటలు అని వివరించారు. పండ్ల తోటలకు సంబంధించి 744 హెక్టార్లు నష్టపోయాయని, ముఖ్యంగా మిరప, పపాయి, ఉల్లి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. జిల్లాలో సుమారు 27 వేల మట్టి మిద్దెలు ఉండగా, అధిక వర్షాల కారణంగా అక్కడ ఎవరూ ఉండకుండా రెవెన్యూ సిబ్బంది ద్వారా నోటీసులు ఇచ్చినట్లు చెప్పారు. సుమారు 7 వేల ఇళ్లు దెబ్బతిన్నాయని, అందులో 897 ఇళ్లు (నంద్యాల-554, ఆత్మకూరు-193, డోన్-150) తీవ్రంగా నష్టపోయాయని పేర్కొన్నారు. పూర్తిగా ధ్వంసమైన ఇళ్లకు రూ. 1.20 లక్షలు, పక్కా ఇళ్లకు రూ. 6 వేల, కచ్చా ఇళ్లకు రూ. 4 వేల చొప్పున పరిహారం ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా 36 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మత్స్యశాఖకు సంబంధించి 25 పడవలు, 34 చేప వలలు దెబ్బతిన్నాయని తెలిపారు. ఆర్ అండ్ బీ శాఖకు చెందిన 27 రోడ్లు (సుమారు 110 కిమీ), పంచాయతీ రాజ్ శాఖకు చెందిన 6 రోడ్లు (సుమారు 32.85 కిమీ) నష్టపోయాయని తెలిపారు. మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు 17 వరకు దెబ్బతిన్నాయని తెలిపారు. జిల్లాలో అధిక వర్షాల కారణంగా వ్యవసాయం, హార్టికల్చర్ మినహా మొత్తం నష్టం రూ. 1686.01 లక్షలుగా అంచనా వేయబడిందని వివరించారు.

# హైడ్రా కూల్చినా ఆగని కబ్జాలు



పరికి చెరువు పరిరక్షణ కమిటీ.

**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 1 :**కుత్బుల్లాపూర్ మండలంలోని జగతగిరిగుట్ట, ఎల్లమ్మ బండ, కూకట్పల్లి లోని ఆల్విన్ కాలనీ లో విస్తరించి ఉన్న పరికించి చెరువు ను రక్షించాలని కోరుతూ గత కొద్దీ సంవత్సరాలనుండి నుండి చెరువు పరిరక్షణ కమిటీ పేరుతో ఉద్యమిస్తుంటే హైడ్రా లో వినతిపత్రం సమర్పించటం వల్ల గత ఫిబ్రవరి నెలలో హైడ్రా వచ్చి అక్రమ నిర్మాణాలను గుర్తించి కూల్చడం జరిగింది, కానీ నేడు మళ్ళీ కూల్చిన చోట నిర్మాణాలు జరగడమే కాకుండా మరింత విస్తరించాయని ఇలాగే కొనసాగితే పరికి చెరువు ఆనవాళ్ళు లేకుండా పోయే ప్రమాదం ఉంది కాబట్టి హైడ్రా మరోసారి దృష్టి పెట్టి అక్రమంగా ఏర్పడ్డ నిర్మాణాలను కూల్చివేసి ఉన్న పరికి చెరువునైన కాపాడాలని నేడు జగత్ గిరి గుట్ట లో పరికి చెరువు పరిరక్షణ కమిటీ సభ్యులు సమావేశామై ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైడ్రా ఇతర చెరువులను అభివృద్ధి చేసినట్టు పరికి చెరువు ను అభివృద్ధి చెయ్యాలి. సరిహద్దులను నిర్ణయించి హద్దులను ఏర్పాటు చెయ్యాలి. అక్రమంగా కబ్జా చేస్తూ స్థలాన్ని అమ్ముతున్న కబ్జాదారుడి పై పిడి యాక్ట్ అమలు చెయ్యాలి. ఈ విషయం పై స్పందన రాకపోతే మరోసారి హైడ్రా కు వినతిపత్రం ఇవ్వడమే కాకుండా ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమం చేపట్టుతామణి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరికి చెరువు పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఉమా మహేష్,సభ్యులు సాయి పంతులు,పవన్,ప్రవీణ్,బాబు,సహాదేవ్ రెడ్డి లు పాల్గొన్నారు.

# నేడు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన



**నేటి సాక్షి పాలేరు ,నవంబర్ 1:** పాలేరు నియోజకవర్గంలో ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించనున్నారు. తొలుత మధ్యాహ్నం 3:30 గంటలకు కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామంలో మొంథా తుఫాన్ ప్రభావం వలన దెబ్బతిన్న వరి పొలాలను పరిశీలించనున్నారు. అనంతరం నేలకొండపల్లి అరెగూడెంలో తుఫాన్ ప్రాంతాలను, సాయంత్రం ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ , కేబిఆర్ నగర్ ,జలగం నగర్ లో వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శిస్తారు.. అనంతరం కామంచికల్ లో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేస్తారు.


# ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**నేటి సాక్షి నంద్యాల జూపాడుబంగ్లా నవంబర్ 01 :** ఈరోజు నందికొట్కూరు నియోజకవర్గంలోని జూపాడుబంగ్లా మండలం మండ్లేం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఉదయాన్నే లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు అందజేసిన నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య గారు. ప్రతినెలా దాదాపు 64లక్షల మందికి పైగా లబ్ధిదారులకు పెన్షన్లు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది అన్నారు ఎమ్మెల్యే గిత్త జయసూర్య గారు. ఈ కార్యక్రమంలో :- మండల కన్వీనర్ మోహన్ రెడ్డి గారు సీనియర్ నాయకులు మాంఢ్ర సురేంద్రనాథ్ రెడ్డి గారు, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి,రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ వెంకటేశ్వర్లు,యూనిట్ ఇంచార్జ్ గిరిశ్వర్ రెడ్డి, రవి కాంత్,సొసైటీ చైర్మన్ శ్రీనివాసులు, వేణు గోపాల్ రెడ్డి,రమణారెడ్డి, వెంకటరమణా రెడ్డి, రవికుమార్ యాదవ్, పెద్దన్న, లక్ష్మి ప్రసన్న, నడిపి సోమన్న, శివరామిరెడ్డి, నారాయణ రెడ్డి, రాముడు,బాలమద్దిలేటి, కన్వీనర్స్ కాతా రమేష్ రెడ్డి, పలుచాని మహేశ్వర్ రెడ్డి, లింగస్వామి గౌడ్, క్లస్టర్ నారపు రెడ్డి, హుసేనయ్య, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న...

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 1 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో చర్చ్ గాగిల్లాపూర్ నివాసులు ప్రదీప్ నూతన గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ . ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ జయరాజ్ రెడ్డి,సీనియర్ నాయకులు రంజిత్ రెడ్డి, సతీష్ రెడ్డి, సుజిత్ రెడ్డి, శ్రీకర్, విజయకుమార్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికల ప్రచారంలో కొలన్ హన్మంత్ రెడ్డి



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 1 :** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా స్టార్ క్యాంపెనర్ లి"రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి" మరియు "తెలంగాణ రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మన్ మాల్ రెడ్డి రామ్ రెడ్డి "కలిసి ఇంటి ఇంటి ప్రచారం చేస్తూ కల పత్రాలు పంచుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి "వల్లాల నవీన్‌యాదవ్" భారీ మెజారిటీతో గెలిపించాలని కోరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు .